

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

30-7-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 180 పేజీలు : 10+4 వెల : 8.00



మణిపూర్ సందర్శించిన ఇండియా కూటమి ఎంపీలు 5లో

రేపు తెలంగాణకు కేంద్రబృందం రాక 7లో


# తక్షణ సాయం

## వరద నష్టాన్ని అంచనా వేసి పునరుద్ధరణ పనులు చేపట్టండి

## అంటు వ్యాధులు ప్రబలకుండా చూడండి

### మంత్రులు, అధికారులకు సిఎం కెసిఆర్ ఆదేశం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై29:** రాష్ట్రంలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మంత్రులను,ప్రజాప్రతినిధులను, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ వారికి ఎప్పటికప్పుడు ఆదేశాలిస్తూ వస్తున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు శనివారం ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు పరిస్థితిని పర్యవేక్షిస్తూనే ఉన్నారు. వరదముంపునకు గురైన ప్రాంతాల్లో కొనసాగుతున్న సహాయ,పునరావాస కార్యక్రమాలపై మూడో రోజు కూడా ముఖ్యమంత్రి కెసిఆర్ మంత్రులు,ప్రజాప్రతినిధులు,ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పరిస్థితులను తెలుసుకున్నారు. పలు ముంపు,వరద ప్రభావిత ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులకు అనుగుణంగా సహాయక చర్యలు కొనసాగించాలని ఫోన్‌లో ఆదేశించారు. వర్షాలు కాస్త తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశించారు. రక్షణ చర్యల ఓసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి సిఎం కెసిఆర్ ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తున్నారు. సిఎం కెసిఆర్ ఆదేశాలను అనుసరించి అన్ని రకాల చర్యలను చేపడుతూ ముంపునకు గురైన ప్రాంతాల్లో హెలికాప్టర్ల ద్వారా ఆహారం,తాగునీరు,మందులను అందించేలా సిఎస్ సహా ప్రభుత్వ ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కరిసిన వర్షాలతో కొన్ని ప్రాంతాల్లో వరదలు కొనసాగుతుండగా, మరికొన్ని ప్రాంతాల్లో వానలు తగ్గుముఖం పట్టాయి. ఈ మేరకు అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేసుకుంటూ,సహాయక చర్యలు కొనసాగించాలని మంత్రులకు సిఎం కెసిఆర్ ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేశారు. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు మంత్రి కెటిఆర్ జిహెచ్ఎంసీ పరిధిలో మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు,మున్సిపల్ కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలు కాస్త తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో ముంపు కాలనీలు, మూసీపరివాహక ప్రాంతంలోతీసుకోవాల్సిన జాగ్రత్తలపై పారిశుద్ధం నిర్వహణ,సురక్షితతాగునీటి సరఫరాకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై అధికారులకు పలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. భారీ వర్షాలు,వరదల నేపథ్యంలో ముంపునకు గురైన వైద్యసేవలపై ముఖ్యమంత్రి కెసిఆర్ మంత్రి హరీశ్‌రావుకు ఫోన్‌చేసి పరిస్థితి అడిగితెలుసుకున్నారు. సిఎం ఆదేశాలతో ఇప్పటికే వైద్యశాఖలో ఉద్యోగుల సెలవులు రద్దు చేశారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో సిబ్బంది నిమగ్నమయ్యేలా చర్యలు తీసుకున్నారు. వైద్య సేవలపై ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షచేస్తున్న మంత్రి హరీష్‌రావు,ఆసుపత్రుల్లో,పునరావాస కేంద్రాల్లో ప్రజలకు అందుతున్న వైద్య పరీక్షలు, మందులు సరఫరా పరిస్థితిని సిఎంకు ఫోన్‌లో వివరించారు. ముంపు ≫2

## నేటి ఉదయం పిఎస్ఎల్‌వి సి-56 ప్రయోగం



20 నిముషాల్లోనే కక్ష్యలోకి 7 సింగపూర్ ఉపగ్రహాలు

**శ్రీహరికోట (తడ), జూలై 29 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఆదివారం ఉదయం 6.31 గంటలకు పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. 25 గంటల 30 నిమిషాల ముందు శనివారం ఉదయం 5 గంటల 1 నిమిషానికి షార్‌లో కౌంట్‌డౌన్ ప్రారంభించారు. రాకెట్‌లోని రెండు, నాలుగవ దశలలో ద్రవ ఇంధనాన్ని నింపుతున్నారు. ప్రయోగ సమయాన 228 టన్నులకు పైగా బరువు ఉన్న పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్ ఈ సిరీస్‌లో 58వది. 422.5 కిలోల బరువు ఉన్న ఏడు సింగపూర్ ఉపగ్రహాలను ఈ రాకెట్ అంతరిక్షంలోకి మోసుకెళ్లనుంది. కేవలం 24 నిమిషాల 7 సెకన్లలోనే అన్నిఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలో చేర్చేలా శాస్త్రవేత్తలు ప్రణాళికలు సిద్ధం చేశారు. మొదటి ఉపగ్రహం డిఎస్-సార్ 21 నిమిసాల 19 సెకన్లలో కక్ష్యకు చేరనుండగా, అనంతరం ఆరు చిన్న ≫2

# ఉగ్ర గోదారి!



భద్రాచలం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

### కొనసాగుతున్న చివరి ప్రమాద హెచ్చరిక

### ఏరియల్ సర్వే జరిపిన మంత్రి పువ్వాడ

### పునరావాస కేంద్రాల్లో ఆహారం పంపిణీ

### ఎపి, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో స్తంభించిన రాకపోకలు

**భద్రాచలం ప్రభాతవార్త:** భద్రాచలం వద్ద శనివారం గోదావరి జలప్రళయంగా మారి మూడవ ప్రమాద హెచ్చరికను అధిగమించి రాత్రి 9 గంటలకు 55.9 అడుగుల ఎత్తులో 15,84 ,657 క్యూసెక్కుల వరద నీటి ప్రవాహంతో ప్రవహిస్తుంది. గత మూడు రోజుల నుండి మొదటి ప్రమాద హెచ్చరికను దాటి రెండవ ప్రమాద హెచ్చరికతో ప్రవహిస్తూ శుక్రవారం రాత్రి 8.43 గంటలకు చివరి ప్రమాద హెచ్చరికను అధిగమించింది. అక్కడ నుండి క్రమక్రమంగా గోదావరి పెరుగుతూ లోతట్టు ప్రాంతాలలోకి ప్రవహిస్తూ జాతీయ రహదారులపై ప్రవహిస్తూ అనేక గ్రామాలను ముంపుకు గురిచేసింది. గోదావరి ఉప్పొంగడంతో గౌతమీ నది తీరం వద్ద గల స్నానఘట్టాలు, కళ్యాణకట్ట, ఆంజనేయస్వామి గుడి సమీపంలోని అనుబంధ దేవాలయాలు వరద ముంపుకు గురయ్యాయి. గోదావరి ముంపును ముందుగానే పసిగట్టిన రాష్ట్ర ప్రభుత్వం అదికారులను అప్రమత్తం చేసి డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌ను రంగంలోకి దింపి లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. ఇప్పటికే అధికారులు గోదావరి భద్రాచలం నుండి ఇతర ప్రాంతాలకువెళ్ళే జాతీయ రహదారులపై ≫7

## కట్ట తెగిన 'భద్రకాళి'

### ఆందోళనలో ముంపు ప్రాంత ప్రజలు



వరంగల్‌లో శనివారం కట్ట తెగిన భద్రకాళి చెరువు

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** గ్రేటర్ వరంగల్ నగరంలో చూస్తుండగానే కాకతీయులు నిర్మించిన చెరువులు అధికార పార్టీ అండదండలు అధికారుల సహకారంతో రియాల్టర్లను కబ్జాదారుల కోరల్లో శిఖం భూములు కబ్జాకు గురవుతున్నాయని అందరికి తెలిపిన బహిరంగ విషయమే. గత ఏడు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు శనివారం ఉదయం. వరంగల్ భద్రకాళి చెరువు కట్ట తెలగడంతో భారీగా నీరు పోతోంది. ఈ చెరువు ప్రాంత పరిధిలోని పోతననగర్ వైపు ఉన్న చెరువు కట్టకు గండి పడటంతో పొతననగర్ సరస్వతినగర్, జ్ఞాన సరస్వతి ఆలయంతో పాటు చుట్టుపక్కల కాలనీలు నీటమునుగుతున్నాయి. వారం రోజులుగా ఎడాతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో గురువారం నుంచి ప్రమాదకర స్థాయిలో చెరువు మత్తడి పడోతంది. శుక్రవారమే కట్ట పరిస్థితి ప్రమాదకరంగా ఉందని గుర్తించిన అధికారులు ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోవడంలో ≫2



## బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా బండి సంజయ్

### కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 29:** బిజెపి తెలంగాణ మాజీ అధ్యక్షుడు బండి సంజయ్‌ను కొత్తగా జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ బాధ్యతలు అప్ప గించింది. ఇటీవలే బండి సంజయ్‌ను బిజెపి తెలంగాణ అధ్యక్ష పదవినుంచి తొలగించి... ఆయన స్థానంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా నియమించిన విషయం తెలిసిందే. అలాగే జాతీయ ఉపాధ్యక్షురాలిగా డికె అరుణ(తెలంగాణ),జాతీయ కార్యదర్శి సత్యకుమార్(ఆంధ్రప్రదేశ్),జాతీయ ప్రధాన కార్యదర్శులుగా తరుణ్‌చుగ్, సునీల బన్సల్‌ను కొనసాగించనున్నట్లు పార్టీ అధిష్టానం వెల్లడించింది. అలాగే,పార్టీ వ్యవహారాల ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్, సంస్థాగత వ్యవహారాల ఉప ప్రధాన కార్యదర్శిగా శివప్రకాశ్‌ను కొనసాగించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల ≫2

# రోగాలు రానివ్వకండి

## ప్రతి పట్టణంలో ప్రత్యేకంగా పారిశుధ్య డ్రైవ్

### అధికారులకు పురపాలక మంత్రి కెటిఆర్ ఆదేశం



**హైదరాబాద్,జూలై29 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి పట్టణంలో ప్రత్యేకంగా పారిశుధ్య డ్రైవ్‌ను చేపట్టాలని పురపాలక మంత్రి కె.తారకరామారావు అధికారులను ఆదేశించారు. శనివారం పురపాలక శాఖ ఉన్నతాధికారులు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో మంత్రి కెటిఆర్ టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. రాష్ట్రంలో గత వారం రోజులుగా భారీ గ కురిసిన వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో తీసుకోవాల్సిన కార్యక్రమాలపైన పురపాలక శాఖ అధికారులకు మంత్రి కెటిఆర్ పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా పారిశుధ్య నిర్వహణ, సురక్షిత తాగునీటి సరఫరా, నీటికి సంబంధించి వ్యాధులు రాకుండా చేపట్టాల్సిన వైద్య, ఆరోగ్య కార్యక్రమాలపైన టెలికాన్ఫరెన్సులో చర్చించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో సహాయ కార్యక్రమాలను ఒక సవాలుగా తీసుకుని మరింత నిబద్ధతో ముందుకు పోదామని అధికారులకు మంత్రి కెటిఆర్ పిలుపునిచ్చారు. సహాయ కార్యక్రమాల్లో ఇతర శాఖలతోనూ సమన్వయం చేసుకుని ముందుకు పోవాలని సూచించారు. అధికారులందరికి సిబ్బందికి సెల వులను ఇప్పటికే రద్దు చేశామని కెటిఆర్ పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితులలో ప్రాణనష్టం జరగకుండా చూడటమే అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా గుర్తించాలన్నారు. పట్టణాల్లో ఉన్న చెరువులు పూర్తిగా నిండాయన్నారు. వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. అవసరమైతే సాగునీటి శాఖతో మాట్లాడి ప్రస్తుతం ఉన్న మార్గదర్శకాల మేరకు వాటిని కొంత ఖాళీ చేయించాలని సూచిం చారు. లోతట్టు ప్రాంతాలలో ఉన్నప్రజలను అవసరమైతే తరలించాలన్నారు. సహాయక కార్యక్రమాలు ఎలాంటి అవసరం ఉన్నా స్వయంగా నా కార్యాల యంతో పాటు పురపాలక శాఖ ఉన్నతాధికారులంతా అందుబాటులో ఉంటార న్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో సహాయక చర్యలపై ఎక్కువ దృష్టిసారించాలన్నారు. సహాయ కార్యక్రమాలను సమన్వయం కోసం హైదరాబాద్‌తో పాటు ప్రతి జిల్లాల్లోని కంట్రోల్ సెంటర్‌లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పట్టణాల్లో ప్రధానంగా రహదారులపైన పేరుకుపోయిన బురదను వెంటనే తొలగించే కార్యక్రమం చేపట్టాలన్నారు. పట్టణాల్లో ఉన్న రహదారులను వెంటనే మోటరబుల్‌గా తయారు చేయాలని, దీనికి అవసరమైతే తాత్కాలిక మరమత్తులు చేపట్టాలన్నారు. ప్రతిపట్టణంలో ప్రత్యేకంగా పారిశుధ్య డ్రైవ్‌ను చేపట్టాలన్నారు. అదనంగా పారిశుధ్య కార్యక్రమాలను ≫2



## బిజెపిలోకి జయసుధ?

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో భేటీ

**హైదరాబాద్, జూలై 29 ప్రభాతవార్త:** సినినటీ జయసుధ బిజెపిలో చేరనున్నట్లు సమాచారం. శనివారం ఆమె కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి కలిసారు. ఈ సందర్భం గా తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించి నట్లు తెలిసింది. ఈ సందర్భంగా బిజెపిలో చేరికపై చర్చించినట్లు సమాచారం. బిజెపిలో చేరితే సికింద్రాబాద్ నుంచి గానీ ముషీరాబాద్ నుంచిగానీ పోటీ చేసే అవకాశం ఉంది. కాగాఇటీవలే బిజెపి చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ జయసుధతో సమావేశమై పార్టీలోకి చేరాలని ఆహ్వానించగా, సుముఖతవ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ విషయంపై జయసుధ స్పందించాల్సి ఉంది. 2009 కాంగ్రెస్ ≫2



శనివారం హైదరాబాద్ వరద బాధిత ప్రాంతాల్లో పనులను పరిశీలిస్తున్న పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

## ప్రజలు బాధల్లో.. నాయకులు జల్సాల్లో..

### ఎస్ఎన్‌డిపి పనులను తక్షణమే పూర్తి చేయాలి: రేవంత్

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), జులై 29 ప్రభాతవార్త:** ఎడతెరపిలేని వర్షాలతో పలు కాలనీలో ముంపునకుగురై ప్రజలు పరేషాన్‌లో ఉంటే నాయకులు జల్సాలు చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎన్‌డిపి పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఎస్ఎన్‌డిపి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, పనులు జరిగే సమయంలో పూర్తి రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో వరద ముంపుకు గురైన ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని నాగోల్ డివిజన్ మమతానగర్, హస్తినాపురం డివిజన్ ప్రాంతాలను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్ఎన్‌డిపి పనులు సకాలంలో పూర్తి చేయకపోవడం వల్లే లోతట్టు ప్రాంతాలన్నీ ముంపుకు గురయ్యాయన్నారు. ఎస్ఎన్‌డిపి పనులను వర్షాకాలానికి ముందే పూర్తి చేసి ఉంటే ≫2

# చెక్‌డ్యామ్‌లన్నీ నాసిరకమే

## అందుకే వరదల్లో కొట్టుకుపోయాయి

### నాగారం చెక్‌డ్యామ్‌ను పరిశీలించిన భట్టి

### వరద ప్రాంతాల్లో పర్యటన



పునరావాసంలోని నిర్వాసితులతో మాట్లాడుతున్న భట్టి, ఎమ్మెల్యే పొడెం

**భద్రాచలం, ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత భట్టి విక్రమార్క శనివారం భద్రాద్రికొత్త గూడెం జిల్లాలోని వరద ముంపు ప్రాంతాలను పరిశీలించి ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. కొత్తగూడెం - భద్రాచలం మధ్యన కిన్నెరసాని నది బ్రిడ్జిపై నుండి గోదావరిలోకి కొట్టుకుపోయిన నాగారంచెక్ డ్యాంను పరిశీలించారు. రెండు సంవత్సరాల క్రితం సుమారు రూ.16కోట్లతో నిర్మించిన చెక్‌డ్యాంను గోదావరి వరదల్లో కొట్టుకుపోవడం తెలంగాణ ప్రభుత్వ అవినీతికి నిదర్శనమని అన్నారు. ఈ చెక్‌డ్యాం నిర్మాణ సమయంలో ప్రజలు అనేక సార్లు నాసిరకం నిర్మాణాలు చేస్తున్నారని ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని, అధికారుల నిర్లక్ష్యం, నాసిరకపు పనులు చేసిన కాంట్రాక్టర్ నిర్వాకం వలనే గోదావరి నదిలో చెక్‌డ్యాంలు కొట్టుకుపోతున్నాయని, కోట్లాది రూపాయల ప్రజాధనం వృధా అవుతుందని ఆరోపించారు. అదిలాబాద్ నుండి ఖమ్మం వరకు నిర్మించిన పాదయాత్రలో 15 సంవత్సరాల కిందట కట్టిన చెక్‌డ్యాంలు చెక్కు చెదరకుండా పటిష్టంగా కనపడుతున్నాయని, బీఆర్ఎస్ పాలనలో వేలాది కోట్ల రూపాయలతో నిర్మాణం చేసిన చెక్‌డ్యాంలు వరదల్లో కొట్టుకుపోవడం నిధులు గంగలో ≫2



తమిళనాడు కృష్ణగిరి ప్రాంతంలో శనివారం పేలుడు ధాటికి ధ్వంసమైన ఇళ్లు

## పేలిన బాణాసంచా గోడౌన్

### 8 మంది మృతి.. 10 మందికి తీవ్రగాయాలు

### తమిళనాడు కృష్ణగిరిలో దుర్ఘటన

**కుప్పం, జూలై 29 ప్రభాతవార్త:** జనావాసాల మధ్య బాణసంచా సామగ్రి కలిగిన గోడౌన్‌లో సంభవించిన భారీపేలుడుతో ఎనిమిది మంది దుర్మరణం చెందిన సంఘటన కుప్పం సరిహద్దు తమిళనాడులోని జిల్లా కేంద్రమైన కృష్ణగిరి నగరంలో చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి స్థానికులు, తమిళనాడు పోలీసుల కథనం మేరకు వివరాలిలా.. కృష్ణగిరి నగరం పల్లైపేట (పాతపేట) ప్రాంతంలో ≫2


కరీంనగర్ జిల్లా రామడుగు, గంగాధర మండలాల్లో తీవ్రంగా దెబ్బతిన్న వంతెనలు

# చెక్‌డ్యామ్‌లన్నీనాసిరకమే

≫ పోసినట్లు అయ్యిందని అన్నారు. అనంతరం భద్రాచలం చేరుకుని స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్యతో కలిసి కరకట్ట, విస్తా కాంప్లెక్స్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. కరకట్ట వద్ద స్లూయిస్‌లను పరిశీలించి స్లూయిస్‌లు వద్ద పనిచేస్తున్న మోటార్‌లు నాణ్యత లోపంతో ఉండడం, అద్దెకు తీసుకురావడంతో కాలం వెళ్లదీస్తున్నారే తప్ప స్లూయిస్‌ల సమీప ప్రాంతంలో ఉన్న విస్తాకాంప్లెక్స్ తదితర ప్రాంతాలను ముంపు నుండి ఏ విధంగా కాపాడాలనే ఆలోచన లేదని, ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వరదల సమయంలో ఈ ప్రాంతంలో వర్షపు నీరు చేరడం సమీప ప్రాంతంలో ఉన్న ఇండ్లు ముంపుకు గురి కావడం జరుగుతున్నా దీనిపై ప్రభుత్వం కానీ, అధికారులు కానీ ప్రజాశ్రేయ బద్ధమైన, శాశ్వతమైన నివారణ చర్యలు తీసుకోకపోవడం చేతకాని ప్రభుత్వానికి నిదర్శనమని అన్నారు. అక్కడి నుండి నేరుగా దుమ్ముగూడెం మండలంలో పర్యటన సందర్భంగా పాతనారాయణపురం గ్రామంలో రైతు, కూలీలతో కలిసి వరినాట్లు వేశారు. ఈ సందర్భంగా వీరభద్రమ్మ అనే మహిళ కూలీ బీఎస్సీ నర్సింగ్ చదివానని, మరో మహిళ కుంజా నాగమణి బీ.కామ్ కంప్యూటర్స్ చేశానని ఎటువంటి ఉద్యోగం రాకపోవడంతో రైతు కూలీగా పనిచేస్తున్నానని తెలియజేశారు. మరికొంతమంది గిరిజన కూలీలు ఐటిడిఎ ద్వారా ఎటువంటి సహకారం అందడంలేదని, అనేక సంవత్సరాలుగా వ్యవసాయ పంపుసెట్ల కోసం ధరఖాస్తు చేసుకుని ఐటిడిఎ చుట్టూ తిరిగినా పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై స్పందించిన భట్టి విక్రమార్క మొద్దు నిద్రపోతున్న ఈ ప్రభుత్వాన్ని నాలుగు నెలల్లో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఇంటికి పంపిద్దామని, రాబోయేది ఇందిరమ్మ ప్రభుత్వమేనని అంటే పేదల ప్రభుత్వం అని మన ప్రభుత్వంలో మీ కష్టాన్ని తీరుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం దుమ్ముగూడెం మండలం నుండి వెనుతిరిగి భద్రాచలంలోని పునరావాస కాలనీలకు చేరుకున్నారు. పునరావాస కాలనీల్లో తలదాచుకుంటున్న ప్రజల ఆవేదన చూసి చలించిపోయారు. పునరావాస కేంద్రాల్లో చిన్నపిల్లలు, వృద్ధులు తలదాచుకుంటుంటే వారికి కల్పించే వసతుల్లో ప్రధానమైన భోజన సౌకర్యమే మధ్యాహ్నం కాకుండా సాయంత్రం 3 గంటలకు పెట్టడం చాలా దారుణమైన పద్ధతని, మీకు చేతకాకపోతే మా కార్యకర్తలు భోజన వసతి కల్పిస్తారని దుయ్యబట్టారు. ఇటువంటి విపత్కర పరిస్థితులు వచ్చినప్పుడు యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. వరద వలన నష్టపోయిన ప్రాంతాలకు అధికారులను వెంటనే పంపించి నష్టం అంచనా వేయించి నష్టపోయిన ప్రజలకు తగిన నష్టపరిహారం అందించాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు.

ప్రజలకు నష్టపరిహారం అందించడంలో జాప్యం చేస్తే పెద్ద ఎత్తున ప్రజలు తిరుగుబాటు చేసే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను మర్చిపోవడం వెన్నతో పెట్టిన విద్య అని, గత సంవత్సరం భద్రాచలం ముంపు కాలనీలను సురక్షిత ప్రాంతానికి తరలించిన పునరావాస కాలనీలను రూ.1000కోట్లతో నిర్మించి అభివృద్ధి చేస్తామని చెప్పి సంవత్సరం దాటిందని, సీఎం మాటలు నీటి మూటలే తప్ప అమలుకు నోచుకోలేదని ఆరోపించారు.

## నాయకులు జల్సాల్లో..

≫ స్థానిక ప్రజలకు వరదల వల్ల ఇబ్బందులు తలెత్తి ఉండేవి కావని అన్నారు. ఒకవైపు మహానగరంలో వర్షాలు జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తుంటే ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో, మంత్రి కేటీఆర్ జలసాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాల నేపథ్యంలో వాతావరణ శాఖ హెచ్చరికలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. వర్షాల నేపథ్యంలో విపత్కర పరిస్థితిలో ఇప్పటివరకు ఒక్కసారి కూడా అధికారులతో సమావేశం నిర్వహించకుండా పార్టీ ఫిరాయింపు సమావేశాలు, కండువా కప్పుకునే కార్యక్రమాలు నిర్వహించడం సిగ్గుచేటు అన్నారు. మున్సిపల్‌శాఖ మంత్రిగా కేటీఆర్ వరద ముంపు ప్రాంతాలను సందర్శించకుండా, వరద బాధితులకు అండగా ఉండి వరద సహాయం అందించకుండా, తన పుట్టినరోజు పేరిట విలాసవంతమైన జీవితం గడపడం సభ్య సమాజం హర్షించదన్నారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉంటే అభివృద్ధి చేయలేనని అభివృద్ధి కోసమే పార్టీ మారుతున్న అని చెప్పి, సొంత స్వలాభం కోసం, రియల్ అభివృద్ధి కోసమే పార్టీ మారారని విమర్శించారు. మూసినది డెవలప్మెంట్ చైర్మన్‌గా ఉండి మూసినది అభివృద్ధిని పక్కనపెట్టి అక్రమ స్కాముల్ని మూట కట్టుకుని ప్రజలను మూసీ నదిలో ముంచిన ఘనత సుధీర్‌రెడ్డికే దక్కిందన్నారు. ఎల్బీనగర్‌లో ప్రజల సమస్యలను గాలికి వదిలేసి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను జరుపుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మధుయాష్కీ ప్రభాకర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి, మల్‌రెడ్డి రామ్‌రెడ్డి, జీహెచ్ఎంసీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, మిద్దెల జితేందర్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు...టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఎల్బీనగర్ నియోజకవర్గంలోకి రావడంతో నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎస్ఎన్‌డిపి పనుల జాప్యం వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆయా సమస్యలను త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించకపోవడం వల్లే ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి రాకతో కాంగ్రెస్ నాయకుల్లో నూతన ఉత్సాహం నెలకొంది.

# నేటి ఉదయం పిఎస్ఎల్‌వి సి-56 ప్రయోగం

≫ ఉపగ్రహాలు కక్ష్యకు చేరి భూ కేంద్రాలకు సమాచారం అందించనున్నాయి. సింగపూర్ ఉపగ్రహాలను మన పిఎస్ఎల్‌వి రాకెట్ల ద్వారా ప్రయోగించడం ఇది తొలిసారి కాదు. ఇంతకుముందు కూడా ఆ దేశ శాస్త్రవేత్తలు రూపొందించిన సింగపూర్ ప్రైవేట్ ఏజన్సీలకు సంబంధించిన ఉపగ్రహాలను మన రాకెట్లు అంతరిక్షంలో ప్రవేశపెట్టి ఉన్నాయి. ఇస్రోకు వాణిజ్య లాభాలను ఆర్జించిపెట్టడంలో ఎల్‌విఎం3 రాకెట్ల కన్నా ముందుగానే పిఎస్ఎల్‌వి రాకెట్లు ఉపయోగపడ్డాయి. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో స్వదేశీ ఉపగ్రహాలతో పాటు విదేశీ ఉపగ్రహాలను పదేపదే ప్రయోగిస్తూ ఇస్రో కమర్షియల్‌గా సక్సెస్ అవుతోంది. ఇప్పటికి 34 దేశాలకు చెందిన 424 ఉపగ్రహాలను కక్ష్యకు చేర్చి మన ఘనతను నిరూపించుకున్నారు. ఇదిలావుంటే షార్ నుంచి ఉపగ్రహాలను మోసుకెళ్లే ప్రయోగాల్లో ఆదివారం చేపట్టనున్నది. 90వ ప్రయోగం. 2023లో ఇది 6వ ప్రయోగం కావడం విశేషం. ఉదయం పూట ప్రయోగం ఉన్నప్పటికీ షార్ అధికారులు వీక్షకులను ఆహ్వానించారు. రాకెట్ ప్రయోగాన్ని దగ్గరగా తిలకించే అవకాశాన్ని మరోసారి కల్పించారు. ఈ ప్రయోగం సందర్భంగా శ్రీహరికోటతో పాటు సమీపంలోని అడవుల్లోనూ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇటు సూళ్లూరుపేట-శ్రీహరికోట మార్గంలోను తనిఖీలు నిర్వహిస్తున్నారు. షార్‌లో గత కొంతకాలంగా సింగపూర్ శాస్త్రవేత్తలు మకాంపెట్టి తమ ఉపగ్రహాల ప్రయోగ సన్నాహాల్లో ఉన్నారు. ఇస్రో కేంద్రాలకు చెందిన వివిధ డైరెక్టర్లు, శాస్త్రవేత్తలు కూడా షార్‌లోనే ఉన్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆనవాయితీని మరచిపోకుండా సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమ్మ ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. ఇది పక్కా కమర్షియల్ ప్రయోగంగా ఛైర్మన్ పేర్కొన్నారు. పిఎస్ఎల్‌వి రాకెట్లు ఎప్పుడూ తమకు విజయాలను అందిస్తుంటాయని, ఆదివారం జరిగే ప్రయోగం కూడా సక్సెస్ అవుతుందని ఆయన నమ్మకంగా చెప్పారు. ఆగస్టు నెలలోనే ఆదిత్య ఎల్-1 ఉపగ్రహ ప్రయోగం ఉంటుందని, సెప్టెంబర్‌లో గగన్‌యాన్‌కు సంబంధించిన టెస్ట్ వెహికల్ మిషన్‌ను ప్రయోగిస్తామన్నారు.

# పేలిన బాణాసంచా గోడౌన్

≫ రవి అనే వ్యక్తి బాణసంచా గోడౌన్ నిర్వహిస్తున్నాడని తెలిపారు. శనివారం ఉదయం ఒక్కసారిగా గోడౌన్‌లో భారీ పేలుడు సంభవించినట్లు చెప్పారు. ఈ పేలుడు ధాటికి ఒక్కసారిగా పాతపేట ప్రాంతంలో భయాందోళనలు నెలకొన్నాయి. బాణసంచా గోడౌన్‌లో పేలుడు సంభవించిన నేపథ్యంలో పెద్ద ఎత్తున అగ్నిజ్వాలలు చెలరేగాయి. పేలుడు ధాటికి గోడౌన్‌తో పాటు పక్కన ఉన్న హోటల్, ఓ ఇల్లు పూర్తిగా శిథిలమయ్యాయి. ఈ దుర్ఘటనలో దుకాణ యజమాని రవి, అతని భార్య జయశ్రీ, కుమార్తె రితిక, కుమారుడు రితీష్, హోటల్ నిర్వాహకురాలు రాజేశ్వరితో పాటు గోడౌన్ సమీపంలోనే నివాసం ఉంటున్న ఇబ్రహీం, ఇమ్రాన్‌లతో పాటు మరొకరు మృతి చెందినట్లు తెలిసింది. మరో పదిమందికి తీవ్రగాయాలయ్యాయి. కాగా సంఘటన జరిగిన సమయంలో శిథిలాల కింద మరికొందరు చిక్కుకుపోయారు. వారిని ఫైర్ సిబ్బంది, పోలీసులు రక్షించేందుకు రంగంలో దిగారు. క్షతగాత్రులను హుటాహుటిన కృష్ణగిరి ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించి ఇళ్లు శిథిలంకావడంతో పాటు ఏడుమంది మృతి చెందిన నేపథ్యంలో సంఘటనా స్థలంలో మృతుల బంధువుల ఆర్తనాదాలు మిన్నంటాయి. పలు మృతదేహాలు ఛిద్రమయ్యాయని పోలీసులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న కృష్ణగిరి జిల్లా కలెక్టర్ సరయు, జిల్లా ఎస్పీ సంఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు.

## జాతీయ ప్రధాన కార్యదర్శిగా బండి సంజయ్

≫ ముంగిట పార్టీలో నెలకొన్న అసంతృప్తిని చల్లార్చడమే లక్ష్యంగా సంస్థాగతంగా మార్పులు చేస్తున్న బిజెపి... మరిన్ని చర్యలు చేపట్టేందుకు సిద్ధమైంది. అందరికి సముచిత ప్రాధాన్యం ఇచ్చే క్రమంలో భాగంగా రాష్ట్ర బిజెపి నేతలకు మరికొన్ని కీలక పదవులు కట్టబెడుతోంది. ఈ క్రమంలో తాజాగా బిజెపి జాతీయ పదాధికారుల జాబితాను ఆ పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. ఇందులో తెలుగు రాష్ట్రాల నుంచి పలువురికి చోటు దక్కింది. తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి మార్పు తర్వాత పార్టీలో జోష్ తగ్గిందని... బండి సంజయ్‌ని ఎందుకు తొలగించారంటూ పార్టీ శ్రేణులు జాతీయ నాయకత్వాన్ని ప్రశ్నించాయి. తెలంగాణలో పార్టీకి వన్నె తెచ్చిన బండి సంజయ్‌ని ఎన్నికల ముందు అధ్యక్ష పదవి నుంచి తొలగించడం వల్ల నష్టం వాటిల్లుతుందని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన బండి సంజయ్‌ని తొలగించడాన్ని విపక్ష పార్టీలతో పాటు సొంత పార్టీ నేతలు తప్పుబట్టారు. ఈ పరిణామాల నేపథ్యంలో జాతీయ నాయకత్వం దిద్దుబాటు చర్యలో భాగంగా తాజాగా బండి సంజయ్‌కు ప్రమోషన్ కల్పించింది. జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించింది. బండి సంజయ్ నియామకం పట్ల రాష్ట్ర బిజెపి శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన బండి సంజయ్, ఉపాధ్యక్షురాలు డికె అరుణకు, సత్యకుమార్‌కు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, ఎంపీలు లక్ష్మణ్, అర్వింద్, మాజీ ఎంపీ విజయశాంతి శుభాకాంక్షలు తెలిపారు. బండి సంజయ్ అధ్యక్ష పదవి పోయిన తర్వాత కిషన్‌రెడ్డి స్థానంలో ఆయనకు కేంద్ర మంత్రి పదవి కట్టబెడతారని ఆత్రుతగా ఎదురుచూస్తున్న తరుణంలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించారు.ఇక కేంద్ర మంత్రి పదవి ఊహాగానాలకు తెర పడినట్లయింది. మరోవైపు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా నియమించిన నేపథ్యంలో రాష్ట్రం నుంచి మరొకరికి కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కుతుందని భావిస్తున్నారు.సోయం బాపురావు, ధర్మపురి అర్వింద్‌లు లోక్‌సభ సభ్యులుగా కొనసాగుతుండగా... సీనియర్ నేత,రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్‌లు ఉన్నారు. వీరిలో తెలంగాణ నుంచి కేంద్ర మంత్రి పదవి ఎవరిని వరిస్తుందోనన్న ఆసక్తి పార్టీ శ్రేణుల్లో మొదలైంది. బిజెపి శాసనసభాపక్ష నేతతో పాటు.... జిహెచ్ఎంసీ,కరీంనగర్ కార్పొరేషన్‌లో ఫ్లోర్ లీడర్ వంటి పదవులను భర్తీ చేస్తారని సమాచారం. పదవుల అంశంలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఇటీవల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇలాంటి అసంతృప్తులు,అలకలకు ముగింపు పలకడంతో పాటు... పార్టీ శ్రేణుల్ని పూర్తిగా ఎన్నికల కార్యక్రమాల్లో నిమగ్నం చేసేలా అధిష్ఠానం కార్యాచరణను అమలు చేయనుందని తెలిసింది. తాజా మార్పులతో బిజెపి జాతీయ కార్యవర్గంలో మొత్తం 13 మంది ఉపాధ్యక్షులు,తొమ్మిది మంది ప్రధాన కార్యదర్శులు, 13 మంది కార్యదర్శులు ఉన్నారు.


శనివారం మొహర్రం సందర్భంగా హైదరాబాద్‌లో ముస్లిం సోదరులు మాతం నిర్వహించిన దృశ్యం

# కట్ట తెగిన 'భద్రకాళి'

≫ మాత్రం పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శించారని కాలనీవాసులు వాపోతున్నారు. దీని ఫలితంగా శనివారం మధ్యాహ్నం పోతననగర్‌వైపు కట్టకు భారీ గండి పడింది. ఫలితంగా పదుల సంఖ్యలో కాలనీలు, నీట మునిగే ప్రమాదం నెలకొందని గ్రహించి పోలీసులు అప్రమత్తమై హుతా హుటిన లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాల్సిందిగా విజనప్తి చేస్తూ మరికొంత మందికి పునరావాస కేంద్రాలకు తరలించారు. ఓరుగల్లు పలించిన కాకతీయ రాజులు ఈ చెరువును నిర్మించగా ప్రస్తుతం నిర్వహణ బాధ్యతలను జీడబ్ల్యూఎంసీ, ఇరిగేషన్ అధికారులు చూస్తున్నారు. భద్రకాళి చెరువు మొత్తం 700 ఎకరాల్లో విస్తరించి ఉందని 112 చదురపు కిలోమీటర్ల పరివాహక ప్రాంతాల నుండి ఈ చెరువుకు వరద నీరు వచ్చి చేరుతుంది. 688 ఎకరాల ఆయకట్టు ఉండగా, వరంగల్ నగర ప్రజలకు తాగునీటిని కూడా ఈ చెరువు నుండే అందజేస్తూ వస్తున్నారు. ఈ చెరువు 150 మిలియన్ క్యూబిక్ అడుగుల నీటి నిల్వ సామర్థ్యం ఉందని గతంలో ఇరిగేషన్ అధికారులు వెల్లడించారు. ఇంత ప్రాముఖ్యమున్న చెరువు కట్టను బలోపేతం చేయడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహించారన్న విమర్శలు గత కొంతకాలంగా వినిపిస్తున్నాయి. ఇకనైనా జీడబ్ల్యూఎంసి, ఇరిగేషన్ అధికారులు స్పందించి ప్రకృతి అందించిన వనరులను కాపాడి చెరువులు కబ్జాలకు గురికాకుండా పరిరక్షించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# తక్షణ సాయం

≫ ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికార యంత్రాంగానికి ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.

ఎగువన గోదావరి ప్రాంతంలో వరద ఉధృతి కొనసాగుతుండటంతో భద్రాచలంలో పరిస్థితిపై ముఖ్యమంత్రి కెసిఆర్.... మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితి తెలుసుకున్నారు. సిఎం ఆదేశాల మేరకు భద్రాచలం ప్రాంతంలో ఏరియల్ సర్వే చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పరిస్థితిని ముఖ్యమంత్రికి వివరించారు. ముంపు ప్రాంతాల నుంచి ఇప్పటి వరకు 12వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించి, ఆహారం,వైద్యసేవలు అందిస్తున్నామని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎకధాటిగా కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో అధికారులతో కలిసి జరిగిన నష్టాన్ని అంచనా వేస్తూ యుద్ధ ప్రాతిపదికన పునరుద్దరణ పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి కెసిఆర్... మంత్రి సత్యవతి రాథోడ్‌ను ఫోన్‌లో ఆదేశించారు. సిఎం ఆదేశాలతో మహబాబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలు,ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ములుగు జిల్లాల్లోని పస్రా నుంచి ఏటూరు నాగారం వైపు వెళ్లే గుండ్ల వాగు రోడ్డు పునరుద్దరణ పనులను పరిశీలించారు.

**ఇరిగేషన్ శాఖకు ఆదేశాలు**

ఎగువ నుంచి గోదావరి వరద పెరగడంతో భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో వరద ముంపును తగ్గించే చర్యలు చేపట్టాలని,ఈ మేరకు ఇన్‌ఫ్లోను ముందస్తు అంచనా వేసి, ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ... నీటిని కిందికి వదలాలని చీఫ్ ఇంజనీర్లకు సిఎం కెసిఆర్ ఫోన్ ద్వారా ఎప్పటికప్పుడు ఆదేశాలిచ్చారు.

## వారం - వర్జ్యం

30-7-2023 ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి పుష్యమి
ద్వాదశి ఉ.06-48; త్రయోదశి తె.04-58
మూల రా.07-35
వర్జ్యం సా.06-02 ల 07-35
తిరిగి వర్జ్యం 04-41 ల
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఆర్థికంగా బాగుంటుంది. చర్చలు వాయిదా.

**వృషభం:** ఉద్యోగులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.

**మిథునం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం.

**కర్కాటకం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగులకు ఆశించిన ఫలితాలుంటాయి.

**సింహం:** అన్ని వ్యవహారాలు సానుకూలం. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**కన్య:** కుటుంబ సమస్యలు పరిష్కారం. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**తుల:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆకస్మిక ధన లాభ సూచనలున్నాయి.స్త్రీలకు శుభ యోగం.

**వృశ్చికం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** సాహస యాత్రలు చేస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మకరం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి.

**కుంభం:** వ్యాపారులకు లాభాలుంటాయి. అనుకున్న పనులు పూర్తవుతాయి.

**మీనం:** ఆకస్మిక ధన లాభం. శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు స్థాన చలనం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## ఆగస్టు 1న మహారాష్ట్ర వెళ్లనున్న సిఎం కెసిఆర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై29: బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆగస్టు 1న మహారాష్ట్ర పర్యటించనున్నారు. మహారాష్ట్ర దళిత నేత అన్నా బావ్‌సాటే జయంతి ఉత్సవాల్లో పాల్గొననున్నారు. అనంతరం కొల్లాపూర్‌లోని మహాలక్ష్మీ అమ్మవారిని దర్శించుకోనున్నారు. ఆ తర్వాత సాహుమహరాజ్ మనవడిని సిఎం కెసిఆర్ కలవనున్నారు.మహారాష్ట్రలో ఒక్క రోజు పర్యటన చేయనున్నారు. అదే రోజు హైదరాబాద్‌కు తిరుగు పయనం అవుతారు.

## బిజెపిలోకి జయసుధ?

≫ పార్టీ తరుపున సికింద్రాబాద్ నుంచి పోటీ చేసి ఎమ్మెల్యే గెలుపొందారు. గత కొద్ది రోజులుగా ఆమె రాజకీయాలకు దూరంగా ఉంటున్నం గతి తెలిసిందే. తాజాగా బిజెపిలో చేరేందుకు సుముఖత వ్యక్తం చేసిన నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సమక్షంలో కాషాయ కండువా కప్పుకోనున్నట్లు సమాచారం.

## రోగాలు రానివ్వకండి

≫ చేపట్టాలని, అవసరమైతే అదనపు సిబ్బందిని, అదనపు వాహనాలను సమకూర్చుకోవాలన్నారు. బ్లీచింగ్ పౌడర్, సోడియం హైపో క్లోరైడ్, దోమల నివారణ మందుల పిచికారి కార్యక్రమాలను చేపట్టాలన్నారు. పేరుకుపోయి నీటిని తొలగించేందుకు డీ వాటరింగ్ పంపులను కూడా వినియోగించుకోవాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలలో సురక్షిత తాగునీటిని అందించాలన్నారు. ప్రజలు తాగునీటిని కాచి వడపోసుకుని వినియోగించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సురక్షిత తాగునీటి సరఫరా కోసం మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకుని పైపులైన్ల లీకేజీలు వెంటనే మరమత్తులు చేయడమో, తాగునీటి క్లోరినేషన్ వంటి కార్యక్రమాలను వేగంగా చేపట్టాలన్నారు. వర్షాల వల్ల ఏర్పడిన పరిస్థితుల నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. డిఎంహెచ్‌తో సమన్వయం చేసుకుని అవసరమైన వైద్య, ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలను చేపట్టాలన్నారు.

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:29/07/23

DAY - SINGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 465927
2nd Prize Rs.7000/- 32752
3rd Prize Rs.3500/-
04401 32702 37823 45830 49199
61386 63245 68237 87076 93776
4th Prize Rs.200/-
0706 1224 2379 3422 4032 5749 6667
7449 7594 8687
5th Prize Rs.100/-
0259 0700 2445 4133 6767 8278 8349
8606 8824 9135
6th Prize Rs.50/-
0026 1095 2786 3510 5455 7424 8649
0031 1248 2801 3748 5644 7476 8689
0103 1311 2915 3893 5779 7522 8789
0211 1382 2944 4035 5794 7734 9221
0213 1556 2994 4168 6021 7749 9229
0247 1599 3038 4177 6046 7899 9293
0323 1617 3086 4298 6112 7958 9345
0545 1764 3109 4666 6209 8005 9600
0554 1790 3200 4676 6369 8047 9840
0615 1880 3285 4821 6531 8227 9921
0616 1952 3300 4895 6566 8251
0743 2221 3347 5141 7021 8296
0893 2388 3445 5168 7211 8305
0926 2579 3456 5401 7357 8358
0942 2714 3506 5410 7385 8514

DAY - KUIL SERIES Dr No:197
1st Prize Rs.100000/- 381595
2nd Prize Rs.7000/- 64452
3rd Prize Rs.3500/-
04366 05649 07332 13666 19342
50350 73888 81054 86060 99947
4th Prize Rs.200/-
0632 2143 3340 5238 5687 7238 8095
8131 8426 8697
5th Prize Rs.100/-
0020 0025 0472 2429 3627 3695 4148
4379 5213 9329
6th Prize Rs.50/-
0000 1133 2534 4042 5235 7065 9121
0053 1152 2645 4077 5259 7205 9368
0152 1167 2808 4104 5360 7391 9410
0201 1211 2853 4119 5622 7481 9412
0266 1287 3112 4257 5685 7656 9495
0462 1633 3117 4303 5905 7657 9749
0480 1679 3375 4340 6153 7774 9832
0535 1797 3391 4351 6161 8023 9930
0648 2004 3596 4548 6313 8106 9931
0719 2050 3682 4846 6363 8135 9995
0845 2126 3699 4960 6438 8149
0876 2281 3726 4970 6511 8476
0885 2357 3732 5034 6950 8865
0903 2447 3736 5121 7016 8935
1043 2473 3992 5226 7061 9014

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:29/07/23

DAY - ROSA SERIES Dr No:197
1st Prize Rs.100000/- 814562
2nd Prize Rs.7000/- 26250
3rd Prize Rs.3500/-
09744 13192 20329 25832 57012
61508 61946 67641 80979 97494
4th Prize Rs.200/-
2919 3165 4402 4702 6440 8003 8482
9064 9383 9700
5th Prize Rs.100/-
0893 1667 2978 3382 4320 6692 7316
7429 8708 9403
6th Prize Rs.50/-
0025 1528 2796 4201 5672 7031 8653
0265 1565 2923 4307 5678 7067 9159
0278 1699 3030 4328 5745 7451 9245
0296 1717 3074 4452 6034 7555 9292
0368 1777 3148 4651 6192 7645 9501
0402 1943 3247 4727 6199 7836 9664
0598 1981 3338 4866 6444 7844 9773
0717 2113 3340 4881 6465 7900 9910
0758 2122 3427 5027 6480 7922 9917
1023 2183 3446 5271 6486 7949 9999
1055 2264 3560 5372 6722 8020
1100 2312 3587 5430 6784 8189
1244 2500 3951 5512 6853 8193
1333 2549 4053 5607 6928 8356
1383 2636 4140 5666 6959 8608

DAY - DEAR SERIES Dr No:197
1st Prize Rs.100000/- 754414
2nd Prize Rs.7000/- 01935
3rd Prize Rs.3500/-
00509 38259 39574 57046 58518
65044 71514 76220 89526 98836
4th Prize Rs.200/-
1089 1394 1768 2127 3198 3549 4049
4609 5179 6227
5th Prize Rs.100/-
0041 2053 2556 4697 5496 6153 6590
6961 7538 9901
6th Prize Rs.50/-
0170 1158 2444 4201 5785 7145 8782
0186 1304 2534 4384 6049 7208 8943
0202 1307 2605 4390 6079 7254 9061
0251 1415 2617 4708 6100 7493 9119
0265 1435 2669 4927 6236 7518 9150
0320 1793 2828 4942 6370 7619 9229
0369 1854 2946 5017 6441 7704 9338
0415 1870 3291 5028 6464 7760 9740
0470 1879 3475 5127 6491 7803 9859
0680 1998 3651 5315 6599 8087 9882
0954 2085 3915 5485 6648 8152
0959 2135 3967 5520 6787 8272
0962 2288 3974 5710 6969 8276
0979 2322 4156 5747 7055 8559
0980 2348 4163 5778 7141 8699

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:29/07/23

DAY - THANGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 196943
2nd Prize Rs.7000/- 28105
3rd Prize Rs.3500/-
23615 36238 36861 41508 46251
53616 61395 66143 71808 90366
4th Prize Rs.200/-
0220 2328 3912 5656 7417 7640 9011
9233 9627 9990
5th Prize Rs.100/-
1168 1731 1748 2758 3462 4078 5598
6971 8002 8312
6th Prize Rs.50/-
0005 2600 4348 5431 6632 8140 9314
0239 2769 4393 5458 6761 8145 9354
0240 3003 4505 5638 6859 8258 9374
0407 3024 4538 5646 7055 8381 9431
0463 3081 4629 5714 7101 8383 9517
0590 3126 4705 5755 7123 8456 9597
0644 3240 4876 5769 7237 8659 9836
0763 3443 4910 5790 7355 8705 9937
0899 3457 4912 5920 7510 8714 9961
1757 3502 5006 5960 7514 8990 9988
2014 3521 5139 6158 7517 9020
2022 3848 5157 6339 7525 9042
2211 3982 5261 6519 7743 9136
2229 4021 5389 6586 8028 9266
2256 4073 5403 6603 8107 9281

DAY - VAIRAM SERIES Dr No:56
1st Prize Rs.50000/- 523876
2nd Prize Rs.7000/- 63531
3rd Prize Rs.3500/-
01514 10263 56982 64844 65141
67372 67665 79810 90809 91822
4th Prize Rs.200/-
1528 1568 2691 3054 3616 4838 5148
7478 8519 9521
5th Prize Rs.100/-
0145 0406 2928 4779 6821 6919 7767
7967 8516 9886
6th Prize Rs.50/-
0138 1961 3226 5099 6212 7525 8831
0189 2136 3271 5171 6350 7536 8983
0289 2191 3277 5339 6391 7543 9163
0753 2192 3287 5341 6434 7577 9255
1051 2318 3305 5365 6466 7621 9409
1058 2514 3324 5391 6552 7631 9706
1163 2554 3395 5423 6583 7835 9724
1205 2612 3413 5572 6700 7848 9835
1310 2780 3610 5577 6750 7876 9838
1333 2901 3630 5764 6826 7975 9887
1424 2995 3631 5813 7054 8049
1444 3088 3686 5992 7087 8070
1564 3113 3824 6029 7270 8484
1628 3127 4204 6102 7321 8489
1648 3143 4563 6206 7463 8698

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:29/07/23

DAY - NALLANERAM SERIES Dr No:197
1st Prize Rs.50000/- 365606
2nd Prize Rs.7000/- 11699
3rd Prize Rs.3500/-
00699 23975 26080 47760 57618
58298 63184 71238 83928 84656
4th Prize Rs.200/-
0600 0608 1485 1598 4124 4856 6267
7351 7946 9856
5th Prize Rs.100/-
0509 2297 4393 4590 5508 6341 7896
9653 9659 9714
6th Prize Rs.50/-
0015 1388 2856 3999 5822 7646 9500
0231 1487 2967 4021 6335 7692 9536
0330 1730 3044 4305 6439 7749 9541
0333 1895 3101 4875 6529 7872 9570
0336 1964 3113 4906 6616 8131 9627
0555 2003 3282 5039 6666 8226 9845
0558 2043 3292 5204 6706 8299 9850
0631 2111 3350 5317 6762 8632 9925
0734 2206 3483 5333 6781 8866 9944
0746 2250 3595 5460 6877 8920 9955
0885 2539 3624 5602 6899 9044
0910 2546 3664 5620 6985 9117
0914 2635 3795 5625 7000 9159
1011 2640 3823 5711 7096 9163
1340 2817 3922 5759 7400 9405

DAY - MANI SERIES Dr No:56
1st Prize Rs.50000/- 947549
2nd Prize Rs.7000/- 22118
3rd Prize Rs.3500/-
16026 37109 37866 46563 52080
52186 62811 63190 81032 88673
4th Prize Rs.200/-
0345 1748 1936 4042 6413 7450 7522
7724 7820 9758
5th Prize Rs.100/-
1602 2090 2951 4798 5201 5319 6539
7104 8783 8841
6th Prize Rs.50/-
0110 1864 3086 4205 5952 7107 8367
0469 1872 3255 4228 5979 7225 8381
0606 1883 3300 4298 5984 7243 8412
0880 1958 3457 4530 6000 7295 8847
0923 1985 3459 4685 6255 7317 8978
1081 2132 3508 4721 6316 7343 9459
1159 2281 3590 4731 6408 7455 9632
1176 2355 3651 4892 6421 7511 9766
1185 2461 3789 4940 6450 7543 9791
1198 2485 3810 5080 6548 7648 9884
1204 2515 3953 5149 6558 7827
1567 2560 3968 5162 6793 8009
1794 2584 4079 5281 6816 8113
1856 2779 4109 5507 7074 8270
1861 2963 4173 5731 7103 8306

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:29/07/23


DAY - KUMARAN SERIES Dr No:197
1st Prize Rs.50000/- 229460
2nd Prize Rs.7000/- 75702
3rd Prize Rs.3500/-
18110 29776 39502 44834 58704
64501 69409 74076 76184 80910
4th Prize Rs.200/-
0083 0769 1423 1482 2753 4690 8707
9168 9696 9706
5th Prize Rs.100/-
2956 4293 4426 4621 7356 7748 8660
8897 9347 9767
6th Prize Rs.50/-
0034 1662 3705 4930 5927 7445 8923
0106 1668 3959 5023 6024 7515 9181
0174 1676 4081 5026 6063 7664 9251
0408 1723 4124 5155 6164 7825 9472
0626 2012 4268 5277 6166 7889 9549
0675 2066 4339 5396 6252 8119 9550
0682 2136 4416 5485 6253 8191 9882
0740 2434 4466 5495 6258 8329 9900
0806 2727 4480 5518 6353 8330 9929
0919 2785 4513 5535 6361 8387 9965
1057 3008 4566 5646 6473 8537
1179 3086 4576 5699 6644 8676
1216 3309 4722 5724 6922 8688
1345 3376 4755 5801 7012 8725
1551 3488 4915 5842 7070 8883

DAY - VISHNU SERIES Dr No:197
1st Prize Rs.50000/- 536588
2nd Prize Rs.7000/- 82951
3rd Prize Rs.3500/-
07443 37718 40210 46136 50878
62157 67096 67450 78150 92639
4th Prize Rs.200/-
0268 1354 1728 2243 2329 3844 4540
5138 6712 8854
5th Prize Rs.100/-
1752 2153 2947 4277 6435 6639 7738
8433 9626 9728
6th Prize Rs.50/-
0205 1556 3326 4511 6293 7913 9553
0219 1870 3367 4534 6449 7989 9560
0347 2021 3416 4551 6523 8328 9667
0412 2287 3472 4580 6711 8772 9672
0554 2435 3615 4737 6788 8813 9701
0606 2584 3619 4750 6885 8852 9775
0785 2614 3775 4755 6891 8900 9801
0903 2629 3778 4888 6905 9154 9832
0931 2636 3809 5014 7055 9207 9867
0966 2649 3981 5067 7111 9273 9878
0984 2790 4003 5144 7197 9293
1010 2921 4028 5240 7316 9405
1068 3154 4316 5367 7613 9424
1264 3259 4401 5558 7669 9452
1424 3302 4436 5846 7898 9499

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:29/07/23

SWARNALAXMI SERIES Dr No:197
1st Prize Rs.50000/- 564205
2nd Prize Rs.7000/- 75533
3rd Prize Rs.3500/-
18641 29304 31206 42471 53142
53503 64834 75707 86445 97575
4th Prize Rs.200/-
0122 0673 0730 1922 3704 3833 4053
6239 8331 9621
5th Prize Rs.100/-
0370 0527 0920 1547 1854 2006 2783
6813 6978 9641
6th Prize Rs.50/-
0108 1729 3669 4603 5868 7244 8658
0152 1776 3890 4649 5891 7250 8801
0205 1805 3979 4664 5922 7382 8805
0265 1830 4088 4675 5969 7423 8912
0298 1840 4101 4676 5986 7542 9022
0600 2002 4115 4825 5989 7650 9390
0749 2305 4139 4900 6200 7686 9397
0871 2451 4179 5007 6274 7715 9931
1104 2561 4181 5168 6294 8053 9949
1163 2648 4289 5295 6353 8144 9995
1273 2686 4303 5332 6370 8302
1455 2922 4347 5543 6546 8359
1522 3301 4414 5624 6886 8382
1544 3411 4443 5654 6962 8488
1576 3528 4466 5675 7204 8602

DAY - LION SERIES Dr No:56
1st Prize Rs.50000/- 728709
2nd Prize Rs.7000/- 39944
3rd Prize Rs.3500/-
17731 28826 39466 41917 52736
63615 63796 74282 85541 96627
4th Prize Rs.200/-
0319 0537 1355 1546 1990 2121 4202
5326 5401 5875
5th Prize Rs.100/-
0605 1860 1999 2022 3022 4849 5465
8218 8667 9630
6th Prize Rs.50/-
0122 1691 3087 3958 5707 7178 9077
0213 1746 3121 3973 5784 7220 9279
0332 1882 3218 4056 5935 7367 9500
0520 1903 3228 4111 6023 7372 9534
0638 1971 3269 4237 6154 7761 9689
0724 2216 3370 4273 6446 7966 9697
0779 2225 3537 4292 6700 8024 9764
0788 2273 3651 4326 6763 8347 9843
0810 2319 3686 4967 6806 8395 9875
1014 2511 3702 5019 6833 8438 9931
1044 2554 3724 5040 6869 8492
1261 2690 3731 5075 6977 8548
1521 2976 3772 5188 7005 8926
1533 3050 3809 5315 7025 8973
1684 3072 3818 5527 7071 9067



## హిమాలయాల్లో 600 మిలియన్ల యేళ్ల కిందట మహాసముద్రం

### కనుగొన్న భారత్, జపాన్ పరిశోధకులు

**న్యూఢిల్లీ, జులై 29:** సంవత్సరంలో 365 రోజులూ మంచుతో కప్పబడి ఉండే హిమాలయాల్లో మహాసముద్రం ఆనవాళ్లు ఉన్నాయంటే ఆశ్చర్యం కలుగకమానదు. సుమారు 60 కోట్ల సంవత్సరాల కిందట హిమాలయాలు ఉన్న ప్రాంతం ఓ మహాసముద్రం అని భారత్, జపాన్ దేశాలకు చెందిన పరశోధకులు కనుగొన్నారు. ఈ మంచుపర్వతాల్లోని ఖనిజ లవణాల నిలువల్లో చిక్కుకుపోయిన నీటి బిందువులను విశ్లేషించటం ద్వారా వారు ఈ విషయాన్ని గుర్తించారు. బెంగళూరుకు చెందిన ఐఐఎస్సి, జపాన్‌కు చెందిన నిగటా యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్తలు ఈ పరిశోధనలో పాలుపంచుకున్నారు. హిమాలయాల్లో లభించిన కాల్షియం కార్బొనేట్, మెగ్నిషియం కార్బొనేట్‌ను విశ్లేషించగా, భూమండలంపై ఒకప్పుడు గొప్ప ఆక్సీజనీకరణ ప్రక్రియ చోటుచేసుకుందన్న విషయం వెల్లడయింది. దీనికి సంబంధించిన అధ్యయనం ప్రికేంబ్రియన్ రీసెర్చ్ పేరిట ప్రచురితమైంది. పరిశోధనకు సంబంధించి బెంగళూరు ఐఐఎస్ సి ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటన మేరకు సుమారు 600 మిలియన్ సంవత్సరాల కిందట దట్టమైన మంచు ఫలకాలతో భూమి కప్పబడి ఉండేది. ఆ సమయంలో భూమి ఒక మంచు బంతిలా కనిపించేది. ఈ క్రమంలోనే భూమండలంపై ఆక్సిజన్ పరిమాణం అధికం కావడంతో, జీవరాశి పరిణామక్రమానికి అదే నాంది పలికింది. అయితే అంతరించిపోయిన ప్రాచీన మహాసముద్రాలు, శిలాజాలను సరిగా భద్రపరచకపోవడం వంటి కారణాల వల్ల భూగోళంపై ఏర్పడిన పరిణామాల మధ్య లింకులను పూర్తిస్థాయిలో అర్థం చేసుకోలేకపోతున్నారు. ఇప్పుడు హిమాలయాల నుంచి బయటపడిన సముద్ర శిలల నుంచి కొంతమేర సమాచారం రాబట్టవచ్చని ఐఐఎస్సి పేర్కొంది. అయితే, ప్రాచీన మహాసముద్రాలకు, ఇప్పటి మహాసముద్రాలకు తేడాలు తెలుసుకోవాల్సి ఉందని ఐఐఎస్సి పిహెచ్‌డి విద్యార్థి ప్రకాశ్ చంద్ర అర్య తెలిపారు. వాటిలో లవణీయత శాతం ఎంత, అవి ఆమ్లత్వం కలిగి ఉండేవా, క్షారత్వం కలిగి ఉండేవా, ఆ నీరు ఖనిజ లవణాలతో కూడినదా, కాదా, ఆ నీటి రసాయన, ఐసోటోపిక్ కాంబినేషన్ ఏంటనేది తెలియాల్సి ఉందని వివరించారు. వీటన్నింటిపై స్పష్టత వస్తే అప్పట్లో భూవాతావరణ ఎలా ఉండేదన్న విషయంపై అవగాహన ఏర్పడుతుందన్నారు.

# చంద్రబాబు, కిరణ్‌కుమార్‌రెడ్డి తెలంగాణ ద్రోహులు

### చంద్రబాబు శిష్యుడు రేవంత్‌రెడ్డి
### కిషన్‌రెడ్డి ప్రమాణస్వీకారానికి కిరణ్‌కుమార్‌రెడ్డికి పిలిచారు
### మంత్రి హరీశ్‌రావు కీలక వ్యాఖ్యలు

**గజ్వేల్, జులై 29, ప్రభాతవార్త:** తెలంగాణ ద్రోహులైన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎంలు చంద్రబాబునాయుడు, కిరణ్‌కుమార్‌రెడ్డిలను తెలంగాణ బిజెపి, కాంగ్రెస్ పార్టీ నేతలు మోస్తున్నారని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. శనివారం గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లిలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని, వెటర్నరీ ఆసుపత్రిని మంత్రి ప్రారంభించారు. అనంతరం నూతన గ్రామపంచాయతీ భవనంలో స్థానిక సర్పంచ్ చంద్రమోహన్‌రెడ్డిని సర్పంచ్ కుర్చీలో కూర్చోబెట్టి సన్మానించారు. సమావేశంలో మాట్లాడుతూ పిల్లిని సంకలో పెట్టుకున్నట్లు తెలంగాణ ద్రోహులు అయిన చంద్రబాబు, కిరణ్‌కుమార్‌రెడ్డిలను పెట్టుకొని రెండు పార్టీలు మోస్తున్నాయని, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ప్రమాణ స్వీకారంలో ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా రావడం ఏమిటని ప్రశ్నించారు. వైఎస్‌ఆర్ హయాంలో ఉచిత కరెంటు పేరిట దొంగ కరెంటు వచ్చేదని, రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంటు సరిపోతుందని అనడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. రైతులకు సిఎం కెసిఆర్ 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తుంటే మూడు గంటలు సరిపోతుందా అని అక్కడ ఉన్న ప్రజలను అడుగగా లేదు 24 గంటల కరెంటు కావాలని ఒకేసారి అందరు అన్నారు. రేవంత్‌రెడ్డి చంద్రబాబుకు శిష్యుడని, చంద్రబాబు డైరెక్షన్‌లో రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారని విమర్శించారు. కిషన్‌రెడ్డికి కిరణ్‌కుమార్‌రెడ్డి సహకారం లేకపోతే ప్రమాణ స్వీకారానికి ఎందుకు ఆహ్వానం పలికారో బహిరంగంగా చెప్పాలన్నారు. రేవంత్‌కు చంద్రబాబు ఉపకారం, కెసిఆర్‌కు తెలంగాణ సమాజమే సహకారం చేస్తుందన్నారు. 2014లో ప్రభుత్వం ఏర్పడగానే చంద్రబాబు ప్రోద్బలంతో రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడంతో పసిగుడ్డు లాంటి ప్రభుత్వాన్ని చంపాలని చూశాడన్నారు. బిజెపి ఇక్కడ కొత్తగా ఏ హామీ ఇచ్చినా కేంద్రంలో అమలు చేయాలని, కాంగ్రెస్ ఏ హామీ ఇచ్చినా ముందుగా వారు పాలించే రాష్ట్రాల్లో అమలు చేయాలని, వారికి ఢిల్లీ అధిష్టానంగా ఉంటుందని, సిఎం కెసిఆర్ పది సంవత్సరాలలో రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేశారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

**కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి హరీశ్‌రావు**

కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ లోని ఐఓసి కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మంత్రి హరీశ్‌రావు లబ్ధిదారులకు అందించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రైతులకు శాపంగా కాంగ్రెస్ పార్టీ మారిందని, ఆయా పార్టీల తీరుపై మంత్రి హరీశ్‌రావు విరుచుకుపడ్డారు. రాష్ట్ర ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేయాలనుకున్నారని, ఇప్పుడిప్పుడే పచ్చబడుతున్న రైతుల జీవితాల్లో కరెంటు కల్లోలం రేపారన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రం అని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత సిఎం కెసిఆర్‌దే అన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజారాధాకృష్ణశర్మ, శాసనమండలి సభ్యుడు డాక్టర్ వి.యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, సిద్దిపేట సిపి ఎన్.శ్వేతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్ చంద్రమోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న మంత్రి హరీశ్‌రావు

## టిపిసిసి చీఫ్ రేవంత్‌పై మంత్రి హరీశ్‌రావు విమర్శలు అర్థరహితం

### ● మాజీ ఎమ్మెల్యే ఈరపల్లి అనిల్

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై మంత్రి హరీష్‌రావు చేసిన విమర్శలు సరైనవి కాదని మాజీ ఎమ్మెల్యే ఈరపల్లి అనిల్ మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి చంద్రబాబు తొత్తు అని, మూడు గంటల కరెంటు అంటూ హరీష్‌రావు మాట్లాడుతున్నారన్నారు. ఇప్పటికే ఈవిషయంలో రేవంత్‌రెడ్డి వివరణ ఇచ్చారన్నారు. అయినప్పటికీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. హరీష్‌రావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్ మంత్రులుగా చేసినప్పుడు మీది చంద్రబాబు పార్టీ కాదా అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తలసాని కెసిఆర్‌పై మాట్లాడిన మాటలు తెలియదా అన్నారు. హరీష్‌రావు తెలంగాణ ఉద్యమాన్ని వాడుకుని, తెలంగాణ వనరులను దోచుకున్న దుర్మార్గుడు అన్నారు. శ్రీకాంతచారి చనిపోవడానికి కారణం హరీష్‌రావు కాదా అన్నారు. భూములలో వాటలు తీసుకుంటూ రాష్ట్రాన్ని దోపిడి చేస్తున్నారన్నారు. రైతుల పేరుతో ఏ విధంగా దోచుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో 27లక్షల మోటార్ కనెక్షన్‌లు ఉన్నాయని, అందులో 20 లక్షలు మాత్రమే పనిచేస్తున్నాయన్నారు. క్షేత్రస్థాయిలో 12 గంటల కరెంటు కూడా ఇవ్వడం లేదన్నారు. 10వేల 800 మిలియన్ యూనిట్ల ఖర్చు అవుతుందన్నారు. 8.30పైసలు ఒక్క యూనిట్‌కు ఖర్చు అవుతుందని, రూ.16వేల కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని చెబుతున్నారని, కానీ అవుతుంది 10వేల కోట్లుఅన్నారు. రూ.6వేల కోట్లు దోచుకుంటున్నారన్నారు. ఈ విషయంలో మంత్రి హరీష్‌రావు బహిరంగ చర్చకు రావాలన్నారు. లేకపోతే మంత్రి క్షమాపణలు చెప్పాలన్నారు. ప్రజలే మిమ్మల్ని శిక్షిస్తారన్నారు. కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావు ఫాంహౌజ్‌లలో ఎన్ని కనెక్షన్‌లు ఉన్నాయన్నారు. డిస్కంల రేటింగ్ 43 చివరలో ఉందన్నారు. రైతులకు మంత్రి హరీష్‌రావు సమాధానం చెప్పాలన్నారు.

## సిఎం కెసిఆర్‌ను కలిసిన హాస్యనటుడు బ్రహ్మానందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 29:** ప్రముఖ సినీనటుడు బ్రహ్మానందం ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిశారు. శనివారం సాయంత్రం కుటుంబసమేతంగా ప్రగతిభవన్‌కు వచ్చిన బ్రహ్మానందం హైదరాబాద్‌లో త్వరలో జరగనున్న తన రెండో కుమారుడు సిద్దార్థ్ వివాహానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ మేరకు కెసిఆర్‌కు వివాహ ఆహ్వానపత్రికను అందజేశారు. అనంతరం తన స్వహస్తాలతో వేసిన శ్రీవెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని కెసిఆర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కాసేపు బ్రహ్మానందంతో మాట్లాడిన కెసిఆర్... కాబోయే వధూవరుల వివరాలతోపాటు సినిమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బ్రహ్మానందం దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే నెలలో సిద్దార్థ్ వివాహం ఐశ్వర్యతో జరగనుంది.



శనివారం సాయంత్రం కుటుంబసమేతంగా ప్రగతిభవన్‌కు వచ్చిన హాస్యనటుడు బ్రహ్మానందం తన రెండో కుమారుడి పెళ్లికి సిఎం కెసిఆర్‌ను ఆహ్వానిస్తూ పెళ్లి శుభలేఖ అందజేస్తున్న దృశ్యం

### శేజల్ పార్లమెంటు ముందు బైఠాయిస్తే..

## స్మితాసబర్వాల్, సునీతాలక్ష్మారెడ్డి ఎందుకు స్పందించరు?

### బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు ట్వీట్

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** అధికార పార్టీ ఎమ్మెల్యే లైంగిక వేధింపుల వల్ల పార్లమెంటు ముందు శేజల్ నిరసన తెలుపుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు విమర్శించారు. ఈమేరకు ఆయన ట్వీట్ చేశారు. న్యాయం కోసం శేజల్ పార్లమెంటు ముందు బైఠాయించిందన్నారు. మహిళల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకు ఇంత వివక్ష అంటూ ప్రశ్నించారు. పక్క రాష్ట్రం విషయాలపై స్పందించే ఐఏఎస్ అధికారి స్మితాసబర్వాల్, మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారంటూ నిలదీశారు.

## మళ్లీ పెరగనున్న ఉష్ణోగ్రతలు

### కొన్నిచోట్ల చెదురుమదురు వర్షాలు

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** తెలంగాణలో మళ్లీ పగటి పూట ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. అయితే ఇదే సమయంలో రాష్ట్రంలో అక్కడక్కడ రెండు రోజుల పాటు చెదురుమదురు వర్షాలు పడే వీలుందని తెలిపింది. శనివారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉక్కపోత సంభవించింది. రెండు రోజుల్లో పగటి ఉష్ణోగ్రతు 30 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకునే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం డైరక్టర్ డాక్టర్ నాగరత్న వెల్లడించారు. ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నప్పటికీ అక్కడక్కడ చిరు జల్లులు పడే వీలుందని తెలిపారు. కనిష్టంగా 22 నుండి 23 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే పరిస్థితులు ఉన్నాయని వివరించారు.

## బిఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు తప్పుడు ప్రచారం

### ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీవ్ర ఖండన

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ పార్టీలో తాను చేరుతున్నట్లు తప్పుడు ప్రచారాన్ని సామాజిక మాధ్యమాల్లో చేస్తున్నారని ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో కీలక పదవిలో ఉన్న ఓ నేత ఇలాంటి దుష్ప్రచారం చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో తన స్థానాన్ని తగ్గించేందుకు ఇలాంటి ప్రచారం చేయడం సరికాదన్నారు. సామాజిక మాధ్యమాలలో వస్తున్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని, తన సహచరులు, అనుచరులను అణగదొక్కేందుకు ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌లో ప్రస్తుతం జరుగుతున్న కొన్ని పరిణామాలతో అసంతృప్తిగా ఉండొచ్చు, కానీ పార్టీ అంతర్గత విషయాలపై మీడియాతో పాటు ఇతర వాటిలలో మాట్లానని అన్నారు. తనకు ఎలాంటి వ్యాపారాలు, ఒప్పందాలు, భూ లావాదేవీలు లేవని ఉత్తమ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## బైక్, కారు ఢీకొని ఇద్దరు దుర్మరణం

**పెద్దశంకరంపేట, జులై 29, ప్రభాతవార్త:** సంగారెడ్డి-అకోలా జాతీయ రహదారిపై పెద్దశంకరంపేట మండల పరిధిలోని కమలాపూర్ శివారులో ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం, కారు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా నిజాంపేటకు చెందిన చింతకుంట తుకారాం (36), బాయికాడి ఆగమయ్య (56) వీరద్దరూ నిజాంపేట నుండి పని నిమిత్తం పెద్దశంకరంపేటకు వస్తున్నారు. ఈ క్రమం లో జాతీయ రహదారిపై పెద్దశంకరంపేట నుండి పిట్లంవైపు వెళ్తున్న కారును కమలాపూర్ శివారులో బైక్ ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న అల్లాదుర్గం సీఐ జార్జ్, పెద్దశంకరంపేట ఎఎస్‌ఐ సునీత పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మండల కేంద్రమైన నిజాంపేటకు చెందిన చింతకుంట తుకా రాం వ్యవసాయం చేస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. అతనికి భార్య కవిత, కుమారుడు నరేష్ (12), కుమార్తె హారిక (10)లు ఉన్నారు. అదే గ్రామానికి చెందిన బాయికాడి ఆగమయ్య వ్యవసాయ కూలీ పనులు చేస్తూ జీవనం కొన సాగిస్తున్నారు. అతనికి భార్య సాయవ్వతోపాటు ఒక కొడుకు, కుమార్తె ఉన్నా రు. కారు డ్రైవర్ పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



ప్రమాదంలో ధ్వంసమైన కారు

## తక్షణమే గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలి

### ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బలమూరి వెంకట్



శనివారం గాంధీభవన్‌లో మాట్లాడుతున్న ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బలమూరు వెంకట్

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** గురుకుల పరీక్షలు, గ్రూప్ 2 పరీక్షలు ఒకేసారి నిర్వహించడం వల్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, తక్షణమే గ్రూప్ 2 పరీక్షలను వాయిదా వేయాలని ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బలమూరు వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గాంధీభవన్‌లో మాట్లాడారు. ఆగస్టు 5వ తేదీలోగా పరీక్షలను వాయిదావేయాలని, లేఖపోతే శాంతియుతంగా లేఖలు రాయనున్నట్లు తెలిపారు. ఉద్యోగాల భర్తీ చేస్తున్నమని చెబుతూ నిరుద్యోగులను ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుందన్నారు. గురుకుల నోటిఫికేషన్‌కు 2.60లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. పిజిటి, టిజిజి, జెఎల్, డిఎల్ పరీక్షలు ఉన్నాయయన్నారు.

పిజిటి, టిజిటిలకు మూడు పరీక్షలు ఉంటాయని, ఒకే సెంటర్‌లో ఉండేదన్నారు. కానీ మూడు పరీక్షలకు వేరువేరు సెంటర్‌లు ఇచ్చారన్నారు. గురుకుల నోటిఫికేషన్‌కు సంబంధించి పరీక్ష రాయడానికి అనుకూలంగా ఉండే విధంగా చూడాలన్నారు. ఒకే సెంటర్‌లో మూడు పరీక్షలు ఉండేలా చూడాలని, లేకపోతే పరీక్ష, పరీక్షకు మద్య సమయం ఇవ్వాలన్నారు. గురుకుల పరీక్షలు 21-23కి గ్రూప్‌కి 2 ఒకేసారి పెట్టడం వల్ల ఇబ్బందులు ఉంటాయన్నారు. తక్షణమే గ్రూప్ 2 వాయిదా వేయాలని కోరుతున్నామన్నారు.

### జిహెచ్‌ఎంసి ఎన్నికలప్పుడు రూ.10వేలు ఇచ్చారు?

## ఇప్పుడు ఎందుకు ఇవ్వడం లేదు?

### టిపిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసి ఎన్నికల ముందు వర్షాలు కురిసినప్పుడు రూ.10వేల ఇచ్చారని, ఇప్పుడు ఎందుకు ఇవ్వడం లేదని టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్‌రెడ్డి ప్రశ్నించారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావులు కలిసి రేవంత్‌రెడ్డిని తెలంగాణ ప్రజలలో తప్పుదోవ పట్టించే విధంగా చేస్తున్నారన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కెసిఆర్ పనిచేసిన వారిలో ఎంత మంది మంత్రులు ఉన్నారని ప్రశ్నించారు. టిడిపి నుంచి వచ్చిన మంత్రులు అయినా వరు ఉన్నారన్నారు. రేవంత్‌రెడ్డి ఇండిపెండెంట్‌గా ఎమ్మెల్సీగా గెలిచి టిడిపిలో చేరారని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ప్రతిపక్షంలో కూడా కాంగ్రెస్‌లోచేరాన్నారు. ఎమ్మెల్యే కాకముందు కాంగ్రెస్ హరీష్‌రావును మంత్రి చేసిందన్నారు.

## తెలంగాణ డిస్కంలకు రూ.2,200 కోట్లు విడుదల

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** నష్టాల కింద తెలంగాణ సర్కార్ డిస్కంలకు 2,200 కోట్ల రూపాయలను తెలంగాణ సర్కార్ విడుదల చేసింది. ఈ మేరకు ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్‌శర్మ దీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేశారు.

ఉదయ్ ఒప్పందంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్ పంపిణీ సంస్థల మధ్య కుదిరిన త్రైపాక్షిక ఒప్పందం మేరకు 2016-17 ఆర్థిక సంవత్సరం నుండి 2019-20 ఆర్థిక సంవత్సరం వరకూ నాలుగేళ్ల కాలానికి వచ్చిన నష్టాలకు గాను ఈ నిధులను విడుదల చేసింది. ఈ నాలుగేళ్లలో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థకు 8,147 కోట్ల రూపాయలు, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థకు 2,996 కోట్ల రూపాయలు, మొత్తంగా 11,143 కోట్ల రూపాయలు చొప్పున నష్టాలు వచ్చాయి. త్రైపాక్షిక ఒప్పందం మేరకు మొత్తం నష్టాల్లో 50 శాతం మేర 5,571.50 కోట్ల రూపాయలను తెలంగాణ ప్రభుత్వం సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. ఈ మొత్తాన్ని 2023-24 ఆర్థిక సంవత్సరంలో సర్దుబాటు చేసేందుకు అంగీకరించిన రాష్ట్ర ప్రభుత్వం ఇందులో భాగంగా తొలివిడగా 2,200 కోట్ల రూపాయలను విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది.

**విద్యుత్ సంస్థలకు రూ.21 కోట్లు నష్టం**

అతి భారీ వర్షాలు, వరదలకు తెలంగాణలో అపార నష్టం వాటిల్లింది. ఇందులో భాగంగా విద్యుత్ పంపిణీ సంస్థలకు దాదాపు 21 కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లింది. వరదలతో నీట మునిగిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా వ్యవస్థకు తీవ్ర నష్టం కలిగింది. విద్యుత్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో 2,770 స్తంభాలు, 34 ట్రాన్స్‌ఫర్మర్లు, 2 సబ్ స్టేషన్లు నీట మునిగాయి. ఇందువల్ల దాదాపు కోటి రూపాయలకు పైగా నష్టం వాటిల్లింది. అలాగే హైదరాబాద్ పరిధిలో 605 స్తంభాలు, మరో 7 విద్యుత్ ట్రాన్స్‌ఫర్మర్లు దెబ్బతినగా వాటిని పునరుద్ధరించారు.

## నేడు సిఎం కెసిఆర్‌తో ఆర్టీసి ఉద్యోగుల భేటీ

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** ఆర్టీసీ ఉద్యోగులకు వేతనాలు పెరిగే అవకాశం కన్పిస్తోంది. ఎప్పటి నుండో వేతన సవరణ, ఇతర అలవెన్స్‌ల విషయమై ఉద్యోగుల డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ ఉద్యోగుల జీతాలు పెంచే ఆలోచనలో ప్రభుత్వం ఉండటంతోనే వారితో భేటీకి సీఎం సుముఖత కనపరిచినట్లు సమాచారం. ఇందులో భాగంగానే వారితో సమావేశమై సమస్యలపై చర్చించి వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోనున్నారు. ఇందుకు అనుగుణంగానే ఈ నెల 30వ తేదీన ఆర్టీసీ ఉద్యోగులు ముఖ్యమంత్రిని కలవనున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే సీఎం వారికి సమయాన్ని కేటాయించారు.

## ఎంపి ఆర్.కృష్ణయ్యతో మాణిక్‌రావు ఠాక్రే భేటీ

### బిసి జనగణనపై చర్చ

### ఒబిసిలకు కాంగ్రెస్ అండగా ఉంటుంది

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** వైసిపి రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఇంటికి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే వెళ్లారు. శనివారం విద్యానగర్‌లోని కృష్ణయ్య ఇంటికి మాజీ ఎంపి .వి.హనుమంతరావుతో కలిసి దీంతో ఇరువురు నేతల భేటిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చలు కొనసాగుతున్నాయి. బిసి జగణగణనకు రాహుల్‌గాంధీ డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ఆర్.కృష్ణయ్య, ఠాక్రే భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. ఈసందర్భంగా మాణిక్‌రావు ఠాక్రే మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఓబిసిలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉండటుందన్నారు. ఓబిసిలకు న్యాం చేయాలని రాహుల్‌గాంధీ కోరుతూ వచ్చారని ఈ విషయంలో ఆర్.కృష్ణయ్యతో మాట్లాడేందుకు వచ్చామన్నారు. ఒబిసిల సమస్యలు, బడ్జెట్, అసెంబ్లీ, పార్లమెంట్‌లో సీట్లు వంటిఅంశాలపై కాంగ్రెస్ సానుకూలంగా ఉంటుందన్నారు. ఆర్.కృష్ణయ్య డిమాండ్స్..కాంగ్రెస్ నినాదం వేరు కాదన్న ఆయన రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

**పిజి కోర్సులు చవిదే విద్యార్థులు పూర్తిఫీజులు చెల్లించాలి**

ఇంజనీరింగ్, మెడిసిన్, పిజీ కోర్సులు చదివే బిసి విద్యార్థులకు మొత్తం ఫీజుల రియంబర్స్‌మెంట్ స్కీంను పునరుద్దరించి గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న 5వేల కోట్లు ఫీజుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం విద్యానగర్‌లోని బిసిభవన్‌లో బిసివిద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ ఆద్వర్యంలో నిరసన దీక్ష నిర్వహించారు. దీనికి కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.

**వీరశైవ లింగాయత్‌లను ఓబిసిల్లో చేర్చాలని ఆగస్టు 2న చలోఢిల్లీ**

వీరశైవ లింగాయత్‌లను కేంద్రం ఓబిసిల్లో చేర్చాలని ఆగస్టు 2న నిర్వహిస్తున్న ఛలోఢిల్లీ, జంతర్‌మంతర్ ధర్నాను విజయవంతం చేయాలని కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం కాచిగూడలో వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం గౌరవ అధ్యక్షులు పటోళ్ల సంగమేశ్వర్, రాష్ట్ర అధ్యక్షులు వెన్న ఈశ్వరప్పల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చలోఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, లింగాయత్ లింగబలిజ సంఘం ప్రధాన కార్యదర్శి శెట్టి శివకుమార్, నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ తదతరులు పాల్గొన్నారు.




ఎంపి ఆర్.కృష్ణయ్యతో కలిసి శనివారం మీడియాతో మాట్లాడుతున్న టిపిసిసి వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావుఠాక్రే

### సిఎం కెసిఆర్ మార్గనిర్దేశంలో..

## వెలుగులు జిమ్ముతున్న తెలంగాణ విద్యుత్

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు సీఎం కేసీఆర్ దార్శనికతతో విద్యుత్ ఉత్పత్తిలో స్వయం సంవృద్ధి సాధించేందుకు అమలు చేస్తున్న ప్రణాళికలు సత్‌ఫలితాలను ఇస్తున్నాయి. ఈ మేరకు తెలంగాణ సర్కార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. విద్యుత్ కోతలను అధిగమించి అనిన రంగాలకు నిరంతర, నాణ్యమైన కరెంట్ సరఫరా చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించింది. 2014లో 7778 నుండి 2023 నాటికి 18567 మెగావాట్లకు విద్యుత్ ఉత్పాదక సామర్థ్యం పెంచింది. 9 ఏళ్లలో 97,321 కోట్ల రూపాయలతో ఉత్పత్తినసరఫరా వ్యవస్థలను బలోపేతం చేసింది. గృహ, ఉపాధి, వ్యవసాయ రంగాల్లోని 72.41 లక్షల మంది వినియోగదారులకు 50 వేల కోట్ల రూపాయలకు పైగా విద్యుత్ సబ్సిడీని ఇచ్చింది. అలాగే 27,48,598 వ్యవసాయ కనెక్షన్లకు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తోంది.

నెలకు 50 యూనిట్లు వాడే 35,61,809 మంది గృహ లబ్దిదారులు, 101 యూనిట్ల లోపు 25,433 ఎస్సీలు, 2,95,114 మంది ఎస్టీల విద్యుత్ చార్జీలను ప్రభుత్వమే భరిస్తోంది. అలగే నెలకు 250 యూనిట్ల లోపు 6,494 పౌల్ట్రీలు, 32,654 సెలూన్‌లు, 65,806 లాండ్రీలు, 56 దోబీ ఘాట్లకు విద్యుత్ సబ్సిడీ ప్రయోజనాన్ని పొందుతున్నారు. వీరితో పాటు, 5,011 పవర్ లూమ్స్, 39 స్పిన్నింగ్ మిల్లులకు సబ్సిడీపై కరెంటు సరఫరా చేస్తోందని ఆ ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.



గత కొన్ని రోజులుగా వర్షాలు దేశాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. మొన్నటి వరకూ నార్త్‌లో, ఢిల్లీలో భారీ వర్షాలు రాగా, అక్కడి ప్రజలు పడరానిపాట్లు పడ్డారు. ఢిల్లీ, గుజరాత్, ఉత్తరాఖండ్‌లలో భారీవర్షాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు సౌత్‌లో వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. గత వారం రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో ప్రధానంగా తెలంగాణలో ఎప్పుడూ లేనివిధంగా భయానకవర్షాలు కకావికలం చేశాయి. పెద్దఎత్తున ఆస్తి,ప్రాణ, పశు, పంట నష్టం సంభవించింది.ప్రస్తుతంతెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వరుణుడు శాంతించినా జల దిగ్బంధంలో గ్రామాలు, కాలనీలు, ఇళ్లు కొట్టుమిట్టాడుతున్నాయి. వర్షాలు తగ్గుముఖం పట్టినా జరిగిన నష్టాల నుండి ప్రజలు ఇప్పట్లో కోలుకునే పరిస్థితి కనిపించడం లేదు. లోతట్టు ప్రాంతాలు, కాలనీలు వరద నీటిలో దిగ్బంధం అయ్యాయి.ఇళ్లలో ఇసుక,బురద మేటలు వేయడంతో ప్రజలు పడేఅవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. వివిధ ప్రాంతాల్లో కరెంటు స్తంభాలు కూలిపోయి, చెట్లు పడిపోయి విద్యుత్ కాలనీలు అంధకారంలో కొట్టుమిట్టాడుతున్నాయి. పలువురు వరద ముంపులో గల్లంతు కాగా, మరికొందరు ప్రాణాలు కోల్పోయారు. ఇళ్లు కూలిపోవడం, వంతెనలు కుంగిపోవడం,ప్రాణ, పశు నష్టం, రోడ్లు కోతకు గురికావడం తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి దయనీయంగా తయారైంది. కొన్ని రోజలుగా కురుస్తున్న అతి భారీ వర్షాలకు సుమారు 25మందివరకూ ప్రాణాలు కోల్పోయారు.ఇక పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు ఇలా వరద నీటిలో కొట్టుకుపోయాయి. ఇప్పుడిప్పుడే వివిధపంటలను నాటిన,నాటుతున్నఅన్నదాతలకు ఈ వర్షాలు తీవ్రఆవేదనను మిగిల్చాయి.తెలుగురాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో నదులు,వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి.అటు భద్రాచలం నుండి ఇటుపోలవరం ప్రాజెక్టు వరకూ గోదావరి మహోగ్రరూపందాల్చి ప్రవహిస్తోంది. పాపికొండల మధ్యలో వంపులు తిరుగుతూ వయ్యారంగా ప్రవహించే గోదావరి ప్రస్తుతం వరద నీటితో ఉప్పొంగుతోంది.

# గ్రామాలను ముంచుతున్న వరదలు

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలంగాణలో అతి భారీవర్షాలు, వరదలు కన్నీటిని మిగిల్చాయి. జల ప్రళయానికి ఇళ్లు, కాలనీలు,గ్రామాలు, గూడేలే కాదు, పట్టణాలు, నగరాలు కూడా పూర్తిగా జలమయంగా మారాయి. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనంతగా కురిసిన భారీ వర్షాలకు ప్రధానంగా ఒక్క ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో వరదల బీభత్సానికి 20మంది మృతి చెందారు. మొత్తంగా వరదలు, వర్షాలు కారణంగా రాష్ట్రంలో 25 మంది ప్రాణాలు కోల్పోయారు. గత ఐదు రోజులుగా కురిసిన వర్షాలు, వదరలతో భారీగా ప్రాణ నష్టంతో పాటు, ఆస్తి నష్టం, పంట నష్టం జరగింది. భారీగా ఎడతెరిపి లేని కుండపోత వర్షాలు, పొంగిపొర్లుతున్న నదులు, వాగులు, వంకలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వందలాది గ్రామాలను ముంచెత్తాయి. ముఖ్యంగా తెలంగాణలో కూలిపోతున్న ఇళ్లు, ప్రాణాలు కోల్పోయిన బాధితులు, కొట్టుకుపోయిన పశువులు, ధ్వంసమవుతున్న రహదారులు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు, మునిగిన పంట పొలాలు, ఎటు చూసినా తీరని నష్టమే. గోదావరితీర ప్రాంత జిల్లాల్లో గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఇళ్లు ఖాళీచేసి సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు. తెలంగాణలోని నిజామాబాద్, ఖమ్మం, వరంగల్, ములుగు, భూపాలపల్లి, పెద్దపల్లి, కొత్తగూడెం, ఆంధ్రప్రదేశ్‌లోని మామిడికుదురు, అయినవిల్లి, పిగన్నవరం, ముమ్మిడివరం, కె గంగవరం, ఐ పోలవరం మండలాలు, పశ్చిమ గోదావరి పుచ్చల్లంక, రాయలంక, కనకాయలంక, అయోధ్యలంక తదితర ప్రాంతాల్లో తీవ్రత అధికంగా ఉంది. అతి భారీ వర్షాల కారణంగా తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన సంఘటనల్లో 25 మంది మృత్యువాతపడ్డారు. అలాగే వందలాది పశువులు చనిపోగా,మరికొన్ని గల్లంతయ్యాయి. వర్షాకాలం ప్రారంభమైన జూన్ 1వ తేదీ నుండి ఇప్పటి వరకూ రాష్ట్ర సగటువర్షపాతం 344.6మిల్లీ మీటర్లు కాగా, 588.5 మిల్లీ మీటర్లు రికార్డయింది. రాష్ట్రంలో భారీ వర్షాలకు పలు గ్రామాలు, కాలనీలు, ఏజెన్సీ ప్రాంతాలు జలదిగ్బంధంలో కొట్టుమిట్టాడుతున్నాయి. కరీంనగర్, సిరిసిల్ల, వేములవాడ, జగిత్యాల, బోయినపల్లి తదితర ప్రాంతాల్లోని 52 గ్రామాలు వరద ముంపులో కొట్టుమిట్టాడుతున్నాయి. వివిధ ప్రాజెక్టులు, కాల్వలు, చెరువులు వంటి నీటి వనరులకు గండ్లు పడడంతో ఇళ్లలోకి సైతం వరద నీరు చేరి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డాబాలు, చెట్లపై తలదాచుకుంటున్నారు. వరదలకు సర్వస్వం కోల్పోయి కట్టుబట్టలతో తిండి, తిప్పలు లేకుండా బాధితులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా



ఉన్నాయి. ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నారు. పలువురు వరదనీటిలో గల్లంతు కాగా అక్కడక్కడా మృత దేహాలు లభ్యమవుతున్నాయి. పశువులు సైతం వరదనీటిలో కొట్టుకుపోయాయి. రాష్ట్రంలోని ములుగు జిల్లా ఏటూరు నాగారం, కొండయి జలదిగ్బంధంలో ఉంది.కొండయి గ్రామాన్ని జంపన్న వాగు ప్రవాహం ముంచెత్తడంతో వరదల్లో పలువురు చిక్కుకున్నారు. ప్రాణాలు కాపాడుకునేందుకు భవనాలు, ఇళ్లపైకి ఎక్కి బాధితులు తమను ఆదుకునేవారి కోసం ఎదురు చూస్తున్నారు. రాత్రంతా భవనాలు, ఇళ్లు,చెట్లమీదే జాగారం చేశారు. జంపన్న వాగు వారద ఉధృతికి 8 మంది గల్లంతయ్యారు. గల్లంతైన వారిలో 5 గురు మృతదేహాలు లభ్యమయ్యాయి. మరో ముగ్గురి ఆచూకీ కోసం గ్రామస్తులు గాలిస్తున్నారు.

గ్రామానికి వెళ్లే మార్గాలన్నీ మూసుకుపోవడంతో అధికారులు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. కనీసం బోట్లులో కూడా వెళ్లలేక రాత్రినుండి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు శ్రమిస్తున్నాయి. భద్రాచలంప్రాంతంలో వరదల్లో మరికొందరు చిక్కుకున్నారు. హెలికాప్టర్ల ద్వారా రెస్క్యూటీమ్ బాధితులకు ఆహారం, మంచినీరును పంపిణీ చేస్తున్నారు.వరంగల్ 29వ డివిజన్ రామన్నపేట్‌లో మృతదేహం లభ్యమైంది.వరంగల్ జిల్లా రంగం పేట్‌లో వరద నీటిలో పలువురు చిక్కుకున్నారు. పడవ సహాయంతో ఎన్టీఆర్ఎఫ్ సిబ్బంది బాధితులను బయటకు తీసుకువస్తున్నారు.అలాగే జల దిగ్బంధంలోనే భూపాలపల్లి జిల్లా మొరంచపల్లి కొట్టుమిట్లాడుతోంది. ఇళ్లన్నీ మునిగిపోవడంతో సామాగ్రి మొత్తం పనికిరాకుండా పోయాయి. వరద నీటిలోదాదాపు 100కు పైగా పశువులుమృతిచెందాయి. పలు ఇళ్లలో ఇసుక, బురద మేటలు వేశాయి. హైదరాబాద్ హిమాయత్‌నగర్ స్ట్రీట్ నెంబర్ 14లో వరద నీరు భారీగా చేరింది. హన్మకొండ జిల్లా పరకాల చలివాగుకు వరద ఉధృతికి వంతెన కొట్టుకుపోవడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఆత్మకూరు మండలంలో కటాక్షపూర్ చెరువు వరద పోటెత్తడంతో ములుగువైపు రాకపోకలు బంద్ అయ్యాయి. భూపాపల్లి జిల్లా పలిమెల మండలం లెంకలగడ్డ వాగు ఉధృతికి మహదేవపూర్-పలిమెలమండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు మున్నేరు వాగుతో రహదారి కోతకు గురైంది. ఫలితంగా మహబూబాబాద్, నర్సంపేట్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.వట్టివాగు ఉధృతికి కేసముద్రం, గూడూరు మధ్య,బయ్యారం, మొట్లతిమ్మాపురం మధ్య,పాకాల వాగు ఉధృతికి గూడూరు, నెక్కొండ మధ్య,పాకాల వాగు ఉధృతికి రాంపురం,మద్దివంచ మధ్య రాకపోకలు ఆగిపోయాయి. మరోపక్క తొర్రూరు మండలం అమ్మాపురం వద్ద కల్వర్టు తెగిపోవడంతో తొర్రూరు, నల్సంపేట్ మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి. జగిత్యాల జిల్లా అనంతరం వద్ద వరద ఉధృతికి వంతెన కొట్టుకుపోయింది. వట్టివాగు, చిర్రకుంట తెంపెల్లి ఇంకా మరికొన్ని గ్రామాలమధ్య రాకపోకలు కట్ అయ్యాయి. మున్నేరు వాగు ఉధృతికి నల్లగొండ వద్ద హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్లే వాహనాలు దారి మళ్లిస్తున్నారు. నార్కట్‌పల్లి వద్ద జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో వాటిని దారి మళ్లించారు. ఖమ్మం జిల్లా జలగంనగర్ వద్ద మున్నేరులో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఖమ్మంజిల్లాలో దాదాపు 4వేల మంది బాధితులను, కొత్తగూడెం జిల్లాలో 3,500మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. కాగా ఎడతెరిపిలేని వర్షాలు రైతన్నలను అతలాకుతలంచేశాయి. ఈ వర్షాలకు దాదాపు 7.50 లక్షల ఎకరాల్లోని వరి,పత్తి,మిర్చి, సోయాబీన్,కంది, కూరగాయల తోటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.ఇందులో4లక్షల ఎకరాల్లో పత్తి, 1.50లక్షల ఎకరాల్లో వరి,25 వేల ఎకరాల్లో కంది, 15 వేల ఎకరాల్లో మొక్కజొన్న, 15 వేల ఎకరాల్లో వేరుశనగ, 5 వేల ఎకరాల్లో పెసర, 15 వేలఎకరాలలో కూరగాయల తోటలు వరద ముంపునకు గురయ్యాయి. దెబ్బతిన్న వరిపంటలో 72 వేలఎకరాలు నాట్లు వేసినవి ఉన్నాయి.వరదలకు అధిక శాతం పైరు కొట్టుకుపోగా, మిగిలిన చోట్ల ఇసుక,బురద మేటలువేశాయి.వరద ముంపునకు గురయిన పంటనష్టం సుమారు 610 కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. ప్రధానంగా ప్రాజెక్టులు, చెరువులు, నదీ పరివాహక ప్రాంతాలు తదితర చోటన పంట చేలు నీట మునిగాయి. కాగా ప్రధానమంత్రి పంటల బీమా పథకాన్ని తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడంతో పంట నష్టాలకు సంబంధించి పరిహారం వచ్చే అవకాశాలు లేకుండా పోయాయి. ఇటీవలే విత్తిన, మొలక దశలో ఉన్న వివిధ రకాల పంటలు నీటిలో నానుతున్నాయి. వరదల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం 4 లక్షల రూపాయలు పరిహారంగా ప్రకటించింది. ●

రాష్ట్రం

రాజస్థాన్

# 'రెడ్ డైరీ' రహస్యం?

**ఎ.వి.వి ప్రసాద్**

ఎన్నికలొస్తున్నాయంటే ఎన్నెన్నో సంచలనాలు కూడా సంభవిస్తుంటాయి. రాజస్థాన్‌లో ఇప్పుడు అటువంటి వాతావరణమే కనిపిస్తోంది. రాజకీయం కొత్త రంగులద్దుకొంటోంది. అసలే రాజేష్ పైలట్‌తో 'నువ్వా నేనా' అనుకొనే పరిస్థితిలో ఉన్న ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ఇప్పుడు మరికొందరు సొంత పార్టీ ఎమ్మెల్యేల నుండే సవాళ్లను ఎదుర్కొంటున్నారు. అటువంటి వారిలో ఒకరు రాజేంద్రసింగ్ గుడా. వారం రోజుల క్రితం ఆయన ముఖ్యమంత్రిపై కొత్త ఆరోపణలు చేయడంతో అవి శాసనసభలో తీవ్ర గందరగోళ వాతావరణాన్ని సృష్టించాయి. ఒక దశలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు తన్నుకొన్నారు, చొక్కాలు చించుకొన్నారు. చివరికి మార్షల్స్ చేత బయటకు గెంటివేయించుకొన్నారు. గత సోమవారం (24,జులై) రాజస్థాన్ అసెంబ్లీలో రగిలిన రచ్చను చూస్తే అది అసెంబ్లీనా, లేక మేకల సంతా అనిపిస్తుంది. రాజేంద్ర సింగ్ గుడా తనతో తెచ్చిన ఓ 'ఎర్ర డైరీ'ని సభలో ప్రదర్శిస్తూ 'గెహ్లాట్ జాతకం ఈ డైరీలో ఉంది. ఆయన చేసిన అక్రమాలకు ఈ డైరీయే సాక్ష్యం. దీనిలో ఉన్నవి చదివితే గెహ్లాట్ ఎలాంటి వాడో మీకే తెలుస్తుంది. ఆయన జైలుకి వెళ్లక తప్పదు' అంటూ పూనకం వచ్చిన వాడిలా ఊగిపోయాడు. ఈ డైరీలో ఏంఉందో అందరికి చెప్పేస్తానన్నాడు. ఆయన అలా అనేసరికి ఆ 'రెడ్ డైరీ' రాష్ట్ర వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. జాతీయ ఛానళ్లన్నీ బ్రేకింగ్‌లు వేసేసరికి రాజస్థాన్‌లో ఏదో జరిగిపోతోంది, ఆ డైరీలో కొంపలు ముంచే విషయాలేవో ఉన్నాయనే అంతా అనుకున్నారు. గుడా అలా అనగానే మిగిలిన కాంగ్రెస్ సభ్యులంతా ఒక్క ఉరుటున అతడి దగ్గరకు వచ్చి డైరీని లాక్కోవడానికి ప్రయత్నించారు. అది ఎవరికి అందకుండా గుడా దాచేయడం, ఎలాగైనా దాన్ని లాక్కోవాలని మిగిలిన వారు ప్రయత్నించడం, ఈ గలభా చాలాసేపే కొనసాగింది. ఈలోగా స్పీకర్ గుడాను బయటకు పంపివేయమని మార్షల్స్‌ను ఆదేశించడంతో అసెంబ్లీలో సద్దుమణిగింది కానీ, వెలుపల గందరగోళం కొనసాగింది. గుడా బయటకు వెళ్లగానే మీడియా వారిని పిలిచి జరిగిందంతా చెప్పడం, మళ్లీ ఆ రెడ్ డైరీని చూపడంతో అది కూడా దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. గుడా నోరు నొక్కేయడానికి గెహ్లాట్ అనుచరవర్గం చాలా ప్రయత్నించింది కానీ అతడు మరింతగా రెచ్చిపోయాడు. వారం రోజులుగా రోజుకో సంచలన ప్రకటనతో గుడా అందరిని ఆకర్షిస్తూనే ఉన్నాడు. అయితే ఆ రెడ్‌డైరీలో ఏముందనే విషయం మాత్రం వివరించకుండా అందరినీ ఊరిస్తున్నాడు. నిజానికి ఆ డైరీ అతడు రాసింది కాదు. గెహ్లాట్ రాసుకున్నదీ కాదు. ఆర్టీడిసి చైర్మన్‌గా ఉన్న ధర్మేంద్రరాథోడ్ అనే నాయకుడు రాశాడు. అతడు గెహ్లాట్‌కు అత్యంత సన్నిహితుడు.



రాజేంద్రసింగ్ గుడా

ముఖ్యమంత్రిగా గెహ్లాట్ ఏం చేసేవారో,ఎలా వ్యవహరించేవారో అన్నీఅతడికి బాగాతెలుసు. అంతలా తెలిసి ఉండడంతో, గెహ్లాట్‌కు చెందిన అనేక విషయాలు అతడు దానిలో రాసుకున్నాడు. మూడు సంవత్సరాల క్రితం 2020జులైలో ఇడి అధికారులు ధర్మేంద్ర నివాసాన్ని సోదా చేసినప్పుడు ఆ రెడ్‌డైరీ బయట పడింది. ఆ సమయానికి అక్కడే ఉన్న గుడా ఆ డైరీలోని కొన్ని పేజీలను సెల్‌ఫోన్ కెమెరాతో ఫొటో తీశాడో, లేక ఆ డైరీ పేజీలను చించి తెచ్చాడోగాని సరిగ్గా అలాంటి డైరీనే ఇప్పుడు ప్రదర్శిస్తున్నాడు. ఆ డైరీని తాను ఎవరికీ తెలియకుండా ధర్మేంద్ర ఇంటి నుంచి తెచ్చాననీ, దానిలోని పేజీలను చదువుతుంటే గెహ్లాట్ నిజస్వరూపం అర్థమయిందనీ చెబుతున్నాడు. గుడా వద్ద ఉన్న డైరీ ఒరిజినలా, డూప్లికేటా అనే సందేహం కూడా కాంగ్రెస్ వారిలో ఉంది. అది ఒరిజినల్ అయితే ఇంకా ప్రమాదం. డూప్లికేట్ అయితే ఒరిజినల్ ఎక్కడ ఉందో కనిపెట్టవలసిన అవసరం వారికి ఉంది.ఈ మొత్తం వ్యవహారంలో మరికొందరు పేర్లు కూడా బయటికి వస్తున్నాయి. మాజీ డిప్యూటీ సిఎం అయిన సచిన్ పైలట్ గెహ్లాట్‌తో విభేదించి సొంత అజెండా ప్రకటించినప్పటి నుంచి గెహ్లాట్‌కు ఆయన పక్కలో బల్లెంలా మారాడు. ఆ సందర్భంగా తలెత్తిన సంక్షోభంలో తనను తాను రక్షించుకోవడానికి గెహ్లాట్ కొందరు బిజెపి ఎమ్మెల్యేలకు పెద్ద మొత్తంలో డబ్బు ముట్టచెప్పారనీ,ఆ వివరాలన్నీ అందులో ఉన్నాయనీ విశ్వసనీయ సమాచారం మేరకు తెలుస్తోంది. గెహ్లాట్‌తో పాటు ఆయన కుమారుడు వైభవ్ గెహ్లాట్ పేరు కూడా ఆ రెడ్‌డైరీలో ఉన్నదట. వైభవ్ స్వయంగా వెళ్లి డబ్బు ఆ ఎమ్మెల్యేలకు ఇచ్చివచ్చాడనీ, ఆ వివరాలన్నీ దానిలో ఉన్నాయనీ తెలుస్తోంది. అవే నిజమైతే ఆ వివరాలు బయటపడితే గెహ్లాట్ పెద్ద ప్రమాదంలోనే చిక్కుకొంటారు. పదవి పోవడంతో పాటు, చట్టపరమైన శిక్షను కూడా ఎదుర్కోనవలసి వస్తుంది. అందుకే ఆయన కంగారు.ఆ డైరీ ప్రజల్లోకి వెళ్లకుండా చేయడానికి ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్నీ చేస్తున్నారు. దీనిని అవకాశంగా తీసుకోవాలని బిజెపి కూడా గట్టి వ్యూహమే పన్నుతోంది. రెడ్ డైరీ అంశాన్ని వాడుకొని ఎన్నికల ప్రచారంలో గెహ్లాట్ ప్రతిష్టను దెబ్బతీయాలన్నది బిజెపి వ్యూహం. రాష్ట్రంలో మహిళలపై లైంగికదాడులు పెరగడానికి కారణాలు కూడా ఆ డైరీలో ఉన్నాయని కూడా గుడా అంటున్నాడు. ప్రభుత్వ రహస్యాలు అనేకం ఆ డైరీ ద్వారా తనకు తెలిసాయనీ, వాటిని ఏదో ఒకరోజు బయటపెడతాననీ గుడా బెదరిస్తుండడంతో కాంగ్రెస్ నేతలు దిక్కుతోచని స్థితిలో కనిపిస్తున్నారు. కొన్ని నెలల్లో ఎన్నికలు సమీపిస్తుండగా రేగిన ఈ వివాదం ఎటు తిరిగి ఎటు వెళ్తుందోనని అంతా ఆసక్తిగా పరిశీలిస్తున్నారు. ఏదిఏమైనా ఈ ఉదంతం గెహ్లాట్‌ను మరింత సంక్షోభంలోకి నెట్టి వేసిందనే చెప్పాలి. దీని నుంచి బయటపడేందుకు ఆయన ఎటువంటి వ్యూహం అనుసరిస్తారో చూడాలి. ●

దేశం

నైగర్

# మళ్లీ సైనిక కుట్ర

**గన్ని మోహన్**

సైనిక కుట్రలతో కునారిల్లుతున్న నైగర్‌లోని ప్రజాస్వామ్యం మరోసారి అదే కుట్రలకు బలైపోయింది. మహ్మద్ బజౌమ్ సారధ్యంలో రెండేళ్లుగా సాగుతున్న ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కూలదోసి ప్రెసిడెన్షియల్ గార్డ్స్ జనరల్ ఒమర్ టియానీ అధికారాన్ని హస్తగతం చేసుకోవడం ప్రపంచాన్ని నివ్వెరపరచింది. సైనిక కుట్ర జరగడం నైగర్‌కు కొత్తకాకపోయినా, అధికారాన్ని సైనిక పాలకులు కైవసం చేసుకొన్న తీరును ప్రపంచంలోని ప్రజాస్వామ్య దేశాలన్నీ ఖండిస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ గ్యుటెరస్ కూడా నైగర్‌లో తక్షణమే ఎన్నికలు జరిపించాలంటూ సైనికులకు సూచించారు. అయితే తిరుగుబాటు నాయకుడైన టియానీ సామాన్యుడు కాదు. తిరుగుబాటుకు సైన్యం కూడా మద్దతు ప్రకటించడంతో టియానీ విర్రవీగిపోతున్నాడు. ఫ్రాన్స్‌కు వలసదేశంగా ఉన్న నైగర్‌కు 1960లో స్వాతంత్ర్యం లభించింది కానీ, ప్రజాస్వామ్య బద్ధమైన ప్రభుత్వం 2021 దాకా ఏర్పాటు కాలేదు. ఎప్పుడూ ఏదో ఒక సంక్షోభమే. చివరికి రెండేళ్లక్రితం మహ్మద్ బజౌమ్ నాయకత్వంలో తొలిసారి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడింది. అయితే ఆ ప్రభుత్వాన్ని కూడా కూలదోసేందుకుఅప్పటి నుంచే ప్రయత్నాలు కూడా ఆరంభమయ్యాయి. గత బుధవారం (26, జులై) ప్రెసిడెన్షియల్‌గార్డ్స్ సభ్యులు అధ్యక్షుడు బజౌమ్ నివాసాన్ని చుట్టుముట్టడంతో మొత్తం దేశమంతా అట్టుడికిపోయింది. కొన్నిచోట్ల వీధిపోరాటాలు కూడా మొదలయ్యాయి. ఈ ముట్టడికి రెండునెలల ముందునుంచే కుట్ర అమలుకు కార్యాచరణ మొదలయింది. ఒమర్ టియానీ మద్దతుదారులు దేశంలోని కీలక ప్రాంతాలను తమ స్వాధీనంలోకి తెచ్చుకోవడం ఆరంభించారు. అప్పుడే అందరిలో అనుమానాలు మొదలయ్యాయి. టియానీని బాధ్యతల నుంచి తప్పించేందుకు అధ్యక్షుడు ప్రయత్నిస్తున్నారనే వార్తలు రావడంతో హఠాత్తుగా ఏదో జరగబోతున్నదనే అంతా అనుమానించారు. అతడిని బాధ్యతల నుంచి తప్పిస్తే, దానిని తాము అంగీకరించబోమంటూ సైన్యంలోని ఓ వర్గం బాహాటంగానే ప్రకటించింది. టియానీ తిరుగుబాటు కుట్రలను గమనించిన కొన్ని పొరుగు దేశాలు, ముఖ్యంగా ఫ్రాన్స్ మధ్యవర్తిత్వం నెరపడానికి ముందుకు వచ్చింది. అలానే బెనిన్ కూడా. బెనిన్ అధ్యక్షుడు ప్యాట్రిస్ టలోన్ గతనెల బజౌమ్ వద్దకు వచ్చి తమకు కలుగుతున్న అనుమానాల గురించి చర్చించడంతో సమీపభవిష్యత్తులో ఏదో జరుగనున్నదనే అంతా భావించారు. దేశ ఆర్థిక పరిస్థితి గతరెండేళ్లుగా బాగా క్షీణించిందనీ, అలానే శాంతి భద్రతల పరిస్థితి కూడా బాగా క్షీణించిందనీ, బజౌమ్‌ను అధికారంలో కొనసాగనిస్తే దేశం అల్లకల్లోలమవుతుందనీ టియానీ తరచుగా ఆరోపణలు చేయడం కూడా అందరిలో అనుమానాలు పెంచింది. చివరికి అదే నిజం చేస్తూ ప్రెసిడెన్షియల్ గార్డ్స్ సభ్యులు గతవారం అధ్యక్షభవనాన్ని తమ స్వాధీనంలోకి తీసుకొని



ఒమర్ టియానీ

బజౌమ్,అతడి భార్యను నిర్బంధించడంతో ప్రజాస్వామ్య పాలనకు మరోసారి తెరపడింది.అధ్యక్ష భవనంతోపాటు కీలక రక్షణసంస్థలు, ప్రభుత్వ టీవీ కేంద్రాన్ని సైతం టియానీ అనుచరులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ దారుణఘటనలు జరిగిన వెంటనే విదేశీశాఖమంత్రి హస్సౌమి మస్సౌద్ స్పందిస్తూ 'సైనిక కుట్రను మేం అంగీకరించం. బజౌమే ఇంకా అధ్యక్షుడు. అధ్యక్షభవనం నుంచి సైనికులు వెంటనే వెళ్లిపోవాలి' అంటూ హెచ్చరించారు. తిరుగుబాటు నాయకులు ఆ విన్నపాన్ని మన్నించారని చెప్పలేం కానీ, అధ్యక్షునికి, అతడి భార్యకు ఎలాంటి హాని తలపెట్టలేదని మాత్రం తెలుస్తోంది. తిరుగుబాటు నాయకులు తమని తాము 'నేషనల్ కౌన్సెల్'గా కూడా పిలుచుకొన్నారు. రాజ్యాంగం అమలు ఉండదనీ, గతంలోని ప్రభుత్వ సంస్థలన్నిటిని రద్దు చేస్తున్నామనీ తిరుగుబాటు నాయకులు ప్రకటించడం కూడా సంచలనం సృష్టించింది. కొత్తగా ఏర్పడిన 'మిలటరీ కౌన్సెల్'కు తానే అధిపతినంటూ టియానీ గత శుక్రవారం టీవీ ద్వారా చేసిన ప్రకటన కూడా ఎంతో సంచలనం కలిగించింది. పశ్చిమ ఆఫ్రికాలో రష్యా ప్రభావం అధికం కావడం కూడా ఈ తిరుగుబాటుకు కారణమని తెలుస్తోంది.నైగర్‌లో మళ్లీ సైనిక పాలన ఏర్పడడాన్ని కెన్యా కూడా వ్యతిరేకిస్తోంది. ఈ తిరుగుబాటు వల్ల పశ్చిమాఫ్రికాలో తిరిగి సంక్షోభం ఏర్పడుతుందనీ, తిరుగుబాటుదారులు అధ్యక్షుడిని వెంటనే విడుదల చేసి తిరిగి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించాలనీ కెన్యా అధ్యక్షుడు విలియం రుటో ఒక ప్రకటనలో అన్నారు. రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యం తిరిగి నెలకొల్పాలని యూరోపియన్ యూనియన్ కూడా ప్రకటించింది. టియానీ తన విధానం మార్చుకొనకపోతే తాము అందించే ఆర్థిక సహాయాన్ని ఆపివేస్తామని కూడా హెచ్చరించింది. సైనిక కుట్ర తర్వాత నైటర్‌లో ప్రజల ప్రజాస్వామ్య హక్కులన్నిటికి విఘాతం ఏర్పడిందనీ, అందువల్ల తిరిగి సాధారణ పరిస్థితులు ఏర్పడాలనీ 'హ్యూమన్ రైట్స్ వాచ్' కూడా అభిప్రాయపడింది. ఎప్పటిలోగా తిరిగి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు చేస్తారో చెప్పాలంటూ హెచ్ఆర్‌డబ్ల్యూ గట్టిగా అడిగింది. బజౌమ్ అధ్యక్షుడైన తర్వాత గత రెండేళ్లలో రెండుసార్లు కుట్రలు వెలుగులోకి వచ్చాయి. సైనికదళాల చీఫ్ జనరల్ అబ్దుసిడికూ ఒక ప్రకటన చేస్తూ దేశంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించడం వల్లనే తిరుగుబాటు జరిగిందని పేర్కొన్నారు. పేదదేశమైన నైగర్‌లో రెండుకోట్ల జనాభా ఉండగా, దానిలో మూడోవంతు ప్రజలు తీవ్రమైన ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. వారిలో మహిళలు, పిల్లలు ఎక్కువని తెలుస్తోంది. అధికార సంక్షోభం పరిష్కారం కాకపోతే ఆహారసంక్షోభం పెరిగిపోతుంది గనుకఐరాస, ఇతర మిత్రదేశాలు నైగర్‌లో తిరిగి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడడానికి కృషి చేయవలసి ఉంది.●

# మాదకద్రవ్యాల నియంత్రణలో సామాజిక బాధ్యత అవసరం

**నరేందర్ రాచమల్ల**

శారీరక, మానసిక రుగ్మతలను ఉపశమింప చేయడానికి వైద్య అవసరాల నిమిత్తం వినియోగించే మాదకద్రవ్యాలను ప్రపంచీకరణలో భాగంగా మాదక ద్రవ్యాల మమహ్మారి వేగంగావిస్తరించి,యువతను దారి మళ్లించి, వారి శక్తియుక్తులను నిర్వీర్యం చేస్తూ, సరికొత్త రుగ్మతలనుకొని తెచ్చుకోవడానికి వినియోగిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా సామాజిక, ఆర్థికరంగాల్లో వస్తున్న నూతన పోకడలు, ప్రజల సౌకర్యాలు, జీవన ప్రమాణాలు మెరుగుపడినా కూడా ఏదోఒక అసంతృప్తితో నలిగిపోతూ ముఖ్యంగా యువతలో అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానం సద్వినియోగం చేసుకోకుండా దుర్వినియోగానికి పాల్పడుతుండడం వలన తల్లిదండ్రులకు, పిల్లలకు మధ్య సంబంధాలు దూరమైపోవడంతో అభద్రతాభావం, నిరాశనిస్పృహలు, మానసిక ఒత్తిడి పెరిగిపోయి సతమతమవుతూ ఉపశమనం కోసం సిగరెట్లు, గుట్కా, మద్యంతో మొదలై క్రమక్రమంగా మాదకద్రవ్యాలు, మత్తుమందుల సేవనానికి బానిసలవుతున్నారు. మొదట అప్పుడప్పుడు జరిగే ఈ తతంగం కొంత కాలానికి అలవాటుగా మారిపోయి ఈ అనుభూతిని ఉపశమనాన్ని తరుచుగా పొందడానికి తహతహలాడుతూ ఆ క్రమంలో మోతాదు పెంచితే గాని, మొదట పొందిన అనుభూతిని, ఉపశమనాన్ని పొందలేని స్థితికి నెట్టివేయబడుతున్నారు. ఈ మాదకద్రవ్యాలు లభించనప్పుడు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతూ వికృత చేష్టలకు పాల్పడే అవకాశం ఉంటుందని మానసిక వైద్య నిపుణులు విశదీకరిస్తున్నారు. ఈ మాదక ద్రవ్యాల వినియోగ సంస్కృతిని సంపన్న కుటుంబాల పిల్లలు ఒక ఫ్యాషన్‌గా భావిస్తుండడం, వీరితో ఫ్రెండ్షిప్ పేరుతో సన్నిహితులైన మధ్య తరగతి పిల్లలు మత్తుపదార్థాలకు బానిసలై సులభంగా డబ్బు సంపాదించే మార్గం కోసం చైన్ స్నాచింగ్‌లకు పాల్పడడంతోపాటుగా దొంగతనాలు, కిడ్నాప్‌లకు కూడా వెనుకాడడం లేదు. కొందరు మొదటగా తమ స్నేహితులను ఈ అలవాటుకు గురిచేసి డ్రగ్స్‌తోనే జీవితం, డ్రగ్స్ లేనిదే జీవితం లేదు అంటూ ఒక గ్యాంగ్‌గా ఏర్పడి ఎంతటి నేరానికైనా ఒడిగడుతున్నారు. ఈ దుశ్చర్యలకు వ్యక్తి ఆరోగ్య పరిస్థితి, మానసిక పరిస్థితి, పరిసరాల ప్రభావం, తల్లిదండ్రుల మధ్య,తల్లిదండ్రులకు పిల్లల మధ్య బలహీనమైన సంబంధాలున్న కుటుంబాలలోని పిల్లలే మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని అమెరికా, ఇంగ్లాండ్, జపాన్, తదితర దేశాలలో జరిగిన పరిశోధనలు తెలియచేస్తున్నాయి. ఒక విధంగా చెప్పాలంటే బాగా అభివృద్ధి చెందిన దేశాలలో ఈ విషయం సర్వసాధారణం అనిస్పష్టంగా గోచరిస్తుంది. మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా ఇతర దేశాలలో విద్య, ఉపాధి అవకాశాలు లభించకపోవడం,అశ్లీల సినిమాలు, స్వీయ క్రమశిక్షణ, సామాజిక బాధ్యత లేని వ్యక్తులతో పరిచయాలు, పాశ్చాత్య నాగరికత పోకడలు వంటివి ఈ రుగ్మతకు ప్రధానమైన కారణాలుగా నిలుస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా జనాభా ఏ విధంగా పెరిగిపోతుందో అదే రీతిలో ప్రతి సంవత్సరం మాదక ద్రవ్యాలు, మత్తు మందులను వినియోగించే వారి సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తుంది.కానీ తగ్గడం లేదు. ఈ మాదకద్రవ్యాలకు అలవాటుపడిన వారిలో అధిక శాతం 15-30 సంవత్సరాలలోపు వారే అధికంగా ఉంటున్నారని, మరీ ముఖ్యంగా కొన్ని యూరోపియన్, అమెరికా వంటి దేశాలలో ఈ డ్రగ్స్ వినియోగ సంస్కృతి పాఠశాలలోని విద్యార్థుల స్థాయి నుండి మొదలవుతోందని నేర పరిశోధన సంస్థల నివేదికలు తేటతెల్లం చేస్తున్నాయి. ఈ మాదకద్రవ్యాలు తీసుకునే అలవాటు వలన ఒక వ్యక్తికే కాదు. కుటుంబానికి, ప్రపంచ శాంతి భద్రతలకు తీవ్రమైన విఘాతం ఏర్పడుతుంది. మనదేశంలో కూడా ప్రతి సంవత్సరం టన్నుల కొలది డ్రగ్స్ సేవిస్తున్నారని అంచనా. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లుగా సులభంగా కోట్లాది రూపాయలు సంపాదించే అవకాశంగా ఈ వ్యాపారంపై మక్కువ చూపిస్తూ జీవితాలను ఛిద్రం చేసుకుంటున్నారు. గతంలో మధ్య,తూర్పు దేశాల నుండి పశ్చిమ దేశాలకు జరిగే మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో మన దేశం కూడా అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారం జరగడం శోచనీయం. చట్టబద్ధంగా వైద్య అవసరాల నిమిత్తం దేశంలోని కొన్ని రాష్ట్రాలలో గసగసాల వంటి పంటలను పండించడానికి కల్పించిన



అవకాశాన్ని దుర్వినియోగపరుస్తూ అక్రమార్జన కోసం అక్రమ వ్యాపారం చేస్తున్నారు. మనదేశంలో ఢిల్లీ, ముంబై లాంటి రద్దీగా ఉండే నగరాల్లో మొదలైన డ్రగ్స్‌వాడకం దాదాపుగా అన్నిప్రధాన నగరాలకు విస్తరించింది. ఈ డ్రగ్స్ తీసుకోవడం వలన వ్యక్తి మానసిక స్థితి బలహీనపడటం, నిగ్రహం కోల్పోయి నిర్లక్ష్యంగా వ్యవహరించడం, చేసే పని పట్ల ఆసక్తి చూపకపోవడం, ప్రతి చిన్న పనికి అలసటకు గురికావడం,ఆకలి మందగించడం,బరువు కోల్పోవడం, క్షయ వంటి శారీరక వ్యాధులకు తీవ్రమైన మానసిక రుగ్మతలకు గురికావడం, మాటల్లో, చేతల్లో తడబాటు ఏర్పడి తనపై తనకే అదుపులేకపోవడం, చదువుపై శ్రద్ధ తగ్గడం, తరుచుగా అభ్యసనా తరగతులకు గైర్హాజర్ కావడం, పరీక్షల్లో అపజయం ఒంటరితనంతో ఫీలవుతూ సామాజిక సంబంధాలకు దూరమవడం వలన ఆత్మహత్యలు చేసుకుంటున్న వారు ఎందరో. ఈ మాదక ద్రవ్యాల వ్యసనం ఒక వ్యక్తిని, అతడి ఉత్పాదక శక్తిని, సృజనాత్మకతను, ఉత్సాహాన్ని, నీరుగారుస్తూ మానవ వనరుల విధ్వంసానికి దారి తీయడం జరుగుతుంది. అంతేకాదు వీరివలన దేశానికి, ప్రపంచానికి ఏ మేరకు నష్టం కలుగుతుందో అంచనా వేయడం కూడాకష్టతరమైన అంశం. దీనితోపాటు ఈమాదకద్రవ్యాల వ్యాపారం వలన చేకూరే కోట్లాది రూపాయలు తీవ్రవాదసంస్థల కార్యకలాపాలకు తోడ్పడుతున్నాయనే ఊహాగానాలు, ఆరోపణలు, లేకపోలేదు. ఇవే గనుక నిజమైతే జాతీయ భద్రతకు ఏర్పడే ముప్పుఎలా ఉంటుందో ఊహించలేని పరిస్థితి. 1949 సంవత్సరంలోనే మన భారత ప్రభుత్వంఈ సమస్యను గుర్తించి, 1959 సంవత్సరం నాటికి నల్లమందు వంటి డ్రగ్స్ అక్రమ వినియోగాన్ని అరికట్టాలని నిర్ణయించింది. 1985లోమత్తుమందులు, మాదకద్రవ్యాల నిరోధక చట్టం కూడా చేసింది. ఈ చట్టంప్రకారం డ్రగ్స్ అక్రమ రవాణాకు పాల్పడిన వారికి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రెండు లక్షల వరకు జరిమాన విధించే అవకాశం ఉంది. ఈ చట్టాన్ని అమలు చేయడానికి మాదకద్రవ్యాల నిరోధక సంస్థను కూడా ఏర్పాటుచేసి కస్టమ్స్ ఎక్సైజ్ విభాగాల్లో నిఘా సంస్థలను కూడా ఏర్పాటు చేసింది. మాదకద్రవ్యాలు సేవించిన వారికి ఒక సంవత్సరం జైలు శిక్షతోపాటు జరిమాన విధించే అవకాశం ఉంది. ఈ విషయమైన మనదేశం సార్క్ దేశాల సమావేశాల్లో పాల్గొంటూ మాదకద్రవ్యాల నిరోధించడానికై తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తోంది. ఐక్యరాజ్య సమితికి చెందిన మాదక ద్రవ్యాల నిరోధక సంస్థతోనూ, వివిధ దేశాలకు చెందిన అధికారులతోనూ సమన్వయంతోనూ పనిచేస్తోంది. సమాచార, ప్రసార సాధనాల ద్వారా వంటి నినాదాలతో, వీడియో క్లిప్పింగ్‌లతో డ్రగ్స్‌వలన కలిగే దుష్ఫలితాలను ప్రసారం చేస్తోంది. డ్రగ్స్‌పట్ల ప్రపంచ ప్రజలను అప్రమత్తం చేయాలనే సంకల్పంతో ఎన్నిచర్యలు చేపట్టినా చట్టానికి దొరకకుండా ఆధునిక మార్గాలలో డ్రగ్స్‌వ్యాపారం చేస్తూ పోలీసులకు పట్టుబడుతున్న సంఘటనా దృశ్యాలను నిత్యం వార్తాఛానల్స్‌లో చూస్తూనే ఉన్నాం. 1986లో కుటుంబ, ఆరోగ్య సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ చేసిన సూచనల మేరకు కేంద్ర ఆర్థికశాఖ సహాయంతో, కొన్ని స్వచ్ఛంద సంస్థల సహకారంతో అనేక రాష్ట్రాలలో కౌన్సిలింగ్ పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి వైద్యసదుపాయాలు అందిస్తోంది. ఈ మాదక ద్రవ్యాలను అరికట్టడంలోనూ భాగంగా మనదేశం పరిధిలో మొదటగా మనం దీనిని ఒక జాతీయ సమస్యగా గుర్తించాలి. ప్రభుత్వం చర్యలు చేపడుతున్నప్పటికీ కుటుంబం, స్వచ్ఛంద సేవా సంస్థల పాత్ర చాలా ముఖ్యమైనది. డ్రగ్స్ తీసుకొనే అలవాటును చట్టం నేరంగా పరిగణించినప్పటికీ మనం వారిని నేరస్తులుగా చూడకుండా ఒక మానసిక బలహీనతగానే పరిగణించాలి. వారి పట్ల మానవీయ దృక్పథంతో వ్యవహరించాలి. ఈ సమస్య ఉత్పన్నం కాకుండా పాఠశాల పరిధిలో, ఉపాధ్యాయులు, కళాశాల పరిధిలో అధ్యాపకులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ పరిధిలో విధులు నిర్వహించే వివిధ ఉన్నతాధికారులు ఎవరి పరిధిలో వారు డ్రగ్స్ తీసుకోవడం వలన కలిగే అనర్థాలపై సామాజిక బాధ్యతతో సదస్సులు, సమావేశాలు నిర్వహించి సమాజాన్ని జాగృతం చేయడానికి ముందడుగు వేయాల్సిన అవసరం ఉంది. ఇందులో అందరూ భాగస్వాములు కావాలి. ●



## సొంత పార్టీ ఎమ్మెల్యేల షాక్‌తో దిగివచ్చిన సీఎం
## ఒకేసారి 146 మంది తహశీల్దార్ల బదిలీ

**బెంగళూరు, జులై 29:** కర్ణాటకలో మెజారిటీ కంటే ఎక్కువ మంది ఎమ్మెల్యేలు సిద్ధరామయ్య ప్రభుత్వంలో ఉన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పాటు అయి మూడునెలలు కూడా పూర్తికాకముందే ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ప్రభుత్వంలోని మంత్రుల తీరుపై బహిరంగంగా అసహనం వ్యక్తం చేయడం కలకలం రేపింది.సిఎం సిద్ధరామయ్య ప్రభుత్వం అసమ్మతి శాసనసభ్యులను బుజ్జగించేందుకు ముందుకు వచ్చింది. కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశం అనంతరం శుక్రవారం ఒక్కరోజే రాత్రికి రాత్రే ఒకేసారి 146 మంది తహశీల్దార్లను బదిలీ చేస్తూ కర్ణాటక ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేవలం మూడు నెలలు పూర్తి కాకముందే అనేక మందిఎమ్మెల్యేలు అంతర్గత వ్యవహారాల్లో ప్రభుత్వం మీద మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో సొంత పార్టీ ఎమ్మెల్యేల అసంతృప్తిని చల్లార్చేందుకు కర్ణాటకలోని సిద్ధరామయ్య ప్రభుత్వం ముందుకు వచ్చినట్లు సమాచారం. ఇప్పటికే శుక్రవారం జరిగిన సిఎల్పీ సమావేశంలో పలువురు ఎమ్మెల్యేలు అసంతృప్తి వ్యక్తం చేసి మంత్రుల మీద మండిపడ్డారని తెలిసింది. ఎమ్మెల్యేలను బుజ్జగించడానికి ఎమ్మెల్యేలు కోరుకున్న తహసీల్దార్లకే ఆయా ప్రాంతాల్లో పోస్టింగ్ ఇచ్చారు. తహశీల్దార్ల బదిలీలకు సంబంధించి ఒకరోజు మూడు నోటిఫికేషన్లు వెలువడ్డాయి. 84 మందిని ఒకసారి 46 మందిని ఒకసారి. 16 మందిని తహశీల్దార్లను ఒకసారి బదిలీ చేస్తూ వేర్వేరుగా సిద్ధరామయ్య ప్రభుత్వం ఒకేరోజు ఉత్తర్వులు జారీచేసింది. వీరిలో 12 మంది తహసీల్దార్లను ప్రస్తుత స్థానంలో కొనసాగించారు. ఇది బదిలీ ఆదేశాల్లో తెలిపింది. మొత్తం 146 మంది గ్రేడ్-1, గ్రేడ్-2 తహసీల్దార్లను మూడు విడతలుగా బదిలీ చేస్తూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆమోదం తెలిపిన నేపథ్యంలో శనివారం నుంచే ఉత్తర్వులు అమల్లోకి వస్తాయని సంబంధిత అధికారులు తెలిపారు.

## మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం
## రెండు బస్సులు ఢీ..ఆరుగురి మృతి

**ముంబై, జులై 29:** మహారాష్ట్రలో ఘోర రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. రెండు ప్రైవేటు బస్సులు ఢీ కొనడంతో ఆరుగురు మృతి చెందారు. 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన బుల్దానా జిల్లాలో శనివారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, అమర్‌నాథ్ యాత్రకు వెళ్లి హింగోలి జిల్లాకు తిరిగి వస్తున్న బస్సు, నాసిక్ వైపుగా వెళుతున్న మరో బస్సును ఢీకొట్టింది. ముందు వెళుతున్న ట్రక్కును అధిగమించేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ సహా ఐదుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారు. మల్కాపూర్ ప్రాంతంలోని నందూర్ జాతీయ రహదారిపై ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో 20 మందికి తీవ్ర గాయాలు కాగా, మరో 32 మందికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను జిల్లా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జులైలో బుల్దానా జిల్లాలో ఘోర బస్సు ప్రమాదంలో 25 మంది ప్రయాణికులు సజీవదహనమైన విషయం విదితమే. ఈ ఘటన జరిగిన రోజుల వ్యవధిలో మరో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.

## నడిసంద్రంలో 36 మంది... 30 గంటలు శ్రమించి కాపాడిన నేవీ



**చెన్నై, జులై 29:** చేపలవేటకు వెళ్లి నడిసముద్రంలో రెండు రోజుల పాటు చిక్కుకున్న 36మంది మృత్స్యకారులను భారత నౌకాదళ సిబ్బంది సురక్షితంగా కాపాడారు. ఐఎన్ఎస్ ఖంజర్‌సాయంతో 30 గంటల పాటు శ్రమించి మత్స్యకారుల పడవలను ఒడ్డుకు లాక్కొచ్చారు. తమిళనాడులోని నాగపట్టణం తీరం నుంచి 36 మంది మత్స్యకారులు మూడు పడవల్లో ఇటీవల చేపల వేట కోసం సముద్రంలోకి వెళ్లారు. సముద్రంలో వాతావరణ పరిస్థితులు సరిగా లేకపోవడంతోపాటు ఇంధనం లేకపోవడం, ఇంజిన్ సమస్య తలెత్తడంతో వీరి పడవలు నిలిచిపోయాయి. అలా రెండురోజుల పాటు వారు బంగాళాఖాతంలో చిక్కుకున్నారు. మత్స్యకారులు చిక్కుకున్నట్లు సమాచారం రాగానే నౌకాదళం అప్రవత్తమైంది. బంగాళాఖాతంలో విధుల్లో ఉన్న ఎన్ఐఎస్ ఖంజర్‌ను చర్యలకు పంపింది. వీరు మత్స్యకారుల కోసం గాలింపు చేపట్టగా తమిళనాడు తీరానికి దాదాపు 130 నాటికల్ మైళ్ల దూరంలో మూడు పడవలు కనిపించాయి. వెంటనే నౌకాదళ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టింది. ఆ మూడు బోట్లకు తాళ్లు కట్టి 30గంటలకుపైగా లాక్కుంటూ చెన్నై హార్బర్‌కు తీసుకొచ్చారు. మత్స్యకారులు సురక్షితంగా ఉన్నారని నేవీ అధికార ప్రతినిధి కమాండర్ వివేక్ మంధ్వాల్ వెల్లడించారు.



## కోలుకున్న లాలూ ప్రసాద్ యాదవ్

**పాట్నా, జులై 29:** ఆర్జేడీ అధ్యక్షుడు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్‌యాదవ్ అనారోగ్యం నుంచి కోలుకున్నారు. ఈ విషయాన్ని ఆయన కుమారుడు, డిప్యూటీ సిఎం తేజస్వీయాదవ్ సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. ఈ మేరకు లాలూ యాదవ్ నవ్వుతూ బ్యాడ్మింటన్ ఆడుతున్న విడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టుచేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై తేజస్వీ మండిపడ్డారు. ప్రశ్నించకుండా ఉండేందుకే తన తండ్రిపై మోడీ ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించిందని ఆరోపించారు. 'ఆయనకు భయం అంటే ఏంటో తెలియదు. జైలుకు ఏ మాత్రం భయపడరు. ఆయన పోరాటం చేస్తారు. ఈ పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉంటారు. చివరికి విజయం సాధిస్తారు' అని పోస్టుచేశారు. పశుగ్రాసం కుంభకోణానికి సంబంధించిన కేసుల్లో జైలు శిక్ష అనుభవిస్తున్న లాలూప్రసాద్ యాదవ్ అనారోగ్య సమస్య కారణంగా బెయిల్‌పై విడుదలైన విషయం విదితమే. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయన చికిత్సకోసం సింగపూర్ వెళ్లారు. ఆయన కుమార్తె రోహిణి తండ్రికి కిడ్నీ దానంచేశారు. గతేడాది డిసెంబరులో శస్త్ర చికిత్స అనంతరం ఢిల్లీకి తిరిగి వచ్చారు.

# మణిపూర్‌ను సందర్శించిన ఇండియా కూటమి ఎంపీల బృందం



**ఇంఫాల్, జులై29:** కల్లోలిత మణిపూర్‌లో ప్రతిపక్షాల కూటమి ఇండియాకు చెందిన ఎంపీలు పర్యటిస్తున్నారు. అక్కడి క్షేత్రస్థాయి స్థితిగతులను పరిశీలించనున్నారు. అలాగే కొద్దికాలంగా పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న మైతెయి, కుకీ వర్గాలకు చెందిన ప్రజలతో మాట్లాడనున్నారు. శాంతి యుత పరిష్కారం కనుగొనేందుకే తాము ఇక్కడకు వచ్చినట్లు కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చౌదరి అన్నారు. 21 మంది సభ్యులతో కూడిన ఆ బృందం ఢిల్లీ నుంచి విమానంలో ఇంఫాల్ చేరుకుంది. భద్రతా కారణాల దృష్ట్యా వారంతా హెలికాప్టర్‌లో చురాచాంద్‌పూర్‌కు వెళ్లారు. ఒకటే హెలికా ప్టర్ అందుబాటులో ఉండటంతో రెండు బృందాలుగా ఏర్పడి అక్కడకు చేరుకున్నారు. అక్కడి పునరావాస కేంద్రాల్లోని కుకీ వర్గ ప్రజలతో మాట్లాడనున్నారు. అలాగే బిష్ణుపూర్ జిల్లాలోని మైతెయిలున్న పునరావాస కేంద్రానికి రోడ్డుమార్గంలో వెళ్లనున్నారు. ఆదివారం వారు మణిపూర్ గవర్నర్ అనుసూయ ఉకీయ్‌తో భేటీ కానున్నారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, సాధ్యమైనంత త్వరగా శాంతి పునరుద్ధరించేందుకు తీసుకోవాల్సిన చర్యలను ఆమెతో చర్చించనున్నారు. ఇంతకుముందు గవర్నర్ కూడా చురాచాంద్‌పూర్ పునరావాస కేంద్రాలను సందర్శించారు. ఆ సందర్భంగా కొందరు మహిళలు గవర్నర్ ముందు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఆ క్రమంలో వారు కన్నీటిపర్యంతమయ్యారు. వారి బాధ విని గవర్నర్ చలించిపోయారు. వారిని దగ్గరికి తీసుకుని ఓదార్చారు. ఈ ఘర్షణల్లో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిన కుటుంబాలను ఆదుకోవాలని సూచించారు. విపక్ష ఎంపీల మణిపూర్ పర్యటన నేపథ్యంలో బీజేపీ విమర్శలు గుప్పించింది. అలాగే రాజస్థాన్, పశ్చిమబెంగాల్‌లో మహిళలపై నేరాల గురించి మరోసారి ప్రశ్నిం చింది. ఇండియా కూటమి సభ్యులు మణిపూర్ నుంచి తిరిగివచ్చాక కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరిని ఒక ప్రశ్న అడగాలనుకుం టున్నాను. ఆయన సొంతరాష్ట్రం పశ్చిమబెంగాల్‌లో మహిళలపై జరుగుతోన్న నేరాలకు ఆయన మద్దతిస్తారా? అని తెలుసుకో వాలనుకుంటున్నా. ఈ 20మంది ఎంపీలు రాజస్థాన్, బెంగాల్‌లోని పరిస్థితులపై నివేదికలు ఇస్తారా? అని అనురాగ్ ఠాకూర్ ప్రశ్నించారు. మణిపూర్ ఘర్షణలు, ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన వీడియో కేసును కేంద్రం సిబిఐకి అప్పగించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ దర్యాప్తును ప్రారంభించింది. వీడియో ఘటన కేసులో ఇద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.

## మణిపూర్ ఘటనను నిరసిస్తూ లండన్‌లో భారత సంతతి మహిళా బృందం మౌన ప్రదర్శన



**లండన్, జులై 29:** మణిపూర్‌లో హింసను నిరసిస్తూ బ్రిటన్‌లో భారత సంతతి మహిళా బృందం ఆధ్వర్యంలో మౌనప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసనకార్యక్రమాన్ని ద ఉమన్ ఆఫ్‌నార్త్ ఈస్ట్ ఇండియా సపోర్ట్ నెట్‌వర్క్‌కు చెందిన కొందరు మహిళలు, పురుషులు చేపట్టారు. ఫేస్ మాస్కులు, ప్లకార్డులు ధరించి భారత రాయబార కార్యాలయం బయట వారు మౌనంగా ర్యాలీగా సాగారు. ఆపై పార్లమెంటు స్క్వేర్ నుంచి హౌస్ ఆఫ్ పార్లమెంటు కాంప్లెక్స్‌వద్ద గాంధీ విగ్రహం వరకూ నిరసనగా వెళ్లి అక్కడ తమ ఆందోళనను విరమించారు.

# త్వరలో భారత్ జోడో యాత్ర 2.0: కసరత్తు చేస్తున్న కాంగ్రెస్!



న్యూఢిల్లీ, జులై 29: అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, తర్వాత జరిగే లోక్‌సభ ఎన్నికలే టార్గెట్‌గా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక నిర్ణయం తీసుకున్నారు. భారత్ జోడో యాత్ర పేరుతో కన్యాకుమార్ నుంచి కాశ్మీర్‌కు పాదయాత్ర చేసిన ఆయన ఇప్పుడు రెండో విడతకు సిద్ధమవుతున్నారు. సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో యాత్ర 2.0 మొదలుకానుందని కాంగ్రెస్ విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. భారత్ జోడో యాత్ర నేషనల్ కో ఆర్డినేషన్ కమిటీ హెడ్ దిగ్విజయ్ సింగ్ రెండో విడత యాత్ర కోసం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. గత వారం నుంచి పలువురు పార్టీ కీలక నేతలతో యాత్ర గురించి ఆయన చర్చలు జరుపుతున్నారు. చర్చలు ప్రాథమిక దశలోనే ఉన్నాయని యాత్ర 2 ప్రారంభతేదీ, రూట్‌మ్యాప్ మీద ఇంకా చర్చలు జరపాల్సి ఉందని ఎఐసిసి మెంబర్ ఒకరు చెబుతున్నారు. భారత్ జోడో యాత్ర 2022 సెప్టెంబర్ 7న కన్యాకుమారి నుంచి ప్రారంభమై 2023 జనవరి 30న శ్రీనగర్‌తో ముగిసింది. యాత్రను ప్రారంభించడానికి ముందు అహ్మదాబాద్‌లోని మహాత్మాగాంధీ స్మారకం వద్ద రాహుల్‌గాంధీ నివాళులు అర్పించారు. దీంతో గాంధీ జన్మస్థలమైన పోర్‌బందర్ నుంచి రెండో విడత యాత్ర మొదలుపెట్టాలని కాంగ్రెస్ భావిస్తోంది. పోర్‌బందర్ నుంచి పలు రాష్ట్రాల గుండా అగర్తలాతో యాత్ర ముగిసేలా రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని భావిస్తోంది.

# సుప్రీం సిజెపై చేసిన వ్యాఖ్యలతో విశ్లేషకుడు శేషాద్రి అరెస్టు



**చెన్నై, జులై 29:** ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, ప్రచురణ కర్త బద్రి శేషాద్రిని తమిళనాడు పోలీసులు శనివారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. మణిపూర్ హింసాకాండ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై ఆయన చేసిన వ్యాఖ్యలకు పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిసింది. అరెస్టుకు కారణం తెలియనప్పటికీ సెక్షన్ 153, 153, 505 లాంటి సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదుచేసినట్లు పేర్కొన్నారు. కాగా బద్రి శేషాద్రి గత వారం జులై 22న ఆధాన్ తమిళ యూట్యూబ్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మణిపూర్ హింసాకాండ, కుకీలు, మెయితీస్, నాగా జాతుల గురించి మాట్లాడారు. మణిపూర్ హింసలో అధికార బిజెపి ప్రభుత్వం పాత్ర గురించి వస్తున్న విమర్శలపై అలాగే భారత ప్రధాన న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ గురించి చేసిన వ్యాఖ్యలపై పెరంబలూరు జిల్లా కున్నం నివాసి, న్యాయవాది కవియరసు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా అతన్ని అరెస్టు చేశారు. ఇంటర్వ్యూలో బద్రి భారత ప్రధాన న్యాయమూర్తి గురించి మాట్లాడిన తీరు తనను కలవరపరిచిందని కవియరసు ఫిర్యాదులో పేర్కొన్నారు. మణిపూర్ హైకోర్టు మెయితేయి కమ్యూనిటీకి షెడ్యూల్డ్ తెగ హోదాపై ఇచ్చిన నిర్ణయం వల్ల మణిపూర్‌లో సమస్యలు ప్రారంభమయ్యాయని పేర్కొంటూనే ఈ విషయంలో సుప్రీంకోర్టు వైఖరిని ఆయన విమర్శించారు. సిజెఐ చేతిలో తుపాకీని ఉంచ వచ్చు. అతను శాంతి భద్రతలను కాపాడగలరా? అని ప్రశ్నించారు. బద్రీ సిజెఐ పదవిని కించపరిచేందుకు ప్రయత్నిస్తున్నారని, సుప్రీంకోర్టు గౌరవాన్ని, దేశ న్యాయవ్యవస్థను కూడా దిగజార్చారని కవియరసు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. బద్రి శేషాద్రి అరెస్టును భారతీయ జనతా పార్టీ తమిళనాడు అధ్యక్షుడు కె అన్నామలై ఖండించారు.

సామాన్య ప్రజల అభిప్రాయాలను ఎదుర్కోవడానికి బదులు రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులకు పాల్పడు తోందని పేర్కొన్నారు. ద్రావిడ మున్నేట్ర కజగం ప్రభుత్వం ప్రతీకారం కోసం, భవితవ్యం కోసం అవినీతిని అమలు చేయడం మాత్రమే తమిళనాడు పోలీసు అధికారుల పనా? అంటూ అన్నామలై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆవిష్కరణలకు ప్రయోగశాల మన విద్యావిధానం




**ప్రధానమంత్రి నరేంద్ర మోడీ**

**న్యూఢిల్లీ, జులై 29:** భారత్ ఆవిష్కరణలకు ప్రయోగశాలగా మారిందని ప్రపంచదేశాలు గుర్తించాయని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. జాతీయ విద్యావిధానం ప్రారంభించి మూడేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ప్రగతి మైదాన్‌లో ఏర్పాటు చేసిన అఖిల భారతీయ శిక్షా సమాగమం కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొని ప్రసంగించారు. యువత ప్రతిభను కాకుండా వారి భాషను బట్టి అంచనా వేయడం సరికాదని అన్నారు. భారత్‌లో తమ విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయటానికి అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయని తెలిపారు. తమ దేశాల్లో కూడా ఐఐటి క్యాంపస్‌లను ప్రారంభించమని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఐఐటి క్యాంపస్‌లను అబుదాబి, టాంజానియాలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భారత్‌ను పరిశోధన, ఆవిష్కరణలకు హబ్‌గా మార్చడమే జాతీయ విద్యా విధాన లక్ష్యమని తెలిపారు. మన విద్యావిధానం సంప్రదాయ విజ్ఞాన వ్యవస్థకు, భవిష్యత్తు సాంకేతికతకు సమాన ప్రాముఖ్యతను ఇచ్చిందన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు విపత్తు ప్రతిస్పందన, వాతావరణ మార్పులు, క్లీన్ ఎనర్జీలపై అవగాహన కల్పించాలని మోడీ కోరారు.

ఈ సందర్భంగా 12 భాషల్లోకి అనువదించిన పాఠ్యాంశ పుస్తకాలతో పాటు పిఎంశ్రీ తొలి విడత నిధులను విడుదల చేశారు. సమగ్ర, వినూత్న బోధన, విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించడం, అన్ని స్థాయిల్లోని విద్యార్థులకు సమాన, నాణ్యమైన విద్య అందిస్తూ వారిలో సంపూర్ణ పరివర్తన తీసుకురావాలన్న లక్ష్యంతో పిఎం శ్రీ పాఠశాలల ఏర్పాటుకు గతేడాది కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే.

# ఆసుపత్రిలో బుద్ధదేవ్ భట్టాచార్య: వెంటిలేటర్‌పై చికిత్స



**కోల్‌కతా, జులై 29:** పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య తీవ్ర అస్వస్థతతో ఆసుపత్రిలో చేరారు. శ్వాససంబంధిత ఇబ్బందులు తలెత్తడంతో కుటుంబసభ్యులు ఆయన్ను ఆలీపోర్‌లోని ఉడ్‌ల్యాండ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని, వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారని ఓ అధికారి తెలిపారు. 79 యేళ్ల భట్టాచార్య గత కొన్నేళ్లుగా ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్నారు. ఆయనకు ఊపిరి ఆడాలంటే నెబ్యులైజర్ సపోర్ట్ తప్పనిసరి. అయితే గత కొన్ని రోజులుగా నెబ్యులైజర్ ఉపయోగించినా ఊపిరి ఆడటం చాలా కష్టంగా మారినట్లు సమాచారం. భట్టాచార్య రక్తంలో ఆక్సిజన్ స్థాయిలు అనూహ్యంగా పడిపోయినట్లు తెలుస్తోంది. రక్తపోటు కూడా నియంత్రణలో లేదని వైద్య వర్గాలు చెబుతున్నాయి. ఇవాళ ఉదయం ఆయన ఇంటి వద్ద పరీక్షించిన వైద్యులు నెబ్యులైజర్‌తో ఉపశమనం పొందటం కష్టంగా ఉందని గుర్తించి ఆలస్యం చేయకుండా ఆసుపత్రిలో చేర్చాలని సూచించారు. వెంటనే కుటుంబసభ్యులు ఉడ్‌లాండ్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన వెంటిలేటర్‌పైనే చికిత్స పొందుతున్నారని కొన్ని గంటలు గడిచే వరకు ఎలాంటి ప్రకటన చేయలేమని ఆసుపత్రివర్గాలు వెల్లడించాయి. ప్రత్యేక వైద్య బృందం ఆయన ఆరోగ్యాన్ని నిశితంగా పరిశీలిస్తోందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. మరోవైపు భట్టాచార్య ఆరోగ్యంపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన వ్యక్తం చేశారు. వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరిస్తుందని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. గవర్నర్ ఆనంద్‌బోస్ నేరుగా ఆసుపత్రికి వెళ్లి భట్టాచార్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను ఆరా తీశారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు, ఆరుగురు మావోయిస్టులు మృతి



**రాయ్‌పూర్, జులై 29:** ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో శనివారం పోలీసులు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు సంభవించాయి. ఈ కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారన్నారు. కానీ ఇప్పటి వరకు మృతదేహాలు లభ్యం కాలేదన్నారు. చింతగుఫా, కిష్టారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని చోటేకేద్వాల్ గ్రామ సమీపంలోని అడవుల్లో మావోయిస్టులు ఉన్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. డివిజనల్ కమిటీ మెంబర్, కిష్టారం ఏరియా కమిటీ ఇంచార్జి రాజుతోపాటు 30నుంచి 35మంది మావోయిస్టులు సమావేశమైనట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో అక్కడ పోలీసులు కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. దీంతో పోలీసులకు, మావోయిస్టులకు మధ్య గంటపాటు ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో నలుగురి నుంచి ఆరుగురు మావోయిస్టులు మృతి చెంది ఉండవచ్చు. లేదా గాయపడి ఉండవచ్చు అని పోలీసులు పేర్కొన్నారు. అయితే వారిని మావోయిస్టులు అడవుల్లోకి లాక్కెళ్లి ఉండొచ్చని, ఆచూకీ కోసం కూంబింగ్ కొనసాగుతుందని పోలీసులు తెలిపారు.





## తాలిబన్ సంచలన నిర్ణయం..
## పురుషుల నెక్‌టైలపై నిషేధం!

**ఇస్లామాబాద్, జులై 29:** 2021 ఆగస్టులో అఫ్గానిస్థాన్‌ను హస్తగతం చేసుకున్న తాలిబన్లు, ఆ దేశ ప్రజలపై పలు ఆంక్షలు విధించిన విషయం విదితమే. ఈ క్రమంలో మహిళలపై అనేక ఆంక్షలు విధించారు. అందులో బహిరంగ ప్రదేశాల్లో మహిళలు హిజాబ్ ధరించడాన్ని తప్పనిసరి, యూనివర్సిటీ విద్యను అభ్యసించడాన్ని నిషేధించడంతో పాటు పాఠశాల విద్యపైనా అనేక ఆంక్షలు విధించారు. చివరికి మహిళలు బ్యూటీ పార్లర్లను నిషేధించారు. తాజాగా పురుషుల దుస్తులపై కూడా నిషేధాన్ని విధించేందుకు సిద్ధమయ్యారు తాలిబన్లు. వివరాల్లోకి వెళితే పురుషులు ధరించే నెక్‌టైలపై నిషేధం విధించేందుకు తాలిబన్లు సిద్ధమయ్యారు. నెక్‌టైలు క్రైస్తవ శిలువను పోలి ఉండడమే ఇందుకు కారణంగా చెప్పారు. ఈ విషయాన్ని 'ది ఇన్విటేషన్ అండ్ గైడెన్స్ డైరెక్టరేట్' డైరెక్టర్ మొహమ్మద్ హాషిమ్ షాహీద్ వ్రార్ వెల్లడించారు. అఫ్గాన్‌లో మతపరమైన విధానాలను నిర్ణయించే స్వతంత్ర సంస్థ ది ఇన్విటేషన్ అండ్ గైడెన్స్ డైరెక్టరేట్. ఆయన దీనిపై మాట్లాడుతూ కొన్ని సార్లు, నేను ఆసుపత్రులకు, ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు, ఆఫ్గన్ ముస్లిం ఇంజినీర్ లేదా డాక్టర్ నెక్‌టైని ఉపయోగించడం చూశాను. నెక్‌టైకి మూలం ఏంటి, క్రిస్టియన్ శిలువను పోలీ ఉందని, వీటిని నిషేధించాల్సి ఉందని అని పేర్కొన్నాడు. నెక్‌టైలపై నిషేధం విధించినట్లయితే, తాలిబన్ అధికారులు పురుషుల దుస్తువులపై ఆంక్షలు విధించడం ఇదే మొదటి సారి అవుతుంది.



## ఢిల్లీ మెట్రోలో ప్రయాణించిన జపాన్ విదేశాంగ మంత్రి

**న్యూఢిల్లీ, జులై 29:** దేశ రాజధానిలో జరిగిన ఇండియా-జపాన్ ఫోరమ్‌లో పాల్గొనేందుకు వచ్చిన జపాన్ విదేశాంగ మంత్రి యోషిమస హాయషి ఢిల్లీ మెట్రోలో ప్రయణించారు. ఆయనతో పాటు ప్రయాణించిన వారిలో జపాన్ రాయబారి హిరోషి సుజుకీ, డిఎంఆర్‌సి డైరెక్టర్ అమిత్ కుమార్ జైన్, హాయషి వ్యక్తిగత సిబ్బంది ఉన్నారు. సెంట్రల్ సెక్రటేరియట్ నుంచి ఎల్లో లైన్‌లోని చావ్రీ జజార్, పటేల్ చౌక్ వరకు ఆయన మెట్రోలో ప్రయాణించారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను డిఎంఆర్‌సి ట్విట్టర్‌లో పంచుకుంది. భారత్-జపాన్ బంధం చాలాబలమైంది. ఢిల్లీ మెట్రో ప్రాజెక్టులకు జపాన్ మొదటి నుంచి నిధులు సమకూర్చింది. మరికొన్ని ప్రాజెక్టులకు కూడా ఆర్థిక సహాయం అందిస్తోంది అని డిఎంఆర్‌సి డైరెక్టర్ పేర్కొన్నారు. రెండురోజుల పర్యటనకు జపాన్ విదేశాంగమంత్రి గురువారం ఇండియాకు వచ్చిన విషయం విదితమే. ఇండో- పసిఫిక్ ప్రాంతంలో భారత్ తమకు విడదీయలేని భాగస్వామి అని అన్నారు.





## కోచిలో ఆరేళ్ల బాలిక కిడ్నాప్, హత్య

**కోచి , జులై 29:** కిడ్నాప్‌కు గురైన ఆరేళ్ల బాలిక అలువా మార్కెట్ సమీపంలో శనివారం తీవ్రగాయాలతోకూడిన మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. మృతురాలు బీహార్ నుంచి వలసవచ్చిన దంపతుల కూతురని, ఆమె తన ఇంటి బయట ఉన్నప్పుడు శుక్రవారం అపహరణకు గురైంది. కిడ్నాప్, హత్య కేసుకు సంబంధించి బీహార్‌కు చెందిన నిందితుడు అస్ఫాక్ ఆలమ్‌ను ఈ సందర్భంగా పోలీసులు అరెస్టు చేశారు. బతుకుదెరువు కోసం వలస వచ్చిన ఈ దంపతులు చూర్నిక్కర అనే ప్రాంతంలో నివసిస్తున్నారని, నిందితుడు ఆ బాలికకు స్వీట్లు కొనిస్తానని ఆశచూపి ఆ బాలిక ఇంటి వద్దనే కిడ్నాప్ చేశారని పోలీసులు తెలిపారు. ఈ కేసులో నిందితుడు అస్ఫాక్‌ను పోలీసులు శుక్రవారం రాత్రే కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించగా శనివారం ఉదయం నిందితుడు నేరాన్ని అంగీకరించాడని పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా.. రెండు రోజుల క్రితమే నిందితుడు అస్ఫాక్ చూర్నిక్కర ప్రాంతంలో ఓ గదిని అద్దెకు తీసుకున్నాడు. బాలిక మృతదేహం కనుగొన్న ప్రాంతంలోని సిసిటివి ఫుటేజీని పోలీసులు పరిశీలించగా నిందితుడు శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు సదరు బాలికను తీసుకువెళుతున్న దృశ్యాలు కనిపించాయని, మళ్లీ సాయంత్రం 5 గంటలకు బాలిక లేకుండా నిందితుడు ఒక్కడే ఆ ప్రాంతం నుంచి వస్తున్నట్లు గుర్తించారు. బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం చేసిన తర్వాత గానీ నేరానికి గల కచ్చితమైన కారణం తెలుస్తుందని పోలీసులు తెలిపారు.

## దేశంలో కరోనా తాజా కేసులు-50

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై29:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 50 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,95,536కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,165 మంది కోలుకోగా 1456 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,915కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,123కి చేరగా,80,21,502 మంది వరకు కోలుకున్నారు.1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,100కి చేరింది.అందులో 68,34,142 మంది కోలుకున్నారు.71,945 మంది మరణించారు.

## కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ కాన్వాయ్‌పైకి దూసుకెళ్లిన కారు



**తిరువనంతపురం, జులై 29:** కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ కాన్వాయ్ లోకి ఓ కారు దూసుకెళ్లింది. నోయిడాలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని ఆయన ఢిల్లీ వెళుతుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. వేగంగా వస్తున్న ఓ కారు గవర్నర్ కాన్వాయ్‌లోకి దూసుకెళ్లడంతో ఇద్దరువ్యక్తులను ఉత్తర్‌ప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు మద్యం మత్తులో ఉన్నారని ఈ ఘటనపై కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భద్రత విషయంలో కూడా ఉల్లంఘన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. సిఎం ఇంటిపక్కనే ఉన్న ఓ వ్యక్తి ఆయన కాన్వాయ్‌కి అడ్డుగా తన వాహనాన్ని ఉంచారు.దాన్ని పక్కకు తీయాలని భద్రతా సిబ్బందికి చెప్పినా వినలేదు. చివరకు ముఖ్యమంత్రి అతడిని పిలిచి మాట్లాడారు.



మాజీమంత్రి మూల ముఖేష్‌గౌడ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించిన కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, చిత్రంలో ముఖేష్‌గౌడ్ కుటుంబ సభ్యులుతదితరులు

## పేద ప్రజల పెన్నిధి, ప్రజానాయకుడు ముఖేష్‌గౌడ్

### బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా

**హైదరాబాద్ (గోషామహల్), జులై 29, ప్రభాతవార్త:** దివంగత సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీమంత్రి మూల ముఖేష్‌గౌడ్ నిస్వార్థ ప్రజా సేవకుడిగా, పేదప్రజల పెన్నిధిగా ప్రజలకు సేవలందించిన గొప్ప నాయకుడని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు. ఈ మేరకు ఆయన పంపిన లేఖలో కొనియాడారు. మాజీమంత్రి మూల ముఖేష్‌గౌడ్ నాల్గవ వర్థంతిని పురస్కరించుకుని ఆయన కుమారుడు, బిజెపి యువ నాయకుడు మూల విక్రమ్‌గౌడ్‌కు జెపినడ్డా పంపిన లేఖలో ముఖేష్‌గౌడ్ లేనిలోటు ఎవరూ తీర్చలేనిదన్నారు. ముఖేష్‌గౌడ్ కుటుంబానికి ఆయన తన ప్రగాఢసానుభూతిని ప్రకటించారు. శనివారం నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేసిన ముఖేష్‌గౌడ్ వర్థంతి కార్యక్రమంలో కేంద్ర మంత్రి,తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి హాజరై ముఖేష్‌గౌడ్ చిత్రపటం వద్ద పూవ్వులు వేసి నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన కులాల అభ్యున్నతికి ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు.రాష్ట్ర ప్రజలకు ఎంతో సేవ చేశారని గుర్తు చేశారు.గోషామహల్ నియోజక వర్గం ప్రజలకు ఆయన తీరని లోటన్నారు. ఆయన దూరమై నాలుగున్నర కాలం అవుతున్నప్పటికి ప్రజలు ఆయన స్మృతులను మరిచిపోలేక పోతున్నారన్నారు.తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, గోషామహల్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.రాజాసింగ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ ఎంపి మధుయాష్కిగౌడ్, కార్పొరేటర్లు గొంటి శంకర్ యాదవ్, రాకేష్‌జైస్వాల్,బిఆర్ఎస్ నాయకులు సంతోష్‌గుప్తా, నగరం నుంచే కాకుండా తెలంగాణ రాష్ట్రం నుంచి పార్టీలకు అతీతకంగా తరలి రావడమే కాకుండా అభిమానులు పెద్దఎత్తున వచ్చి ముఖేష్‌గౌడ్‌కు నివాళ్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖేష్‌గౌడ్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ఆగస్టు 8 నుంచి టిఎస్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ

### అక్టోబర్‌లో పరీక్ష నిర్వహణ: మెంబర్ సెక్రటరీ మురళీకృష్ణ

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని యూనివర్సిటీలతోపాటు డిగ్రీ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు, లెక్చరర్లు నియామకం కోసం అర్హత కోసం నిర్వహించే తెలంగాణ స్టేట్ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(టీఎస్ సెట్) పరీక్షను అక్టోబర్‌లో నిర్వహించనున్నట్టు సెట్ మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ సి మురళీ కృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సెట్ పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది. ఇందుకు సంబంధించిన పరీక్షను కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) ద్వారా నిర్వహించనున్నారు. పరీక్షకు సంబంధించిన దరఖాస్తులను ఆగస్టు 8 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. పరీక్షను 3 గంటలు నిర్వహిస్తారు. పేపర్-1, పేపర్-2గా నిర్వహిస్తారు. పేపర్-1లో 50 ప్రశ్నలకు 100 మార్కులు.. పేపర్-2లో 100 ప్రశ్నలకు 200 మార్కులు ఇవ్వ నున్నారు. మొత్తంగా 150 మార్కులతో రెండు పేపర్లు.. 300 మార్కులకు టీఎసన సెట్ పరీక్షను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను ఉస్మానియా యూనివర్సిటీ వెబ్‌సైట్‌తోపాటు సెట్ అధికారిక వెబ్‌సైట్‌లోనూ వివరాలను చూడవచ్చని మెంబర్ సెక్రటరీ తెలిపారు.

## ప్రారంభమైన ఇ-సెట్ కౌన్సెలింగ్

### రేపటి నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్

### ఆగస్టు 4 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరంలో నేరుగా అడ్మిషన్లు తీసుకోవడానికి నిర్వహించిన ఈసెట్-2023 మొదటి విడత కౌన్సెలింగ్ శనివారంతో ప్రారంభమైంది. ఇందుకు సంబంధించిన విద్యార్థులు స్లాట్‌బుక్ చేసుకోవడానికి శనివారం నుంచి అవకాశం కల్పించారు. ఈ నెల 31 నుంచి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌ను ప్రారంభిస్తారు. ఆగస్టు 2 వరకు కొనసాగించనున్నారు. జులై 31 నుంచి ఆగస్టు 4 వరకు విద్యార్థులకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశమిచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఆగస్టు 8న సీట్ల కేటాయింపు చేయనున్నారు. రాష్ట్రంలో ఈసెట్‌లో సుమారు 21వేల సీట్లు అందుబాటులో ఉండనున్నాయి. అవి కాకుండా మరో 20వేల సీట్ల వరకు మిగిలిపోయిన సీట్లు అందుబాటులో ఉండనున్నాయి. మొత్తంగా సుమారు 40వేల సీట్ల వరకు అందుబాటులో ఉండనున్నాయి.

## సోనియాగాంధీ చరిత్ర అమిత్‌షాకు తెలుసా?

### ఇండియా కూటమిపై వ్యాఖ్యలు అర్ధరహితం : విహెచ్

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** ప్రతిపక్ష పార్టీల ఇండియా కూటమిపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు అర్ధరహితం అని కాంగ్రెస్ సీనియర్ వి..హనుమంతరావు అన్నారు. శనివారం ఈమేరకు ఆయన మాట్లాడుతూ సోనియాగాంధీ చరిత్ర అమిత్ షాకు తెలుసా అంటూ ప్రశ్నించారు. ప్రధాని పదవిని త్యాగం చేసిన నాయకురాలు అని, రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలని సోనియగాంధీ అనుకుంటే ఆరోజే చేసేందన్నారు. సోనియగాంధీ కోసం దేశం పనిచేస్తుందన్నారు. బడుగ, బలహీన వర్గాలకు న్యాయం చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది అన్నారు. కార్పోరేట్ కంపెనీలకు లాభం చేసేలా ప్రధాని మోడి నిర్ణయాలు ఉన్నాయన్నారు. మణిపూర్‌ఘటనపై ప్రధాని ఎందుకు స్పందించడం లేదన్నారు. ప్రతిపక్ష నాయకులు మణిపూర్ వెళుతుంటే ఇప్పుడు అమిత్ షా మాట్లాడు తున్నారన్నారు. మోడి, కెసిఆర్ ఇద్దరూ తోడుదొంగలు అన్నారు. ఇచ్చిన ఏ హామిని నెరవేర్చలేదన్నారు. రాష్ట్రానికి వచ్చినప్పుడు కెసిఆర్ అవినీతి గురించి మాట్లాడే బిజెపి నేతలు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు.

## ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో అధ్యాపకుల తొలగింపు?

### అఫ్లియేషన్ ప్రక్రియ ముగియడమే కారణం

### యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలంటున్న అధ్యాపక సంఘాలు

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల గుర్తింపు ప్రక్రియ ముగిసింది.. ఎంసెట్ కౌన్సెలింగ్‌కు సంబంధించి మొదటి విడత పూర్తయింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు తమ కాలేజీల్లో పనిచేసే అధ్యాపకుల సంఖ్యను తగ్గించుకుంటున్నాయి. ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు అనుబంధ గుర్తింపు(అఫ్లియేషన్) ప్రక్రియ సమయంలో అధ్యాపకులు విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఉండాల్సి ఉంటుంది. అలాగే కోర్సులు.. కోర్సులకు తగ్గట్టుగా అధ్యాపకులు విద్యార్థులకు అనుగుణంగా నిష్పత్తి మేరకు ఉండాల్సి ఉంటుంది. ఒక కోర్సును కొనసాగించాలంటే డిపార్ట్‌మెంట్ వారీగా ఒక ప్రొఫెసర్‌తో పాటు ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లు.. మరో 6 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉండాలి. అంటే ఒక డిపార్ట్‌మెంట్‌కు 9 మందికి తగ్గకుండా ఉండాలి. అలాగే మొత్తంగా కాలేజీలో ఉన్న విద్యార్థుల సంఖ్యను బట్టి ఒకటి నిష్పత్తి 20 ప్రకారం లెక్చరర్.. స్టూడెంట్ ప్రకారం ఉండాలి. అఫ్లియేషన్ వచ్చే వరకు రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు తమకు ఎంత మేరకు అధ్యాపకులు అవసరమో అంత మందిని కాలేజీల్లో రిక్రూట్ చేసుకున్నారు. అనుబంధ గుర్తింపు ప్రక్రియ పూర్తయి.. ప్రస్తుతం మొదటి విడత ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ కూడా పూర్తయిన నేపథ్యంలో కొన్ని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు తమ కాలేజీల్లోని అధ్యాపకులను తొలగిస్తున్నారు. ఇప్పటికే కొన్ని కాలేజీల్లో అధ్యాపకులను తొలగించారు. ఒక కాలేజీలో అఫ్లియేషన్ ప్రక్రియ కంటే ముందు 216 మంది లెక్చరర్లు ఉండగా.. ఇప్పుడు వారిలో 86 మందిని తొలగించినట్టు అధ్యాపక సంఘాలు ఆరోపిస్తున్నాయి. అలాగే మరొక కాలేజీలో 104 మంది అధ్యాపకులు అఫ్లియేషన్ కంటే ముందు ఉండగా.. గుర్తింపు వచ్చిన తరువాత సుమాఉ 23 మందిని తొలగించినట్టు చెబుతున్నారు. అలాగే ఒకే సంస్థకు చెందిన రెండు వేర్వేరుగా కొనసాగిన కాలేజీలు ఇప్పుడు ఒకే బ్రాంచ్‌లో విద్యార్థులను కొనసాగిస్తున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. తొలగించిన లెక్చరర్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని అధ్యాపక సంఘాలు డిమాండ్ చేస్తుండగా.. అనుబంధ గుర్తింపు ప్రక్రియ ముగిసిన తరువాత అధ్యాపకులను తొలగించిన కాలేజీ యాజమాన్యాలపై విద్యాశాఖ, జేఎన్‌టీయూ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## డిజిపి కార్యాలయంలో ఫ్లడ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు

### ట్విటర్‌లో డిజిపి అంజనీకుమార్ వెల్లడి

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో కొనసాగుతున్న వరదలపై డిజిపి అంజనీకుమార్ శనివారం ట్విటర్ ద్వారా స్పందించారు. వరదల వల్ల తలెత్తిన పరిస్థితులను ఎదుర్కొనేందుకు డిజిపి కార్యాలయంలో ప్రత్యేకంగా ఫ్లడ్ మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. చీఫ్ సెక్రటరీ శాంతి కుమారితో సమన్వయంతో వుంటూ ప్రతీ జిల్లా నుంచి వర్షాలపై పర్యవేక్షణ చేస్తున్నామని డిజిపి తెలిపారు. గ్రే హౌండ్స్ అదనపు డిజిపి విజయ్‌కుమార్, శాంతిభద్రతల అదనపు డిజిపి సంజయ్ కుమార్ జైన్‌లు డిజిపి కార్యాలయం నుంచి ఫ్లడ్ మానిటరింగ్ సెల్‌ను పర్యవేక్షిస్తున్నారని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు 2900 మందిని కాపాడి పునరవాస కేంద్రాలకు తరలించామని, భూపాలపల్లి జిల్లాలోని మోరంచపల్లిలో వరదల్లో చిక్కుకున్న వారిని ఆరు ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలతో కలిసి ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించి కాపాడామని ఆయన వెల్లడించారు. కాగా వరదల సమయంలో అత్యవసర పరిస్థితులు తలెత్తితేనే బయటకు రావాలని ప్రజలకు డిజిపి సూచించారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలో వరదల పరిస్థితి అదుపులోనే వుందని, మూసారాంబాగ్ వద్ద మూసీ నది వరద నీరు ప్రమాదకర స్థాయికి దిగువనే వుందని తెలిపారు. విద్యుత్ స్తంభాల వద్ద జాగ్రత్తగా వుండాలని, ఫ్లడ్ మానిటరింగ్ సెల్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వరదల పరిస్థితులను నిరంతరం సమీక్షిస్తున్నామని డిజిపి తెలిపారు.

# దేశంలోనే బెస్ట్ తెలంగాణ పోలీస్ వ్యవస్థ



గజ్వేల్‌లో ఎసిపి కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు మహమూద్‌అలీ, హరీశ్‌రావు తదితరులు

- శాంతిభద్రతల పటిష్టతతోనే రాష్ట్రం అభివృద్ధి
- పోలీసుల సంక్షేమానికి రూ.9,500 కోట్లు

గజ్వేల్, జులై 29, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నుండి శాంతి భద్రతలకు పెద్దపీట వేశామని హోం, జైలు, అగ్నిమాపక శాఖల మంత్రి మహమూద్‌అలీ పేర్కొన్నారు.

శనివారం గజ్వేల్ ఎసిపి కార్యాలయం, నియోజకవర్గ పరిధిలోని ములుగు, గౌరారం, గౌరారం రూరల్, కుకునూర్‌పల్లి నూతన పోలీస్‌స్టేషన్ల నిర్మాణానికి మంత్రి హరీశ్‌రావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ దేశంలోనే బెస్ట్ పోలీస్‌గా పేరుగాంచిందని కొనియాడారు. తెలంగాణ పోలీస్ వ్యవస్థకు ఎన్నో రివార్డులు, అవార్డులు వచ్చాయన్నారు.

శాంతిభద్రతల విషయంలో, నేరస్థుల విషయంలో తెలంగాణ పోలీసులు ఎన్నో విజయాలు సాధించారని, శాంతిభద్రతలు సవ్యంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. సిఎం కెసిఆర్ పోలీస్ వ్యవస్థను ఆధునీకరించి వనరులు సమకూర్చి అధునాతనమైన వాహనాలు ఇవ్వడం జరిగిందని, ప్రతి గ్రామంలో, పట్టణాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 60 శాతం సిసి కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు.

సిఎం కెసిఆర్ పోలీసుల సంక్షేమం కోసం రూ.9,500 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారన్నారు. తెలంగాణలో ఏ సమస్య ఉన్నా 24 గంటల్లో పోలీసులు పరిష్కరిస్తున్నారన్నారు.. ములుగు, గౌరారం, కుకునూర్‌పల్లి పోలీస్‌స్టేషన్లను 7వేల ఎస్ఎఫ్‌టి చదరపు అడుగుల్లో, గజ్వేల్ రూరల్ సర్కిల్ కార్యాలయం 2వేల ఎస్ఎఫ్‌టి, గజ్వేల్ ఎసిపి కార్యాలయం 5,500 ఎస్ఎఫ్‌టి చదరపు అడుగుల్లో నిర్మించనున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు.

కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజారాధాకృష్ణశర్మ, శాసనమండలి సభ్యులు డాక్టర్ వి.యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, సిద్దిపేట సిపి ఎన్.శ్వేతరెడ్డి, ఏసిపి రమేష్, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ కాలేజీలో ఘనంగా ప్రపంచ పెద్దపులి దినోత్సవం

**ములుగు, జులై 29, ప్రభాతవార్త:** పర్యావరణ రక్షణకు పెద్ద పులుల పాత్ర అత్యంత కీలకమని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్ఎం.డోబ్రియాల్ అన్నారు. ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి కార్యక్రమం శనివారం ములుగు ఫారెస్ట్ కాలేజీ, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్ఎం.డోబ్రియాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మారిన వాతావరణ పరిస్థితులు పర్యావరణ రక్షణకు ముప్పుగా మారాయని, ఉన్న అడవుల సంరక్షణ మాత్రమే దీనికి అనువైన పరిష్కారమని ఆయన అన్నారు. పులలను మనం కాపాడితే అవి అడవిని తద్వారా ప్రజలను కాపాడుతాయని తెలిపారు. ఈ విషయం ప్రతీ ఒక్కరు గ్రహించి ఇతరులను చైతన్యవంతం చేయాలన్నారు. ప్రాజెక్ట్ టైగర్ కార్యక్రమం ద్వారా దేశ వ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమాలు పులుల సంఖ్య పెరిగేందుకు దోహదపడ్డాయని, ప్రస్తుతం దేశంలో 3,167 పులులు ఉన్నాయని తెలిపారు. అడవికి రాజులా పులి వ్యవహార శైలి, ప్రవర్తన గురించి ఆసక్తికరమైన విషయాలను ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. అటవీ ప్రభావిత గ్రామాల పరిసరాల్లో జంతువులు, మనుషుల మధ్య సంఘర్షణ నివారణకు కృషి చేస్తున్నామన్నారు. పులుల ఆవాసాల్లో అలజడిని తగ్గించేందుకు కోర్ ఏరియాల్లో ఉన్న గ్రామాల తరలింపు ప్రక్రియను చేపట్టామని తెలిపారు. రాష్ట్ర స్థాయి అటవీ అధికారులు, ఉద్యోగులు ఫారెస్ట్ కాలేజీ, ఫారెస్ట్ అకాడమీ దూలపల్లి నుంచి ట్రైనీలు మొత్తం 400 మంది టైగర్ డే ఉత్సవాల్లో పాల్గొన్నారు. టైగర్ థీమ్‌గా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులు, ఉద్యోగులకు బహుమతులను అందించారు. అనంతరం అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వుల అభివృద్ధి, పురోగతిపై ఫీల్డ్ డైరెక్టర్లు వినోద్‌కుమార్, క్షితిజలు ఈ కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. పులుల రక్షణ కోసం అటవీ శాఖ తీసుకుంటున్న చర్యలపై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను కాలేజ్ డీన్ ప్రియాంక వర్గీస్ వారికి చూపిస్తూ వివరించారు. ఫారెస్ట్ కాలేజీలో కొత్తగా ప్రారంభిస్తున్న ఎంఎస్సీ (వైల్డ్ లైఫ్) బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిసిసిఎఫ్ (విజిలెన్స్) ఏలూసింగ్ మేరు, అడిషనల్ పిసిసిఎఫ్ (ఐటీ) వినయ్‌కుమార్, సిసిఎఫ్ రామలింగం, హైద్రాబాద్ సిసిఎఫ్ సైదులు, ఫారెస్ట్ అకాడమీ డైరెక్టర్ ఆశ, ఫారెస్ట్ కేలేజీ అధికారులు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ములుగు అటవీ కళాశాలలో ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న దృశ్యం

## భార్య హత్య కేసులో కాంగ్రెస్ నేత కుమారుడు వల్లభ్‌రెడ్డి అరెస్టు

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లాకు చెందిన రంగసాయి రెడ్డి కుమారుడు వల్లభరెడ్డి తన భార్యను హత్యచేశారన్న ఆరోపణలతో శనివారం నారాయణగూడ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి పోలీసుల విచారణలో విస్తుగొలిపే వివరాలు బయటపడ్డాయి. గుండెపోటు అని నమ్మించి భార్యను హాస్పిటల్‌లో అడ్మిట్ చేసిన నిందితుడు ఆమెను కొట్టి చంపినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోస్టుమార్టం నివేదిక ప్రకారం వల్లభ్‌రెడ్డి తన భార్య లహరితో హిమాయత్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. వీరికి తరుచూ గొడవలు జరుగుతుండేవి. ఇదే క్రమంలో ఆమెను గుండెపోటు కారణంతో ఒక హాస్పిటల్‌లో చేర్పించారు. అక్కడి చికిత్స పొందుతూ లహరి మృతి చెందారు. అనంతరం ఎవరికి అనుమానం రాకుండా అంత్యక్రియలను భర్త నిర్వహించారు. దినకర్మలో పదివేల మందికి భోజనాలు పెట్టారు. అయితే లహరి తల్లిదండ్రులు మృతదేహంపై గాయాలను గుర్తించారు. అనంతరం వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసు దర్యాప్తును ముమ్మరం చేసిన నారాయణగూడ పోలీసులు ఆమె మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. భార్యకు గుండెపోటని భర్త చెప్పారని కాని ఆమెకు శరీరంలో గాయాలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. పొట్టలో రక్తం చాలావరకు పోయింది. పోస్టుమార్టం నివేదికను పరిశీలించిన పోలీసులు వల్లభ్‌రెడ్డిని అరెస్టుచేసి లోతుగా దర్యాప్తు ప్రారంభించారు. లహరి తల్లిదండ్రులపై కూడా వల్లభ్‌రెడ్డి వత్తిడి తెచ్చినట్లు తెలుస్తున్నది. పోలీసులు వల్లభ్‌రెడ్డిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. వల్లభ్‌రెడ్డి సాక్ష్యాలు చెరిపివేశారని పోలీసులు పేర్కొన్నారు.

## విపత్తు విషయంలో ప్రభుత్వం తీరు దారుణం

### కోర్టు చెప్పినా స్పందించని ప్రభుత్వం

### కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి



గాంధీభవన్‌లో శనివారం ఫ్లడ్ రిలీఫ్ కో ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం ఇవ్వాలని కోర్టు చెప్పినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఫ్లడ్ రిలీప్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం కోదండరెడ్డి, సంగిశెట్టి జగదీష్‌ల నేతృత్వంలో జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రులు ప్రసాద్‌కుమార్, సంబానీ చంద్రశేఖర్, మాజీ విప్ అనిల్, నేతలు చామల కిరణ్‌రెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోదండరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విపత్తులపై రెండు కమిటీలు వేశామన్నారు. ఒక కమిటీ అన్ని ప్రాంతాలతో సమన్వయం చేసుకోవడానికి, రెండవది కేంద్ర కార్యాలయం నుంచి పర్యవేక్షించడానికి అన్నారు. విపత్తు విషయంలోన ప్రభుత్వం తీరు దారుణంగా ఉందన్నారు. పంటనష్టాన్ని అంచనా వేయాలని కోర్టు చెప్పినా ప్రభుత్వం నుంచి స్పందన లేదన్నారు. కాంగ్రెస్ పార్టీపక్షాన వ్యవసాయశాఖ మంత్రికి వినతి పత్రం అందించామన్నారు.

రాష్ట్రం మొత్తం అతలాకుతలం అయిందన్నారు. స్కూళ్లకు సెలవులు, ఉద్యోగులు కార్యాలయాలకు వెళ్లలేని పరిస్థితి అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సౌకర్యాలు అందడం లేదన్నారు. ఉచిత మందులు పంపిణీ చేసి గ్రామీణ ప్రజలను ఆదుకోవాలని కమిటీ కోరుతుందన్నారు. జరిగిన విపత్తు పట్ల ప్రజలకు అండగా నిలబడాలనే ముందుకు వెళ్తున్నామన్నారు. టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలయు అతీతంగా ఫ్లడ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని జిల్లాలో కాంగ్రెస్ శ్రేణులను అప్రమత్తం చేశామన్నారు. ములుగు లాంటి ప్రాంతాలు తీవ్రంగా నష్టపోయాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే నష్టపోయిన వారిని ఆదుకోవాలన్నారు.

టిపిసిసి ఉపాధ్యక్షుడు సంగిశెట్టి జగదీష్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ఫ్లడ్ రిలీఫ్ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల, జిల్లా స్థాయి నాయకులను అప్రమత్తం చేశామన్నారు. ఆహార ఏర్పాటు చేస్తున్నామని, మెడికల్ క్యాంపులు కూడా నిర్వహిస్తున్నామన్నారు. దీని కోసం టోల్ ఫ్రీ నెంబర్ 040 2460 2383, 2460 1254లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ఎంపి సోయం బాబురావును బిజెపి నుంచి సస్పెండ్ చేయాలి

### ఆయన వాఖ్యలపై లోక్‌సభ స్పీకర్, హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం : మాజీ ఎమ్మెల్సీ రాములు

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** తెలంగాణలో లంబాడీలను గిరిజన జాబితానుంచి తొలగించాలని లేదంటే మణిపూర్ తరహాలో పోరాటం చేస్తామని అదిలాబాద్ బిజెపి ఎంపి సోయం బాబురావు వాఖ్యలను ఖండిస్తున్నామని ఆయన్ను వెంటనే బిజెపి పార్టీనుంచి సస్పెండ్ చేయాలని ట్రైబర్ రిజర్వేషన్ పోరాట సమితి (టిఆర్‌పిఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మణిపూర్ తరహాలో తెలంగాణ రాష్ట్రంలో లంబాడీ గిరిజనుల మీద దాడులు చేస్తామని అనుచిత వ్యాఖ్యలు చేసి ఎంపి సోయం బాబురావు ప్రకటనను ఖండిస్తూ రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి దాదాపు 33 గిరిజన సంఘాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఈసందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ ఎంపి సోయంబాబురావును బిజెపి పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని అలాగే బంజారాల పట్ల బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి తన విధివిధానాలను ప్రకటించాల న్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో తన రాజకీయ స్వలాభం కోసం బాబురావు ప్రశాంతంగా ఉన్న రెండువర్గాల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఈయన్ను బిజెపి పార్టీ సస్పెండ్ చేయని పక్షంలో తాండాల్లో ఆపార్టీ నాయకులను తిరగనియ్యబోమని హెచ్చరించారు. ఈవిషయంపై త్వరలో లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామని అలాగే గిరిజన సంఘాల నాయకులందరితో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని రాములు నాయక్ పేర్కొన్నారు.




సమావేశంలో అభివాదం చేస్తున్న వివిధ గిరిజన సంఘాల నాయకులు

# సమస్యలు పరిష్కరించి పంచాయతీ సిబ్బంది సమ్మె విరమింపచేయాలి

### గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

### ముఖ్యమంత్రి కెసిఆర్‌కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని లేఖ

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకి ఆయన శనివారం లేఖ రాశారు. గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించి వారిని విధుల్లోకి తీసుకొని .. గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకో వాలని లేఖలో కోరారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు 18 మంది మరణించారని.. 10 మంది గల్లంతు అయ్యారని లేఖలో గుర్తు చేశారు. వందలాది సంఖ్యల పశువులు కొట్టుకుపోయాయని తెలిపారు. వరదలు, భారీ వర్షాల కారణంగా చెత్తపేరుకపోయి అపరిశుభ్ర పరిస్థితులకు దారి తీస్తుందన్నారు. చెత్త పేరుకు పోవడంతో డెంగ్యూ, మలేరియా, డయేరియా, చికెన్ గున్యా వంటి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారని గుర్తు చేశారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో గ్రామ పంచాయతీ కార్మికులే ప్రధానమన్నారు. గత 23 రోజులుగా గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మెలో కొనసాగుతున్నారని దీంతో అపరిశుభ్రం పెరిగి అంటువ్యాధులు పెరిగే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీల్లో స్వీపర్లు, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రిషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్స్, నర్సరీలు, వైకుంఠధామాలు పనిచేస్తున్న సుమారు 50,000 మంది ఉద్యోగులు తమ విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. గత 20 నుంచి 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న వీరికి ఉద్యోగాల క్రమబద్దీకరణ లేకపోవడం పనికి గుర్తింపు ఇవ్వకపోవడం కనీస వేతనాలు సైతం ఇవ్వడం లేదన్నారు. గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలని, కనీసం వేతనంత రూ. 19,500 చెల్లించాలని జీవో 51ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వారు సమ్మె చేస్తున్నారని కూనంనేని సీఎంకి రాసిన లేఖలో గుర్తు చేశారు. వారి సమస్యలు న్యాయబద్దమైనవని.. వాటిని పరిష్కరించి వారి సమ్మెను విరమింప చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎం కేసీఆర్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు.

# రేపు తెలంగాణకు కేంద్ర బృందం రాక

**వరద ప్రాంతాల్లో పర్యటించనున్న కేంద్ర బృందం**

**రాష్ట్రంలో వరద నష్టాలపై అమిత్‌షాకు వివరించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 29:** సోమవారం తెలంగాణకు కేంద్ర బృందం రానుంది.. వర్షాలు,వరదల ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందం పరిశీలించనుంది. వరదలతో ఏర్పడిన నష్టాలను అంచనా వేసి కేంద్రానికి నివేదిక ఇవ్వనుంది. శనివారం సాయంత్రం ఢిల్లీలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో కేంద్ర మంత్రి,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి సమావేశమయ్యారు. రాష్ట్రంలో వర్షాలు,వరదల పరిస్థితులపై ఆయనకు నివేదించారు. వరద నష్టాన్ని అంచనా వేసేందుకు రాష్ట్రానికి కేంద్ర బృందాన్ని పంపించాలని కోరారు. దీనికి స్పందించిన అమిత్‌షా కేంద్ర బృందాన్ని పంపించేందుకు ఆదేశాలు జారీ చేశారు. తర్వాత అమిత్‌షాతో తెలంగాణ బిజెపి నేతలు సమావేశమయ్యారు. బిజెపి తెలంగాణ ఇన్‌చార్జ్ తరుణ్ చుగ్, సునీల్ బన్సల్, ఎంపీ లక్ష్మణ్,డికె అరుణ, ఈటల రాజేందర్ సమావేశమయ్యారు. తెలంగాణలో తాజా రాజకీయ పరిణామాలపై అమిత్‌షాతో నేతలు చర్చించారు.

**బిజెపిలో చేరిన మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ**

రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఇది బిజెపితోనే సాధ్యమని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ రంగారెడ్డితో పాటు మరికొంతమంది నేతలు ఢిల్లీలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడిన కిషన్‌రెడ్డి... బిఆర్ఎస్ సర్కార్‌పై విమర్శలు కురిపించారు. కాంగ్రెస్,బిఆర్ఎస్,ఎంఐఎం మూడు పార్టీలు ఒక్కటేనని విమర్శించారు.

తడిసిన బొగ్గుతో..

## కెటిపిపిలో నిలిచిన విద్యుత్ ఉత్పత్తి

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త :** రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా విస్తృతంగా కురుస్తున్న వర్షాలతో కెటిపిపిలో విద్యుత్ ఉత్పత్తిలో అంతరాయం ఏర్పడింది. బొగ్గు తడిసిపోవడం, వ్యాగన్ల నుండి రాకపోవడం వంటి కారణాలతో భూపాలపల్లిలోని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టులో విద్యుత్ ఉత్పత్తి సగానికి పైగా నిలిచిపోయింది. సాంకేతిక సమస్యలతో రెండు రోజుల క్రితం 600 మెగావాట్ల ప్లాంట్‌ను షట్‌డౌన్ చేశారు. 500 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ప్లాంట్ నుండి కేవలం 350 మెగావాట్ల విద్యుత్‌ను మాత్రమే ఉత్పత్తి చేస్తున్నారు. భారీ వర్షాలకు బొగ్గు యార్డులోకి వరద నీరు చేరడంతో బొగ్గు అంతా తడిసిపోయింది. దీనికి తగినట్లుగా వర్షాల కారణంగా 12 రోజులుగా భూపాలపల్లి ఒసిసి2, ఒసిపి3, కెటిపిపికి చెందిన తాడిచర్ల ఓసీ నుండి కూడా బొగ్గు రావడం లేదు. ఓసీల వద్ద డంపు చేసిన బొగ్గు నిల్వలు కూడా అయిపోవడంతో కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్‌లో కొరత ఏర్పడింది. పవర్ ప్లాంట్‌లోని కోల్ యార్డుల్లో2 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నప్పటికీ వర్షాలతో తేమ శాతం పెరిగి విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది.

## క్రైస్తవుల ఆర్థిక సాయానికై దరఖాస్తులకు ఆహ్వానం

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త :** తెలంగాణలోని క్రైస్తవులకు ఆర్థిక సహాయం అందిచేందుకుగాను దరఖాస్తులను అహ్వానిస్తున్నట్లు క్రైస్తవ మైనార్టీల ఆర్థిక సహాయ సంస్థ తెలిపింది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో 100 శాతం సబ్సిడీతో లక్ష రూపాయలతో యూనిట్‌ను నెలకొల్పేందుకు ఆర్థిక సాయాన్ని అందించనున్నట్లు కార్పొరేషన్ ఎండి కాంతివెస్లీ తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో 1.50 లక్షల రూపాయల లోపు, పట్టణాల్లో 2 లక్షల రూపాయలోపు ఆదాయం కలిగి, 21 నుండి 55 ఏళ్ల వయసు ఉండాలన్నారు. సంస్థ వెబ్ సైట్‌లో ఈ నెల 31 నుండి అగస్టు 14వ తేదీ లోపుగా దరఖాస్తు చేసుకోవాలని తెలియచేశారు.

## ఘాటెక్కిన మసాలాల ధరలు

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త :** కూరగాయ ధరలు దిగిరావడం లేదు. అంతలోనే మసాలల ధరల ఘాటు నషాళానికి ఎక్కుతుంది. వాటి ధర అనేక రెట్లు పెరిగింది. దీంతో సామాన్యుల కిచెన్ బడ్జెట్ భారీగా పెరిగింది. సుగంధ ద్రవ్యాలలో జీలకర్ర అంత్యంత ఖరీదైంది. ప్రస్తుతం దీని ధర అనేక రెట్లు పెరిగింది. దీంతో పప్పు దినుసుల్లో జీలకర్ర మాయమైపోయింది. జీలకర్రతో పాటు, మెంతులు, యాలకులు, కారం, పసుపు, కొత్తిమీర కూడా చాలా ఖరీదయ్యాయి. కొన్ని నెలల క్రితం వరకూ మార్కెట్‌లో జీలకర్ర కిలో 200 రూపాయలు ఉండేది. ఇప్పుడు దాని ధర కిలో 700 రూపాయలు దాటింది. పసుపు కూడా ఖరీదైనదిగా మరింది. దీని ధర 13 ఏళ్ల గరిష్టానికి చేరుకుంది. నెల రోజుల్లోనే పసుపు ధర 42 శాతం పెరుగుదల నమోదైంది. దీని ధర మూడు నెలలో 76 శాతం పెరగడం గమనార్హం. కిలో పసుపు ధర 120 రూపాయల ఉండగా ఇప్పుడు 180 రూపాయలకు, 250 రూపాయలు ఉండే సోపు 500 రూపాయలకు, 1,000 రూపాయలు ఉండే ఏలకులు 1,300 రూపాయలు, రెడ్ చిల్లీ 150 రూపాయల నుండి 280 రూపాయలకు పెరిగినట్లు మార్కెట్ వర్గాలు వెల్లడించాయి.

## నందిని పాల ధర పెంపు

ఆగస్టు 1 నుండి అమలు

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త :** నందిని పాల ధరను పెంచుతూ కర్నాటక మిల్క్ ఫెడరేషన్ నిర్ణయించింది. లీటరుకు 3 రూపాయలు చొప్పున పెంచింది. నందిని పాలు లీటర్ 42 రూపాయలు కాగా అది 45 రూపాయలు కానుంది. రైతుల పాడి పరిశ్రమను ప్రోత్సహించేందుకు లీటరుకు అగస్టు 1వ తేదీ నుండి 3 రూపాయలు పెంచుతున్నట్లు కర్నాటక మిల్క్ ఫెడరేషన్ అధ్యక్షులు భీమానాయక్ స్పష్టం చేశారు. పెంచిన పాల ధర రైతుకలే ఇస్తామని చెప్పారు. పాడి ఉత్పత్తి తగ్గిపోవడంతో పాటు, ఇదే సమయంలో దాణా ధర బాగా పెరిగిందన్నారు. పాడి పశువుల పెంపకాన్ని రైతులు తగ్గించిన కాణంగా పాల ఉత్పత్తి పడిపోయిందని చెప్పారు. చాలా ఏళ్లుగా నందిన నెయ్యిని తిరుపతి వెంకన్న ఆలయానికి సరఫరా చేసే వాళ్లమని, గత ఏడాది నుండి ఈ సరఫరాను నిలిపివేశామన్నారు.

## నల్లమల, శేషాచల అభయారణ్యాల మధ్య కారిడార్

పెద్దపులుల రాకకు మార్గం సుగమం:

ఎపి మంత్రి పెద్దిరెడ్డి

**తిరుపతి,జులై 29ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో నల్లమల, శేషాచల అభయారణ్యాలను కలుపుతూ కారిడార్ ఏర్పాటుతో నల్లమలలో ఉన్న పెద్ద పులులు ఇక్కడకు రావడానికి వీలుంటుందని, చిరుతలు,పెద్దపులులు ఉండే విధంగా ఏర్పాటుతో అటవీసంరక్షణకు దోహదపడుతుందని రాష్ట్ర అటవీ భూగర్భగనుల శాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. మనరాష్ట్రం పులుల సంరక్షణలో గణనీయంగా అభివృద్ధి సాధించిందని, శేషాచల నల్లమల అభయరణ్యాలను కలుపుతూ కారిడార్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. శనివారం 50వ గ్లోబల్ టైగర్ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. తిరుపతి ఎస్వీ జంతుప్రదర్శనశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ ఎంపిపి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, పిసిసిఎఫ్ మధుసూధన్‌రెడ్డి, అడిషనల్ పిసిసిఎస్ శాంతిప్రియపాండే, సిసిఎఫ్ నాగేశ్వర రావు, జూపార్కుక్యూరేటర్ సి.సెల్వంతో కలసి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.

2010లో 45పులులుఉండగా నేడు80కిపైగా ఉన్నాయన్నారు.పులులు పెరగడం వల్ల అటవీసంపద దోచుకునే వారికి భయం ఉంటుందన్నారు. గత 12సంవత్స రాల ముందు అటవీశాఖా మంత్రిగా ఉన్న సమయంలో పులుల లెక్కింపుకు శ్రీశైలంలో చిన్నపాటి లాబ్‌పింగర్ ఆధారంగా చేసేవారని, ఇప్పుడు శాస్త్రీయంగా ఖచ్చితంగా లెక్కించడానికి స్టిల్,వీడియో,డ్రోన్ వంటి కెమెరాలు ఉన్నాయన్నారు. శేషాచలంఅడవుల్లో నేడు పెద్దపులులు లేవని, అయితే మామండూరు గెస్ట్ హౌస్‌లో బ్రిటీష్‌వాళ్ల పెద్దపులిని వేటాడినట్లు రికార్డులు చెబుతున్నాయన్నారు.

# జావేద్ అక్తర్‌కు సినారె పురస్కారం

**సినారె స్మృతివనం త్వరలో పూర్తి : విద్యాసాగర్**

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జులై 29, ప్రభాతవార్త:** జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, డా. సి.నారాయణరెడ్డి ఎన్నోయేళ్ల అక్షరసేద్య సాహిత్యంలో విశ్వంభర అనే పంట మొలిచిందని, ఆపంటతోనే ఆయనకు సాహిత్య జ్ఞానపీఠ పురస్కార బంగారు పంటను ప్రభుత్వం అందించిందన్న మహారాష్ట్ర పూర్వ గవర్నరు చెన్నమనేని విద్యాసాగర్‌రావు అన్నారు. ఆయన విశ్వంభర కావ్యంలో ఈ సృష్టి రహస్యాన్ని సమన్వయపరుస్తూ చాలా స్పష్టంగా వ్రాసారని, నేను పుట్టకముందే నానెత్తిపైన నీలితెర, నాకాళ్ల కింద ధూళిపొర అని మొదలుపెట్టారని, మధ్యనున్న మనిషి తాత్విక/ ఆధ్యాత్మికం, వైజ్ఞానికం, సాంస్కృతికం/ కళాత్మకమనే మూడు సాధనాలతో ముందుకుపోవాలంటూ కవితా రచనలు చేశారన్నారు. సినారె కవితాధార ప్రపంచవ్యాప్తంగా విస్తరించిందన్న దాన్ని విశ్వంభర మూలమన్నారు. మానవులంతా విశ్వంభరులు, నటులు మాత్రమేకాక ప్రేక్షకులమని, నటించి సంతోషపడాలని, జీవితమే ఒక విచిత్రమని విశ్వంభరలో స్పష్టంగా విశదీకరించారన్నారు. మనిషి మట్టిలో కలిసిపోతాడు కానీ అక్షరం మాత్రం నక్షత్రమై ప్రకాశిస్తుందన్నారు. సినారె సాహిత్యం, పాటమీద పరిశోధనలు చేయాల్సిన అవసరముందన్నారు. సినారె పేరిట తమ ఊరిలో స్మృతిభవన నిర్మాణం త్వరలో పూర్తిచేయనున్నట్లు విద్యాసాగర్‌రావు ప్రకటించారు.

శ్రీమతి సుశీలా నారాయణరెడ్డి ట్రస్టు, హైదరాబాద్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, పద్మభూషణ్ డా. సి.నారాయణరెడ్డి 92వ జయంత్యుత్సవం, ప్రముఖ కవి, హిందీ సినీగీత రచయిత, స్క్రీన్‌ప్లే రైటర్ పద్మభూషణ్ డా. జావేద్ అక్తర్‌కు విశ్వంభర డా. సి.నారాయణరెడ్డి జాతీయ సాహిత్య పురస్కారం ప్రదానోత్సవం, డా. సి.నారాయణరెడ్డి కొత్త పుస్తకం సమన్వయం ఆవిష్కరణ, సాంస్కృతిక కార్యక్రమంలో తెలంగాణ సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు, కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత దీపికారెడ్డి, ఆమె శిష్యబృందంచే డా. సి.నారాయణరెడ్డి రచించిన గీతాల నృత్యాభినయం, జీవనచిత్రరేఖలతో చిత్రాల బయోగ్రఫీ ప్రదర్శనలు కన్నులపండువగా జరిగాయి. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా మహారాష్ట్ర పూర్వ గవర్నర్ సిహెచ్.విద్యాసాగర్‌రావు, విశిష్ట అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకారశాఖల మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, రాజ్యసభ పూర్వసభ్యుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఆత్మీయ అతిథులుగా దీపక్, మనస్విని, వరణ్యరెడ్డి, లయచరణ్‌రెడ్డి, ట్రస్టు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్యలు, సభా సమన్వయకర్తగా కేంద్రసాహిత్య అకాడమీ బాలసాహితీ పురస్కార గ్రహీత డా. పత్తిపాక మోహన్ తదితరులు పాల్గొని డా. సి.నారాయణరెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘననివాళులర్పించారు. అనంతరం ముఖ్యఅతిథి సిహెచ్.విద్యాసాగర్‌రావు, మంత్రి నిరంజన్‌రెడ్డి, డా. కె.వి.రమణాచారి తదితర అతిథుల చేతులమీదుగా డా. సినారె 92వ జయంతిని పురస్కరించుకొని 5సార్లు జాతీయ పురస్కారం, పద్మశ్రీ, పద్మభూషణ్, ఫిలిమ్‌ఫేర్ అవార్డు, డాక్టరేట్ తదితర ప్రతిష్టాత్మక పురస్కారాలను అందుకున్న డా. జావేద్ అక్తర్‌ను ఘనంగా శాలువా, పుష్పమాల, జ్ఞాపిక, ప్రశంసాపత్రం సత్కరించి ప్రతిష్టాత్మక విశ్వంభర డా. సి.నారాయణరెడ్డి జాతీయ సాహిత్య పురస్కారం, 5లక్షల రూపాయల చెక్కును ప్రదానంచేసి శుభాకాంక్షలు తెలిపి ఇది యావత్ భారతదేశానికి ముఖ్యంగా తెలుగురాష్ట్రాలకు గర్వకారణమన్నారు. అనంతరం మంత్రి నిరంజన్‌రెడ్డి తదితర అతిథుల చేతులమీదుగా డా. సి.నారాయణరెడ్డి కొత్త పుస్తకం సమన్వయంను ఆవిష్కరింపజేశారు.




జావేద్ అక్తర్‌కు విశ్వంభర సి.నారాయణరెడ్డి జాతీయ సాహిత్య పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న విద్యాసాగరరావు, నిరంజన్‌రెడ్డి, కె.వి.రమణాచారి, లక్ష్మీప్రసాద్, చెన్నయ్య, సినారె కుటుంబసభ్యులు తదితరులు

అధ్యక్షోపన్యాసంలో డా. కె.వి.రమణాచారి ఈరోజు సినారె తెలుగుదనానికి, భాషకు, సాహిత్యానికి, సంస్కృతికి ప్రతీక, జయపతాక అన్నారు. ఆయనతో సరితూగే జావేద్ అక్తర్‌కు ప్రతిష్టాత్మక విశ్వంభర డా. సి.నారాయణరెడ్డి జాతీయ సాహిత్య పురస్కారం ప్రదానం చేయడం ఎంతో సబబు, సందర్భోచితంగా ఉందని పురస్కార స్వీకర్తను అభినందించారు. డా. జె.చెన్నయ్య కార్యక్రమ నేపథ్యాన్ని వివరించారు. మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ సినారె గొప్ప ప్రగతిశీల మానవతావాది అని కొనియాడారు.

యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ సినారెతో తనకున్న అనుబంధాన్ని, సంబంధాలను నెమరువేసుకుంటూ రాజ్యసభలో ఆయన ధోరణిని వివరించారు. సినారె స్మృతిభవనాన్ని ప్రభుత్వం వెంటనే పూర్తిచేయాలని కోరుతూ ఈ సందర్భంగా పూర్వ భారతదేశ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు సందేశాన్ని చదివి వినిపించారు.

చివరిగా విశ్వంభర పురస్కార గ్రహీత డా. జావెద్ అక్తర్ తన స్పందనలో ఇంతటి మహా సాహిత్యమూర్తి రచనలు తాను ఇప్పటివరకు చదవే అదృష్టం కలుగలేదని, ఆయన రచనలను ఇంగ్లీషు, హిందీ భాషలో తర్జుమా చేయాలని సూచిస్తూ, అవి తనలాంటి పాఠకులకు చదువుకొనే అవకాశాన్ని కల్పిస్తాయని, వాటిని ఉర్దూలో అనువదించి ఉర్దూ పాఠకులకు కూడా అందిస్తానని ప్రకటిస్తూ ఈ ప్రతిష్టాత్మక జాతీయ అవార్డుకు ఎంపిక చేసిన ట్రస్టుకు కృతజ్ఞతలు తెలిపారు.



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సిద్దిపేట అక్కెన్నపల్లి వాగు ప్రవాహం పెరిగి జలకళ సంతరించుకున్న సందర్భంగా పూజలు నిర్వహిస్తున్న మంత్రి హరీశ్‌రావు

## ఫిల్మ్ చాంబర్‌కు రసవత్తర పోటీ

నేడు జరగనున్న ఎన్నికలు

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త :** తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. ఈ నెల 30వ తేదీ ఆదివారం ఈ ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 8 గంటల నుండి ఓటింగ్ ప్రారంభం కానుండగా, మధ్యాహ్నం 3 గంటల వరకూ పోలింగ్ కొనసాగనుంది. అదే రోజు సాయంత్రం 4 గంటలకు కౌంటింగ్ ప్రారంభించి సాయంత్రం 6 గంటలకు ఫలితాలను విడుదల చేయనున్నారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు హైదరాబాద్‌లోని ఫిల్మ్ చాంబర్ కార్యాలయంలో చేశారు. ఫిల్మ్ చాంబర్‌కు జరిగే ఎన్నికల్లో ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, సి కల్యాణ్ ప్యానెలకు మధ్య పోటీ హాట్ హాట్‌గా మారింది. గత వారం రోజులుగా హోరా హోరీగా సాగిన ప్రచారానికి తెరపడగా, ఆదివారం జరిగే ఓటింగ్‌కు ఇరు వర్గాలు సిద్ధమయ్యాయి. కాగా ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్‌లో నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు, స్టూడియో అనే నాలుగు సెక్టార్లు ఉన్నాయి. చాంబర్‌లో మొత్తం సభ్యులు 1,500 మంది ఉండగా, దాదాపు 900 మంది వరకూ ఓటింగ్‌లో పాల్గొనే అవకాశం ఉందని ఫిల్మ్ పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి.

## నా మాటలు మార్చేశారు

సిబిఐపై అజయ్‌కల్లం ఆరోపణలు

హైకోర్టులో పిటిషన్.. వివేకా హత్య కేసు

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. వివేకా హత్య కేసును విచారిస్తున్న సి బిఐపై ఎపి మాజీ చీఫ్ సెక్రటరీ అజయ్ కల్లం తెలంగాణ హైకోర్టులో శనివారం నాడు పిటిషన్ దాఖలు చేశారు. వివేకా హత్య కేసులో తన వాంగ్మూలం తీసుకున్న స మయంలో తాను చెప్పిన విషయాలను కాదని సిబిఐ అధికారులు ఏవేవో అంశాలను తమ ఛార్జిషీట్‌లో పేర్కొన్నారని అజయ్ కల్లం తన పిటిషన్‌లో వెల్లడించారు. 2023 ఏప్రిల్ 23వ తేదీన సిబిఐ అధికారు లు తన వాంగ్మూలం నమోదు చేసిందని, వివేకా హత్య జరిగిన రోజున ఏం జరిగిందనే దానిపై తనకు తెలిసిన విషయాల ను వివరించానని ఆయన తెలిపారు. 2019 మార్చి 15వ తేదీన ఉదయం జగన్ నివాసంలో మ్యానిఫెస్టో సమావేశం ప్రారంభమ య్యిందని, ఈ సమావేశం మొదలైన గంట్నర తరువాత అటెండర్ వచ్చి డోర్ కొ ట్టారని అజయ్ కల్లం తెలిపారు. దీంతో జగన్ ఓఎస్‌డి కృష్ణమోహన్ రెడ్డి బయటకు వెళ్లి, తిరిగివచ్చి జగన్‌కు ఏదో చెప్పార ని అజయ్ కల్లం తెలిపారు. ఆ తరువాత జగ న్ షాక్‌కు గురైనట్లుగా లేచి చిన్నాన చనిపోయారని చెప్పారని అజయ్ కల్లం హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో వివరి ంచారు. ఇదే విషయాన్ని తాను సిబిఐకి ఇచ్చిన వాంగ్మూలంలో వెల్లడించానని, అంతకు మించి మరేమి చెప్పలేదని ఆయన వెల్లడించారు. జగన్ భార్య భారతి ప్రస్తావన కానీ, ఇతర అంశాలను కానీ తాను సిబిఐకి వె ల్లడించలేదని, కనీసం వాటి ప్రస్తావన కూడా తేలేదని ఆయన తెలిపారు. అయితే వివేకా హత్య కేసులో సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో తాను చెప్పని అంశాలు అనే కం వున్నాయని, వీటిని చూస్తే సిబిఐ అబద్ధాలు ఆడుతున్నట్లుగా వుందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో వివేకా హత్య కేసును తప్పుదోవ పట్టిస్తున్నట్లుగా వుంద ని ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో తన వాంగ్మూలం అంశానికి సంబంధించి తాను చెప్పని వివరాలను కొట్టి వేయాలని ఆయ న హైకోర్టును కోరారు.

# న్యాయవాదులకు నిరంతర అధ్యయనం అవసరం



**ఎపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శివసాయి**

**విజయనగరం, జులై 29 ప్రభాతవార్త :** న్యాయవాదులకు నిరంతర అధ్యయనం అవసరమని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శివసాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జిల్లా బార్‌అసోసియేషన్ సహకారంతో స్థానిక తోటపాలెం సాయి బాలాజీ పంక్షన్ హాల్‌లో వివిధ న్యాయపరమైన అంశాలపై న్యాయవాదులకు శనివారం సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ శివసాయి మాట్లాడుతూ కొత్త చట్టాలు, కొత్త కొత్త తీర్పులపై న్యాయవాదులు అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యువ న్యాయవాదులు ఈ అంశంపై దృష్టి పెట్టాల్సి ఉందని సూచించారు. సీనియర్ న్యాయవాదులు తాము సముపార్జించిన అనుభవాన్ని, జ్ఞానాన్ని ఇతురులతో పంచుకోవాలని కోరారు. న్యాయవాదులకు శనివారం సెమినార్ నిర్వహించారు.ఈ సెమినార్‌కు ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ శేషసాయి మాట్లాడుతూ, కొత్త చట్టాలు,కొత్త కొత్త తీర్పులపై న్యాయవాదులు అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ముఖ్యంగా యువ న్యాయవాదులు ఈ అంశంపై దృష్టి పెట్టాల్సి ఉందని సూచించారు. సీనియర్ న్యాయవాదులు తాము సముపార్జించిన అనుభవాన్ని, జ్ఞానాన్ని ఇతరులతో పంచుకోవాలని కోరారు. న్యాయవాదులకు అవగాహన కల్పించే లక్ష్యంతో సెమినార్‌ల నిర్వహణలో దేశంలోనే అంధ్రప్రదేశ్, మహరాష్ట్ర బార్‌కౌన్సిళ్లు అత్యంత చురుకైన పాత్ర పోషిస్తున్నాయని అభినందించారు. ఇలాంటి సెమినార్‌లను తరుచుగా నిర్వహించాల్సిన అవసరం ఉందని సూచించారు. సెమినార్‌లను సద్వినియోగం చేసుకోవాలని న్యాయవాదులను కోరారు. హైకోర్టు న్యాయమూర్తి, జస్టిస్ దుపవేల వెంకటరమణ మాట్లాడుతూ సెమినార్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఇటువంటి సెమినార్‌లను తరుచుగా నిర్వహించాని కోరారు.

ప్రతీరోజూ వివిధ కోర్టుల్లో సరికొత్త తీర్పులు వస్తుంటాయని, వాటిపై దృష్టి పెట్టాలని, అధ్యయనం చేయాలని సూచించారు. జడ్జిలుగా ఎంపికయ్యేవారిలో విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల న్యాయవాదుల సంఖ్య తక్కువగా ఉంటోందన్నారు. వీరు తమ ఆంగ్ల భాషా నైపుణ్యాన్ని పెంచుకోవాలని కోరారు. దీనికోసం ఆంగ్ల దినపత్రికలను క్షణ్ణంగా చదవాలని చెప్పారు. న్యాయవాదులు తమ దగ్గరకు వచ్చే కక్షిదారుల నుంచి పూర్తి సమాచారాన్ని తీసుకోవాలని సూచించారు. రాష్ట్రబార్ కౌన్సిల్ ఛైర్మన్ గంటా రామారావు మాట్లాడుతూ విజయనగరం జిల్లా కళలకు పుట్టినిల్లు అని, న్యాయవాదుల్లో కూడా ఎతో మంది కళాకారులు ఉన్నారన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ న్యాయపరమైన అంశాలపై సంపూర్ణ అవగామన కలిగించేందుకు ఇటువంటి సెమినార్‌లు దోహదం చేస్తాయన్నారు. యువ న్యాయవాదులకు,న్యాయ విద్యార్థులకు చాలా ఉపయోగపడతాయన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీనియర్ న్యాయవాదుల నుంచి కూడా యువ న్యాయ వాదులు ఎంతో నేర్చుకోవాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయ మూర్తులు జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు, జస్టిస్ చీకటి మానవేందర్‌నాద్‌రాయ్, జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి ప్రసంగించారు. కార్యమ్రంలో పలువురు జిల్లా న్యాయ మూర్తులు, జిల్లా బార్ అసోసియేషన్ నాయకులు, వివిధ బార్ అసోసియేషన్ల నాయకులు, ప్రతినిధులు, సీనియర్ న్యాయవాదులు, పెద్దసంఖ్యలో జిల్లా న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఉగ్ర గోదారి!

≫ భారీ స్థాయిలో నీటిని ప్రవహించడంతో రహదారులన్ని భారికేడ్లతో దిగ్బంధం చేసి బందోబస్తు ఏర్పాటు చేశారు. భద్రాచలం -దుమ్ముగూడెం, చర్ల వైపు, భద్రాచలం - కూనవరం రహదారులు పూర్తిగా స్థంభించిపోవడంతో ప్రజారవాణా స్థంభించిపోయింది. తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో ఉన్న ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దుల్లో రాకపోకలు స్థంభించిపోయాయి. ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామాల్లో నిత్యావసర వస్తువుల కొరకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముంపు మండలాలైన కూనవరంలో శబరి ఉప్పొంగడంతో ఇటు గోదావరి, అటు శబరి నదుల వరద ఉధృతికి భద్రాచలం నుండి కూనవరం వరకు జాతీయ రహదారిపైకి అనేక చోట్ల వరద నీరు చేరుకుని గ్రామాలకు గ్రామాలు రహదారి సంబంధాలు తెగిపోయాయి. శబరి నది మరింత ఉప్పొంగడంతో కూనవరం, వీ.ఆర్.పురం మధ్యలో ఉన్న వారధిపై నుండి వరద నీరు ప్రవహిస్తుంది.

గోదావరి బేసిన్‌లోని లక్ష్మీబ్యారేజ్ వద్ద వరద ఉధృతి తగ్గినది. లక్ష్మీబ్యారేజీ పూర్తి స్థాయి గేట్లు 85ను తెరిచి 10,43,840 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అయితే ఉదయంతో పోల్చుకుంటే సాయంత్రం 6 గంటలకు నెమ్మదించి సుమారు 1.3 మీటర్ల ఎత్తు తగ్గి ప్రవహిస్తుంది. అదేవిదంగా పేరూరు వద్ద కూడా వరద ఉధృతి తగ్గడంతో అర్ధరాత్రి వరకు గోదావరి వద్ద వరద 58 అడుగుల వరకు పెరిగి అనంతరం నీటి ప్రవాహం తగ్గే సూచనలు ఉన్నట్లు అధికారులు తెలియజేస్తున్నారు. శనివారం నాడు వరద ప్రభావిత ప్రాంతాలైన భద్రాచలం, బూర్గంపహాడ్ మండలాల్లో స్థానిక మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ప్రభుత్వ విఫ్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు, ఎంపీలు నామా నాగేశ్వరరావు, మాలోత్ కవిత, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధు, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, తదితరులు పర్యటించారు.

**హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే నిర్వహించిన జిల్లా మంత్రి పువ్వాడ**

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో జిల్లామంత్రి పరిస్థితి ఇటు ఖమ్మం, అటు భద్రాద్రి మధ్యలో వరదలు .. అన్న చందాన తయారైంది. ఏ క్షణం ఎక్కడ ఉండాల్సి వస్తుందో ఆయనకే అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. అటు చూస్తే సొంత నియోజకవర్గంలో మున్నేరు ముంపు .. ఇటు చూస్తే యావత్తు రాష్ట్ర ప్రజలకు ఆందోళన కలిగించే గోదావరి ముంపుతో కంటి మీద కునుకు లేని రాత్రుళ్ల గడుపుతున్నారు. శనివారం నాడు భద్రాచలం చేరుకున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, వరదల సహాయక చర్యల ప్రత్యేకాధికారి అనుదీప్, జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, ఎస్పీ వినీత్, ఏఎస్పీ పారితోష్ పంకజ్ వంటి అధికారులతో సమావేశం నిర్వహించి భద్రాచలంలోని బ్రిడ్జిపై నుండి గోదావరి ఉధృతిని సందర్శించి అనంతరం కరకట్టపై ఉన్న స్లూయిస్‌లను పరిశీలించి అదికారులకు తగు సూచనలు చేశారు.

భద్రాచలం నుండి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించడానికి రోడ్డు మార్గాలు జలదిగ్బంధం కావడంతో వరదల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎన్‌డీఆర్ఎఫ్ హెలికాప్టర్‌లో భద్రాచలం నుండి చర్ల వరకు ఏరియల్ సర్వే నిర్వహించారు. చర్లలో ఏర్పాటు చేసిన హెలిఫ్యాడ్ గ్రౌండ్ నందు దిగి అక్కడ నుండి చర్లలోని ముంపు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ముంపు ప్రాంత ప్రజల్లో మనోధైర్యం కల్పించారు. అదేవిదంగా తానే స్వయంగా పునరావాస కేంద్రాల్లో ఆహారం వడ్డించి మీకు అండగా ప్రభుత్వం ఉంది ... మీ కష్టాల్లో మేముంటాం అని మనోధైర్యం కల్పించారు.

అనంతరం అక్కడి నుండి బూర్గంపహాడ్ మండలం ఐటీసీ పీఎస్‌పీడీ గెస్ట్‌హౌస్‌కు చేరుకుని మండలంలో పర్యటిస్తున్న ఎంపీల బృందం,అధికారులతో సమావేశమై వరద నష్టంపై సమీక్ష నిర్వహించారు. వరద ఉధృతి మరింత పెరిగిన తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వరదల అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తగు సూచనలు చేశారు.

**అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ ప్రజాప్రతినిధుల విమర్శల వార్**

వరదలను ఎదుర్కోవడంలో ప్రభుత్వం విఫలమైందని, ప్రభుత్వం మొద్దు నిద్ర వలనే రాష్ట్ర వ్యాప్తంగా భారీ స్థాయిలో ప్రాణనష్టం జరిగిందని సీఎల్పీ నేత మల్లుభట్టి విక్రమార్క భద్రాచలం వరద ప్రభావిత పర్యటన సందర్భంగా ఆరోపించారు. కేసిఆర్ ప్రభుత్వం, బీఆర్ఎస్ నాయకులు అవినీతిలో కూరుకుపోయి అధికారులను వారి సొంత పనులను పనిచేయించుకుంటూ పాలన గాలికి వదిలేశారని విమర్శించారు.

భద్రాద్రి రాముడిని, భద్రాద్రి ప్రజలను బూటకపు వాగ్దానాలతో సీఎం మోసం చేశాడని, స్థానిక మంత్రి వరద ప్రభావిత ప్రాంతాల్లో సమస్యలను గాలికి వదిలి సమీక్షలతో కాలక్షేపం చేస్తున్నారని ఆరోపించారు. రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్‌దేనని, ఇందిరమ్మ ప్రభుత్వంలో భద్రాద్రి అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని అన్నారు. ప్రతిపక్ష నాయకుడి విమర్శలపై స్థానిక మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్పందిస్తూ ... వరదలను సమర్థవంతంగా ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం ఎదుర్కొంటుందని, కేసిఆర్ అనుక్షణం వరదలపై ఆరా తీస్తూ సూచనలు చేస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష నాయకులు గుర్తుకువచ్చినప్పుడు వరదల్లో సమయంలో సుడిగాలి పర్యటనకు వచ్చి అర్థరహితమైన విమర్శలు చేయడం అలవాటైపోయిందని, రాత్రుళ్ళు, పగళ్ళు నిద్రాహారాలు మాని ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకుంటూ సమర్థవంతంగా పనిచేస్తున్న అధికారులపై నోరు పారేసుకోవడం పద్ధతి కాదని అన్నారు.

## నేటి నుంచి రైల్వే అభివృద్ధి పనులు

**పలు రైళ్లు రద్దు..**

**గుంతకల్లు రైల్వే, జులై 29 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే, హైదరాబాద్ డివిజన్ పరిధిలో జరుగుతున్న మౌలిక సదుపాయాల కల్పన, నిర్వహణ పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లను ఈనెల 30వ తేదీ (నేటి నుంచి) రద్దు చేయడంతోపాటు మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కాచిగూడ నుంచి నిజామాబాద్ వెళ్లే నంబర్ 07596 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఆదివారం నుంచి ఆగస్టు 6వ తేదీ వరకు రద్దు చేశారు. నిజామాబాద్ నుంచి కాచిగూడ వెళ్లే నంబర్ 07593 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈనెల 31వ తేదీ సోమవారం నుంచి ఆగస్టు 6వ తేదీ వరకు రద్దు చేశారు.

డోన్డు నుంచి నిజామాబాద్‌కు వెళ్లే నంబర్ 11409 ఎక్స్ ప్రెస్ రైలును ఈనెల 31 నుంచి ఆగస్టు 6వ తేదీ వరకు, నిజామాబాద్ నుంచి పంఢార్‌పూర్‌ల మధ్య తిరిగే నంబర్ 01413 ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 1 నుంచి ఆగస్టు 7వ తేదీవరకు, ముద్ఖేడ్- నిజామా బాద్- ముద్ఖేడ్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. ఆగస్టు 1, కర్నూల్ నుంచి సికింద్రాబాద్‌కు బయలుదేరే నంబర్ 17024 తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ నిర్ణీత సమయం కంటే గంటన్నరపాటు ఆలస్యం గాను, ఆగస్టు 2,3,6 తేదీల్లో గుంతకల్లు నుంచి బోధన్‌కు బయలుదేరే నంబర్ 07671 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు నిర్ణీత సమయం కంటే రెండు గంటలు ఆలస్యంగా బయలుదేరుతుందని రైల్వే వర్గాల సమాచారం.



# ప్రధాన ఆకర్షణగా నిలవనున్న అన్నాచెల్లెల అనురాగం

మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ అవైటెడ్ మెగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భోళాశంకర్.. స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రంలో తమన్నా భాటియా హీరోయిన్‌గా నటిస్తుండా, చిరంజీవి సోదరిగా కీర్తి సురేష్ నటిస్తున్నారు. రామబ్రహ్మం సుంకర ఈ భారీ బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తున్నారు. రెండు రోజుల క్రితం విడుదలైన ఈసినిమా ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది. ఇప్పటివరకు 14.5 ఎం ప్లస్ వ్యూస్‌తో వీడియో టాప్ ట్రెండింగ్‌లో ఉంది.. చిరంజీవి స్వాగ్ అద్భుతమైన స్క్రీన్ ప్రెజెన్స్, పవర్‌ఫుల్ డైలాగ్ డెలివరీ అభిమానులు, మాసెస్ ఎంతగానో ఆకట్టుకున్నాయి.. భోళాశంకర్ యాక్షన్ మాస్ ఎలిమెంట్స్ ఎక్కువగా ఉంటాయని ట్రైలర్ ద్వారా అర్థమవుతోంది.. అయితే ఫ్యామిలీ ఆడియెన్స్‌కి నచ్చే అంశాలు ఈ సినిమాలో ఉన్నాయి. అన్నచెల్లెల బంధం సినిమాకు ప్రధాన ఆకర్షణగా ఉండనుంది.. అన్నాచెల్లెలుగా చిరంజీవి, కీర్తిసురేష్ సీక్వెన్సులు సినిమాకు బలంగా నిలుస్తాయి.. వీరిద్దరూ బ్యూటిఫుల్ కెమిస్ట్రీని పంచుకున్నారు.. ఈ రెండు పాత్రల మధ్య హ్యూమర్ డ్రామా భావోద్వేగాలు ఉంటాయి. అనిల్ సుంకర ఏకేఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈచిత్రానికి మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు.. కిశోర్ గరికపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# 'డబుల్ ఇస్మార్ట్' సంజయ్‌దత్ ఫస్ట్‌లుక్



ఉస్తాద్‌రామ్ పోతినేని, సెన్సేషనల్ డైరెక్టర్ పూరిజగన్నాథ్ క్రేజీపాన్ ఇండియా ప్రాజెక్టు డబుల్ ఇంపాక్ట్.. ఇస్మార్ట్ శంకర్‌కు ఇది సీక్వెల్‌గా రూపొందుతోంది.. ఈచిత్రం షూటింగ్ కొద్ది రోజుల క్రితం ముంబైలో ఒక ఇంటెన్స్ యాక్షన్ సన్నివేశాన్ని చిత్రీకరించటంతో ప్రారంభమైంది.. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, చార్మి కౌర్ నిర్మిస్తున్న ఈసినిమా కోసం రామ్ స్టైలిష్ మేకోవర్ అయ్యారు.. మేకర్స్ శనివారం ఒక బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. బాలీవుడ్ స్టార్ సంజయ్‌దత్ ఈచిత్రంలో ఫుల్ లెంగ్త్ రోల్ పోషిస్తున్నారు..ఆయన మొదటి షెడ్యూల్ షూట్‌లో జాయిన్ అయ్యారు. శనివారం సంజత్ దత్ పాత్రను బిగ్‌బుల్‌గా పరిచయం చేస్తూ మేకర్స్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.. ఈ పోస్టర్‌లో పంకీ వెయిర్‌డో, గడ్డం , చెవి పోగులు, ఉంగరాలు, ఖరీదైన గడియారం, ముఖం, వేళ్లపై పచ్చ బొట్టుతో అల్ట్రా స్టైలిష్‌గా సంజయ్‌దత్ కన్పిస్తున్నారు.. ఈ స్టన్నింగ్ లుక్ పోస్టర్‌లో సంజయ్‌దత్ సిగార్ తాగుతున్నట్టు కన్పించారు.. గన్స్ ఆయనవైపు గురిపెట్టినట్టు కన్పిస్తున్నాయి.. సంజయ్‌దత్ పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో నటిస్తున్నట్టు పోస్టర్ ద్వారా తెలుస్తోంది. డబుల్ ఇంపాక్ట్ తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో వచ్చే ఏడాది మార్చి 8న మహా శివరాత్రికి విడుదల కానుంది.

# ఫ్యామిలీ మొత్తం కలిసి చూడదగ్గ చిత్రం'

రిష్వి తిమ్మరాజు, విస్మయ శ్రీ హీరోహీరోయిన్లుగా రూపొందిన చిత్రం కృష్ణగాడు అంటే ఒక రేంజ్.. శ్రీ తేజస్ ప్రొడక్షన్స్ ప్రై.లి. బ్యానర్‌పై పెట్లా కృష్ణమూర్తి, పెట్లా వెంకట సుబ్బమ్మ, సిఎస్‌కె శ్రీలత, పెట్లా రఘురామ్ మూర్తి సంయుకతనంగా ఈసినిమాను నిర్మించారు. రాజేష్ దొండపాటి తెరకెక్కించిన ఈచిత్రం ఆగస్టు 4న రిలీజ్ అవుతుంది.. ఈసందర్భంగా నిర్మాత పెట్లా రఘురామ్ మూర్తి మీడియాతో మాట్లాడారు.. ఆయన మాటల్లోనే..



సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను అయినా సినిమాలంటే నాకుచాలా ఇష్టం.. ఆరేళ్ల క్రితం నాకు సినిమా పై ఆలోచన పుట్టింది. ఎపుడూ మన ం సినిమాలను చూడటమేనా? మనం ఎందుకు తీయలేమని నాలో ఆలోచన పుట్టింది.. అలా ఇండస్ట్రీలోకి వచ్చాను.. నిర్మాతగా ఓ కుటుంబంతో కలిసి అందరూ కలిసి చూసే సినిమా తీయాలనుకున్నాను. నాకున్న ఆలోచనలే దర్శకుడు రాజేష్‌కు ఉండేవి.. అలా మా ఇద్దరి ప్రయాణం మొదలైంది.. ఫ్యామిలీ అంతా కలిసి చూసే చిత్రమిది.. ఈ కథలో కొన్ని ఇన్‌పుట్స్ కూడ నేను ఇచ్చాను. హీరో గొర్రెల కాపరిగా పనిచేస్తాడు.. తండ్రి చిన్నపుడే చనిపోతాడు.. అతని తండ్రి కల ఏంటి? ఆ కలను నెరవేర్చే ప్రయత్నంలో ఎదురైన పరిస్థితుల నేపథ్యంలో సినిమా కథ ఉంటుంది.. సినిమాలు తీయటం కష్టం అని అంటుంటారు. కానీ నాకు అలాంటి ఇబ్బందులు ఎదురవ్వలేదు.. నేను మొత్తం యుఎస్‌లో ఉండేవాడిని, నా స్నేహితులు ఇక్కడ మ్యానేజ్ చేసే వాళ్లు.. అయితే మాకు అనుభవం లేకపోవటంతో బడ్జెట్ కాస్త అదుపు తప్పింది.. నేను నిర్మాతగా కంటిన్యూ చేస్తాను. సిరివెన్నెల సీతారామశాస్త్రి వంటి క్రియేటివ్ వ్యక్తుల వల్లే నేను ఇండస్ట్రీలోకి వచ్చాను. వారే నాకు స్ఫూర్తి , ప్రస్తుతం అన్నిరకాల సినిమాలు చేయాలని ఉంది.. ఎలాంటి డ్రీమ్ ప్రాజెక్టులు లేవు. సినిమా విడుదలలో దిల్‌రాజు, బెక్కెం వేణుగోపాల్ వంటి వారు సాయం చేస్తున్నారు. మా చిత్రం ఆగస్టు 4న విడుదల అవుతుంది.. రిలీజ్ చేయటమే అతిపెద్ద విజయంగా అన్పిస్తోంది..




# 'నేటి పిల్లల్లో విభిన్న ఆలోచనలు' అల్లు అరవింద్

నేటితరం పిల్లల ఆలోటచనలు సృజనాత్మకతకు తోడు విభిన్నంగా ఉంటున్నాయని వాటిని అర్థం చేసుకోవటం ఒక్కోసారి కష్టంగా ఉంటున్నా లోతైన అర్థం ఉంటుందని ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ అన్నారు. ప్రముఖ సినీదర్శకుడు మారుతి కుమార్తె హియా దాసరి గీసిన చిత్రాల ప్రదర్శన వేడుక శనివారం బంజారా హిల్స్‌లోని పార్క్‌హయత్ హోటల్‌లో నిర్వహించారు. ఈ వేడుకకకు ముఖ్యఅతిథిగా అల్లు అరవింద్ పాల్గొన్నారు. చిత్రాలను వీక్షించి అభినందలు తెలిపారు. ఇంటర్ చదువుతునన హియా కామిక్, స్టోరీస్‌ఓలని జోకర్, బ్యాట్‌మెన్, తదితర క్యారెక్టర్లను




ఇతివృత్తంగా చేసుకుని బ్లాక్‌అండ్ వైట్‌లో ది నోయిర్ రెండిజ్‌వోజ్ పేరుతో ఆర్ట్‌షో ఏర్పాటు చేశారు. హియా మాట్లాడుతూ, తాను 71 చిత్రాలు గీశానన, ఈచిత్రాలన్నీ వేయటానికి 8 నెలల సమయం పట్టిందన్నారు.. తల్లిదండ్రుల ప్రోత్సాహం మరువలేనిదన్నారు..భవిష్యత్తులో మరిన్ని అంశాలపై తన చిత్రాలు ఉంటాయని తెలిపారు. నిర్మాతలు బన్నీవాసు, టీజీ విశ్వప్రసాద్, రవి శంకర్, నాగవంశీ, హీరో ఆనంద్ దేవరకొండ, సంగీత దర్శకుడు థమన్, నిర్మాత ఎస్కేఎన్, హీరోయిన్ వైష్ణవి, విరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మీ కలలు నిజంకావాలి.. మీ కోరికలు అన్నీ తీరాలి

## -పేరెంట్స్‌కు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన మంచు లక్ష్మి

విలక్షణ నటుడు, ఇండస్ట్రీలోని సీనియర్ అయిన మోహన్‌బాబు దంపతుల పెళ్లిరోజు శనివారం.. ఈసందర్భంగా వీరి కుమార్తె లక్ష్మి మంచు వారితో దిగిన ఫొటోలను షేర్ చేసింది.. ఈ ఫొటోల్లో మోహన్‌బాబు, తన భార్యతో కలిసి ఎంతో సరదాగా చిల్ అవుతూ కన్పించారు. అలాగే



వారితోపాటు మంచు లక్ష్మి ఆమె కుమార్తె కూడ ఉన్నారు. ఈసందర్భంగా మంచు లక్ష్మి 'మీరు జీవితాంతం కలిసి ఉండాలని కోరుకుంటున్నాను.. వైవాహిక జీవితంలో వచ్చే ఒడిదుడుకులను ఎలా ఎదుర్కోవాలో మిమ్మల్ని చూసి నేర్చుకున్నాను.. అమ్మ .. మీరు కన్న కలలు నిజం కావాలి. నాన్న మీ కోరికలు అన్నీ తీరాలి' ఇద్దరికీ పెళ్లిరోజు శుభాకాంక్షలు' అంటూ పోస్ట్‌చేసింది.

# హెబ్బాపటేల్ 'సందేహం' లిరికల్ సాంగ్

విష్ణు వర్షిణి క్రియేషన్స్ బ్యానర్‌పై హెబ్బాపటేల్ ప్రధానపాత్రలో నటిస్తున్న చిత్రం సందేహం... సత్యనారాయణ పర్వా నిర్మాతగా లవ్ అండ్ ఎంగేజింగ్ థ్రిల్లర్‌గా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఊరికి ఉత్తరా సినిమా ఫేమ్ సతీష్ పరమవేద దర్శకత్వంలో రూపొందుతున్న ఈచిత్రంలో



సుమన్ వూటుకూరు హీరోగా నటిస్తున్నారు. ప్రస్తుతం ఈసినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను జరుపుకుంటోంది.. ఈసినిమా నుంచి మేకర్స్ 'చచ్చినా చావని..ప్రేమిది'.. అనే లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేశారు.. ప్రముఖ దర్శకుడు దశరద్ చేతులమీదుగా ఈ పాట రిలీజైంది.. ఈ కార్య క్రమంలో దశరథ్‌తోపాటు మన చౌదరి, యూనిట్ సభ్యులు పాల్గొనర్నారు. దర్శకుడు దశరథ్ మాట్లాడుతూ, డైరెక్టర్ సతీష్ గారితో చాలా కాలం నుంచి మంచి అనుబంధం ఉందన్నారు. ఆయన దర్శకత్వంలో రానున్న సందేహం మూవీ లిరికల్ సాంగ్‌ను విడుదల చేయటం చాలా హ్యాపీగా ఉందన్నారు. టీంకు ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. కార్యక్రమంలో మన చౌదరి తదితరులు మాట్లాడారు.. హెబ్బాపటేల్ డిఫరెంట్ పాత్రలో నటిస్తున్నారు. శ్వేతా వర్మ, రాశిక శెట్టి, శుభశ్రీ రాయగురు, శ్రీనివాస్ భోగిరెడ్డి, సుందర్‌రావు పర్వా, చంద్రశేఖర్ తదితరులు నటిస్తున్నారు.

# అక్కాచెల్లెళ్ల అనురాగ బంధం



'అతిలోకసుందరి' దివంగత శ్రీదేవి కూతుళ్లు జాన్వీకపూర్, ఖుషీ కపూర్..ఈ అక్కచెల్లెళ్ల అనుబంధం గురించి పరిచయం చేయాల్సిన పనిలేదు.. వీరిద్దరూ సోషల్‌మీడియా లో వారి అనుబంధాన్ని చెబుతూనే ఉంటారు. కాగా జాన్వీ బాలీవుడ్‌ను స్టార్‌భామగా ఏలుతోంది.. టాలీవుడ్ లోనూ తన ఫ్యాన్స్ గ్రాఫ్‌ను పెంచు కుంటోంది.. 'దేవర' మూవీలో ఈ భామ టాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వబోతోంది.. ఇదిలా ఉంటే మరోవైపు ఖుషీ కూడ ఇండస్ట్రీలోకి ఎంట్రీకి రెడీఅయ్యింది. ఇప్పటికే జోయా అక్తర్ తెరకెక్కిస్తునన 'ది ఆర్చీస్' ఓటిటి సిరీస్‌లో నటిస్తోంది కూడ.. ఖుషీకి అవసరమైన టిప్స్‌ను అందిస్తూ జాన్వీ నటనలో మెలకువలు అందిస్తోందట.. కాగా వీరిద్దరినీ స్టార్లుగా తీర్చి దిద్దేందుకు తండ్రి బోనీకపూర్ నిత్యంబిజీగా ఉంటున్నారు. వీరి కెరీర్‌కు సహకరిస్తున్నారు..

# రానా, దుల్కర్ సల్మాన్ చిత్రం టైటిల్ 'కాంత'





టాలీవుడ్ హ్యాండ్సమ్ హంక్ రానా, తెలుగులో బాక్‌టు బ్యాక్ హిట్స్ సాధించిన మాలయాళ సూపర్‌స్టార్ దుల్కర్ సల్మాన్ ఓ చిత్రం కోసం జతకట్టారు.. రానా స్పిరిట్ మీడియా, దుల్క ర్ సల్మాన్ వేఫేరర్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మించనున్న ఈ మల్టీ లింగ్వల్ చిత్రానికి సెల్వ మణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు.. దుల్కర్ సల్మాన్ పుట్టిన రోజున మేకర్స్ ఆసిక్తకరమైన పోస్టర్‌తోసినిమా టైటిల్‌ను విడుదల చేశారు. ఈచిత్రానికి కాంత అనే ఇంట్రెస్టింగ్ టైటిల్ పెట్టారు. సహనిర్మాతగా వ్యవహరించటంతోపాటు దుల్కర్ సల్మాన్ ఈచిత్రంలో లీడ్‌రోల్ పోషించనున్నారు. ఈసినిమాతో అసోసియేట్ అవ్వటానికి చాలా ఎక్సయిటెడ్‌గా ఉన్న రానా ఇది ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇస్తుందని భరోసా ఇచ్చారు.. ఈచిత్రం గురించి రానా మాట్లాడుతూ, చాలా అరుదుగా మంచిసినిమా వపర్ గుర్తుచేసే కథ మనకు కన్పిస్తుందన్నారు. కాంత మమ్మల్ని ఒకచోటచేర్చిన ప్రాజెక్టు అన్నారు. సూపర్ టాలెంటెడ్ దుల్కర్ సల్మాన్, వేఫేరర్ ఫిలిమ్స్‌తో ఈ ప్రయాణాన్ని ప్రారంభించటం వల్ల మేం ఆనందిస్తున్నామని అన్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా రాబోయే సరికొత్త ప్రపంచానికి సంబంధించిన టైటిల్ రివీల్ చేశామన్నారు. దుల్కర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు, 'కాంత' ప్రపంచానికి స్వాగతం అని అన్నారు. ఈచిత్రానికి సంబంధించిన మరిన్ని

# కష్టపడి పైకొచ్చిన హీరోలే నాకు స్ఫూర్తి: నిరోజ్ పుచ్చా

జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, రామ్‌చరణ్, గోపీచంద్ వంటివారు తనకు రోల్స్ మోడల్స్ అని భారతీయన్స్ చిత్ర హీరో నిరోజ్ పుచ్చా అన్నారు.. టెన్నిస్ క్రీడాకారుడైన ఆయన కొందరు మిత్రుల ప్రోద్భలంతో నటుడిగా సినిమా రంగంలోకి అడుగుపెట్టారు.. జాతీయస్థాఇలో కూడ తన కుమారుడు టెన్నిస్ ఆడాడని నిరోజ్ తండ్రి పుచ్చా రమణ మూర్తి అన్నారు. సినిమా రంగంలోకి రావాలన్న కోరిక తనకు కూడ ఉండేదని, ఆ కోరికతోనే తను చెన్నై వెళ్లి ఫిలిం ఇన్‌స్టి



ట్యూట్‌లో చేరే ప్రయత్నం చేశానన్నారు.. మెగాస్టార్ చిరంజీవి తనకు సీనియర్ అని అన్నారు. కానీ కొన్ని కారణాల వల్ల తన ప్రయత్నాలు మానుకుని వెనక్కి వచ్చేశానని అన్నారు. ఇపుడు తన కుమారుడు ఆ రంగంపై ఆసక్తి చూపటంతో ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. నిరోజ్ పుచ్చా మాట్లా డుతూ, ఇష్టపడి తను ఈరంగంలోకి వచ్చానని, కష్టపడితే వారిలాగా ఎదగవచ్చనే నమ్మకంతోనే తను ఈ సినిమారంగంలోకి నటుడిగా అడుగుపెట్టానని అన్నారు. మంచి అవకాశం వస్తే హీరోగానే కాదు విలన్‌గా కూడ తనేమిటో నిరూపించుకుంటున్నానని అన్నారు.. భారతీయన్స్ లాంటి పాన్ ఇండియన్ మూవీలో మొదటగా అవకాశం రావటం తన అదృష్టమన్నారు.. షార్ట్‌ఫిలింతో నటుడిగా తన కెరీర్ ప్రారంభమైన తర్వాత సినిమాల్లో అవకాశాలు వచ్చాయన్నారు.. పూర్తిగా సినిమాలపై ఫోకస్ పెట్టినట్టు తెలిపారు.. దర్శకుడు దీనరాజ్ భారతీయన్స్ సినిమాలో తనను ఎంపిక చేయటం ఎంతో కష్టపడి ఆ పాత్ర చేయటం తన కెరీర్‌కు ఎంతో ఉపయోగపడిందన్నారు..

# దర్శకుడు ఎన్ఎస్ఆర్ ప్రసాద్ కన్నుమూత



ఆర్యన్ రాజేష్ హీరోగా మూవీగా మొఘల్ డాక్టర్ డి.రామా నాయుడు నిర్మించిన 'నిరీక్షణ' చిత్రంతో దర్శకుడిగా పరిచయం అయిన ఎన్ఎస్ ఆర్ ప్రసాద్ (49) హఠాన్మరణం చెందారు.. సీతారామ్‌గా పరిశ్రమ వర్గాలకు సుపరిచితులైన ఆయన శ్రీకాంత్‌తో శత్రువు, నవదీప్‌తో నటుడు చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన 'రెక్కి' విడుదల సన్నాహాల్లో ఉంది.. పలువురు ప్రముఖ దర్శకుల వద్ద రైటర్‌గా, ఘోస్ట్ రైటర్‌గా సీతారామ్ పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ పశ్చిమగోదావరి జిల్లాలోని జంగారెడ్డిగూడెం ఆయన స్వస్థలం.

# టమాటోకు బదులు ఇవి ..



కూరల్లో రుచి, గ్రేవీ కోసం టమాటో వాడడం మనకు అలవాటే! అయితే గత కొన్ని రోజులుగా దీని ధర ఆకాశాన్నంటుతుండడంతో చాలామందికి అందుబాటులో లేకుండా పోయింది. ఈ క్రమంలోనే దీనికి ప్రత్యామ్నాయాల్ని వెతుక్కునే పనిలో పడ్డారు చాలామంది. మీరూ అంతేనా? అయితే ఇవి ప్రయత్నించండి..!

- కొన్ని వంటకాల్లో పులుపుదనం కోసం టొమాటోన్ని వాడుతుంటారు. ఇలాంటప్పుడు కొద్దిగా చింతపండు లేదంటే దాని గుజ్జు వేసినా.. ఆ వంటకానికి పులుపుదనం రావడంతోపాటు రుచి తగ్గకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే కూర చిక్కదనం కూడా పెరుగుతుంది.



- కూర చిక్కదనం కోసం టమాటోకు ప్రత్యామ్నాయంగా ఉల్లిపాయల్ని కూడా ఉపయోగించచ్చు. ఈ క్రమంలో ఉల్లిపాయల్ని దోరగా వేయించి పేస్ట్‌లా మిక్సీ పట్టుకొని కూరల్లో వాడుకోవచ్చు. అయితే అది కూడా తక్కువగా వాడతేనే కూర ఘాటుగా ఉండకుండా, దాని రుచి మారిపోకుండా జాగ్రత్త పడచ్చు.
- ఉసిరి పొడి, ఆమ్‌చూర్ పౌడర్.. వంటివి కూడా కూరలకు రుచిని అందించడంతో పాటు.. పులుపుదనాన్నిస్తాయి. కాబట్టి కర్రీ వండేటప్పుడు వీటిలో ఏదో ఒక పొడిని చిటికెడు వేస్తే.. తింటున్నప్పుడు టొమాటో వాడలేదన్న ఫీలింగే రాదు.



- పచ్చి మామిడి కాయల్ని కూడా టొమాటోకు బదులుగా కూరల్లో వాడురోవచ్చు. అయితే అవి వేసవిలోనే లభిస్తాయి. అందుకే సంవత్సరం పొడవునా వాటి రుచిని ఆస్వాదించడానికి చాలామంది పచ్చిమామిడితో ఒరుగులు, చిప్స్, ఫ్లేక్స్,.వంటివి తయారుచేసుకొని నిల్వ చేసుకుంటారు.

వీటినీ కూరల్లో వేసుకొని టొమాటో రుచిని భర్తీ చేయచ్చు.

- కూరల్లో గ్రేవీ కోసం చాలామంది టొమాటోల్ని వాడుతుంటారు. అయితే ప్రస్తుతం దీనికి బదులు గుమ్మడి కాయ ప్యూరీ కూడా ఉపయోగించచ్చు. టొమాటోలాగే కాస్త తియ్యగా ఉండే ఇది కూరల రుచిని పెంచుతుందనడంలో సందేహమే లేదు. దీంతో పాటు ఉసిరి కాయ గుజ్జును కూడా వేసుకోవచ్చు.




- కాస్త ముందు చూపున్న వారు టొమాటోలు తక్కువ ధరకు దొరికినప్పుడే కిలోల కొద్దీ కొనుగోలు చేసి ఒరుగులు, పొడి రూపంలో తయారుచేసు కొని నిల్వ చేసుకుంటారు. అలాగే ఉడికించిన టొమాటో గుజ్జులో సరిపడా ఉప్పు వేసి ఫ్రిజ్‌లో నిల్వ ఉంచకుండంటారు. టొమాటో ధర పెరిగినప్పుడు, అవి అందు బాటులో లేన ప్పుడు కూరల్లో వీటిని ఉపయోగిస్తుంటారు. టొమాటోలు మళ్లీ విరివిగా దొరికేటప్పుడు ఈ చిట్కా పాటించచ్చు.



- అలాగే కొన్ని రకాల స్నాక్స్, సలాడ్స్‌లో టొమాటోకు బదులుగా. కెచప్‌ని సైతం ఉపయోగించి.. దాని రుచిని ఆస్వాదించచ్చు.
- ఇదే విధంగా నచ్చిన వారు పుల్లటి పెరుగును కూడా టొమాటోలకు ప్రత్యామ్నాయంగా వాడచ్చు. ❑

# అత్తగారి నైపుణ్యాల్ని నలుగురికీ పంచడమే ..

అత్తాకోడళ్ల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుందంటారు.. ఒకే ఇంట్లో ఉంటే నిత్యం గొడవలతోనే సరిపోతుందనుకుం టారు.కానీ ఇందుకు భిన్నంగా అత్తగారి వారసత్వాన్ని, విలువల్ని చాటుతూ వారిపై తమకున్న ప్రేమాభిమానాల్ని చాటుకుంటారు కోడళ్లు. చెన్నైకి చెందిన సోనమ్ సురానా ఇలాంటి కోడలే! మెట్టినింట్లో అడుగుపెట్టిన కొన్నేళ్లకే అత్తగారు మరణించడంతో కుంగిపోయిన ఆమె.. తన జ్ఞాపకార్థం నలుగురికీ ఉపయోగపడే పనేదైనా చేయాలనుకుంది. ఈ క్రమంలోనే తన అత్తగారి పాకశాస్త్ర నైపుణ్యాల్ని తన ఆలోచనలతోముడిపెట్టి ఓ వ్యాపారం ప్రారంభించింది సోనమ్.. ప్రస్తుతం నెల తిరిగే సరికి లక్షలు సంపాదిస్తోంది. వ్యాపారంలో రాణించడం అటుంచితే.. తన అత్తగారు భౌతికంగా దూరమైనా.. ఆమె నైపుణ్యాల్ని నలుగురికీ పంచడమే ఎక్కువ సంతృప్తినిస్తుందంటోందామె. మరి, అత్తగారి రెసిపీతో ప్రారంభమైన ఈ కోడలి వ్యాపార ప్రయాణం ఎలా సాగుతోందో తెలుసుకుందాం..



చెన్నైకి చెందిన సోనమ్ బిబిఎ పూర్తి చేసింది. ఆపై అదే నగరానికి చెందిన అజయ్‌ని పెళ్లి చేసుకుంది. సోనమ్ అత్తగారు ప్రేమ్‌లతాదేవి ఆమెను కన్న కూతురి కంటే ఎక్కువగా చూసుకునేది. స్వయంగా పాకశాస్త్రంలో నిపుణురాలైన ప్రేమ్‌లత.. తన నైపుణ్యాలతో రోజూ ఇంటిల్లిపాదికీ రుచికరమైన వంటకాలు వండి వార్చేది. అయితే 2017లో ఓ రోజు ప్రేమ్‌లత ఉన్నట్లుండి హఠాన్మరణం చెందింది. దీంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా షాక్ తిన్నారు. ఇక తననెంతో ప్రేమగా చూసుకునే అత్తగారు సడన్‌గా దూరమయ్యేసరికి తట్టుకోలేపోయింది సోనమ్ కుంగుబాటుకు లోనైంది.

**డైరీ ఇచ్చిన ఆలోచన ...** అయితే నెలలు గడిచే కొద్దీ నెమ్మదిగా ఆ బాధ నుంచి బయటపడుతూ వచ్చిన సోనమ్.. సరిగ్గా ఏడాది తర్వాత తన అత్తగారి గదిని శుభ్రం చేద్దామని వెళ్లింది. అక్కడే సోనమ్‌కి ప్రేమ్‌లత డైరీ దొరికింది. అందులో ఆమె చేసిన వంటకాలకు సంబంధించిన రెసిపీలన్నీ వివరంగా రాసున్నాయి. అది చూసి మరోసారి తన అత్తగారి జ్ఞాపకాల్ని గుర్తుకు తెచ్చుకుందామె. అయితే ఇలా బాధపడుతూ కూర్చోవడం కంటే.. ఆమె జ్ఞాపకార్థం నలుగురికీ ఉపయోగపడేలా ఏదైనా మంచి పని చేయాలనుకుంది. ఇదే విషయంపై తన భర్తతో కలిసి చర్చిస్తుండగా.. ఫుడ్ బిజినెస్ ఆలోచన వచ్చిందంటోంది సోనమ్. 'అత్తయ్య నన్ను ఎంతో ప్రేమగా చూసుకునే వారు. తమ భౌతికంగా దూరమైనా. మా ఆలోచనల్లో నిత్యం మాతోనే ఉన్నారనిపిస్తుంటుంది. ఇలా ఆమె అందించిన ప్రోత్సాహమే నన్ను వ్యాపారవేత్తను చేసింది. నిజానికి నాకు వంట చేయడమంటే అంత ఆసక్తి ఉండేదికాదు. కానీ పెళ్లైన కొత్తలో అత్తయ్యకు సహకరిస్తూ ఆమె స్టైల్లో కొన్ని వంటకాలు నేర్చుకున్నా. ఆమె దూరమయ్యాక అవి ఇలా ఉపయోగపడ్డాయి. అంటూ చెప్పుకొచ్చింది సోనమ్.

**పొడులు, మసాలాలు...** ఇలా అత్తగారి స్ఫూర్తితో, భర్త ప్రోత్సాహంతో 2019 'ప్రేమ్ ఈటసీ' పేరుతో ఫుడ్ వ్యాపారం ప్రారంభించింది సోనమ్. అయితే అంతకంటే ముందు కొన్ని రెసిపీలు ప్రయత్నించి కుటుంబ సభ్యులు, బంధువుల ఫీడ్‌బ్యాక్ తీసుకున్నాకే.. పెద్ద ఎత్తున పదార్థాల తయారీ మొదలుపెట్టానంటోంది కోడలు పిల్ల.

**అత్తగారి వంటకాల్లో భాగంగా..** ఒక రెసిపీని ముందుగా ఇంట్లో ప్రయత్నించా. అది మా పిల్లలు, కుటుంబ సభ్యులకు బాగా నచ్చింది. ఆపై మరిన్ని రెసిపీలు తయారుచేసి మా బంధువులకు పంపించా. అది నచ్చి వాళ్లు మళ్లీ మళ్లీ కావాలనేవారు. ఇలా ఏడాది పాటు ప్రయత్నించాక.. ఈ రెసిపీలకు క్రమంగా డిమాండ్ పెరగడం గమనించిన మేము.. 2019లో వ్యాపారానికి తెర తీశాం. ఈ నాలుగేళ్ల వ్యవధిలో కొన్ని కొన్ని రెసిపీల చొప్పున తయారుచేస్తూ మార్కెట్లోకి తీసుకొస్తున్నాం. పలు ఎగ్జిబిషన్లు, స్టాల్స్‌లో మా రెసిపీల్ని ఉంచుతూ.. మరింత మందికి చేరువయ్యాం. ప్రస్తుతం మా వద్ద వివిధ రకాల పొడులు, 21 రకాల పచ్చళ్లు, మసాలాలు, షర్బత్‌లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో ఎక్కువమంది ఇష్టపడేది పచ్చళ్లు, పొడులే! ఏ పదార్థమైనా గాజు సీసాల్లోనే ప్యాక్ చేసి విక్రయిస్తున్నాం. అంటూ తన వ్యాపారం గురించి పంచుకుంది సోనమ్.

**క్రెడిటంతా అత్తగారిదే !** ప్రస్తుతం తమ వెబ్‌సైట్, సోషల్ మీడియా పేజీలతో పాటు.. పలు ఈ-కామర్స్ వెబ్‌సైట్లు, ఆఫ్‌లైన్ స్టోర్లలో తమ ఉత్పత్తుల్ని విక్రయిస్తోన్న సోనమ్. తాము తయారుచేసే ప్రతి ఉత్పత్తి విషయంలో కచ్చితమైన నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నట్లు చెప్పుకొచ్చింది. మా ఉత్పత్తులన్నీ సహజసిద్ధమైన పద్ధతుల్లోనే తయారుచేస్తున్నాం. ఈ క్రమంలో ప్రిజర్వేటివ్స్, ఇతర రసాయనాలేవీ ఉపయోగించట్లేదు. ఇక వీటిని ఎక్కువ కాలం ఎలా నిల్వ చేయచ్చో కూడా మా అత్తగారు తన డైరీలో రాసుకున్నారు. ప్రస్తుతం ఆ చిట్కాల్నే మా ఉత్పత్తుల తయారీలో వాడుతున్నాం. ఒకప్పుడు వంటే రాదనే నేను ఇప్పుడు ఓ ఫుడ్ బిజినెస్ నడుపుతున్నానంటే చాలామంది నన్ను ప్రశంసిస్తున్నారు. కానీ ఆ క్రెడిటంతా మా అత్తయ్యకే దక్కుతుంది. తన వారసత్వాన్ని, విలువల్ని ఇలా నాకు అప్పగించి వెళ్లిన తనకు నేనెప్పటికీ రుణపడి ఉంటా. తను మాకు భౌతికంగానూ దూరమైనా.. తన రెసిపీలు, మా బిజినెస్ రూపంలో తనెప్పుడూ మా పక్కనే ఉంటుంది. అందుకే వ్యాపారంలో రాణిస్తున్నానన్న సంతోషం కంటే అత్తగారు ఇలా మాకు తోడున్నారన్న ఆనందమే నన్ను మరింత ఉత్సాహంతో ముందుకు నడిపిస్తోంది. అంటోంది సోనమ్. ❑

# వర్షాకాలంలో మాయిశ్చరైజర్

చినుకులు వాతావరణంలోని మార్పులు చర్మాన్ని బాగా ప్రభావితం చేస్తాయి. దీన్నుంచి బయటపడటానికి తగిన మాయిశ్చరైజర్‌ను ఎంచుకోవాలంటున్నారు నిపుణులు.



చర్మం తీరును ముందుగా గుర్తిస్తేనే మాయిశ్చరైజర్ ఎంపిక తేలికవుతుంది. పొడి చర్మ తత్త్వం ఉన్నవారు క్రీమ్ మాయిశ్చరైజర్, జిడ్డు చర్మానికి తేలికైన క్రీం లేదా లోషన్ తీసుకోవడం మంచిది ఈ కాలంలో వాతావరణంలో తేమ పెరిగి, చర్మంలో నూనె ఉత్పత్తిని తగ్గిస్తుంది. దీంతో పొడారడం, పగుల్లు రావడం మొదలవుతాయి. తేలికైన లేదా జిడ్డుగా అనిపించని మాయిశ్చరైజర్ ఈ సమస్యకు పరిష్కారాన్నిస్తుంది. ఆయిల్ ఫ్రీ, నాన్ కమెడోజెనిక్ ఉత్పత్తులైతే చర్మరంధ్రాలను పూర్తిగా మూసుకుపోకుండా, పొడారనివ్వకుండా ఉంచుతాయి.

**తేమగా...** ముఖాన్ని మాయిశ్చరైజర్‌తో హైడ్రేట్ చేయగలగాలి. హైలురోనిక్ యాసిడ్, గ్లిసరిన్ లేదా కలబందతో తయారయ్యే ఉత్పత్తులైతే చర్మంలో ఇంకి తేమగా ఉండేలా చూస్తాయి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండి, సి,ఇ విటమిన్లతో తయారయ్యే ఉత్పత్తులు చర్మాన్ని సంరక్షిస్తాయి. ఫ్రీరాడికల్స్ కారణంగా చర్మం ఆక్సీకరణ ఒత్తిడికి గురయ్యే ప్రమాదం ఉంటుంది. దీనికి దూరంగా ఉండాలంటే విటమిన్‌లు ఉన్న మాయిశ్చరైజర్లు తప్పనిసరి. ఈ వర్షాకాలంలోనూ యూవి కిరణాల ప్రభావం చర్మంపై పడుతుంది. అందుకే ఎస్పీఎఫ్ రక్షణ ఉండే మాయిశ్చరైజర్లు ఈ సీజన్‌లో మంచిది.

**అలర్జీలకు దూరంగా...** సెరామైడ్స్, నియాసినమైడ్ లేదా ఫాటీ యాసిడ్స్ ఉండే మాయిశ్చరైజర్ చర్మానికి కావాల్సిన పోషకాలను అందిస్తుంది. మృదుత్వాన్ని కోల్పోనివ్వదు. పొడిబారకుండా సంరక్షిస్తూ దురద, అలర్జీ వంటి సమస్యలకు దూరంగా ఉంచుతుంది. ఇక జిడ్డుగా లేదా మొటిమలు తరచూ వచ్చే చర్మానికి జెల్ ఆధారిత మాయిశ్చరైజర్ సరైన ఎంపిక. అదనపు నూనె చేరనివ్వదు. చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. వాతావరణమంతా తేమగా ఉన్నప్పుడరు చర్మాన్ని తాజాగా మెరిసేలా చేస్తుంది. వర్షంలో తడిసినప్పుడు చినుకులు చర్మాన్ని మరింత సెన్సిటివ్‌గా మారుస్తాయి. ఇటువంటప్పుడు సువాసనలు, రసాయనాలు, రంగులు కలిపిన మాయిశ్చరైజర్లను ఎంచుకోకూడదు. అప్పుడే అలర్జీ దురదకు దూదరంగా ఉండొచ్చు. ❑

# చికెన్ చిరుతిళ్లు

ఆదివారం మెనూలో చికెన్ తప్పనిసరి.. ఈ సారి కూరకు బదులు.. చికెన్‌తో ఈ చిరుతిళ్లు చేసి చూడండి. మీ పిల్లల ముఖాలు వెలిగిపోకపోతే అడగండి..

## నగ్గెట్స్



**కావాల్సినవి :** బోన్‌లెస్ చికెన్-పావుకిలో, వెల్లుల్లి పేస్ట్-చెంచా, మిరియాల పొడి-అరచెంచా, మైదా-కప్పు, కారం- చెంచాన్నర, బ్రెడ్‌క్రంబ్స్ కప్పున్నర, పెరుగు-అరకప్పు, అల్లంపేస్ట్-చెంచా, ఉప్పు-తగినంత, గుడ్లు-రెండు, మిక్స్ హెర్బ్ పౌడర్-చెంచా, నూనె-వేయించడానికి తగినంత, గార్లిక్ పౌడర్- అరచెంచా.

**తయారీ :** ఒక గిన్నెలో పెరుగుతీసుకుని అందులో ఉప్పు మిరియాలపొడి, అల్లం, వెల్లుల్లి పేస్ట్, చెంచా కారం వేసి బాగా కలిపి, శుభ్రం చేసిన చికెన్‌ని వేసి ఫ్రిజ్‌లో గంటన్నరపాటు ఉంచాలి. ఈలోపు మూడు వేర్వేరు పాత్రలు తీసుకుని ఒకదానిలో గిలక్కొటిన గుడ్లసొన తీసుకోవాలి. మరొకదానిలో మైదా తీసుకుని దానిలో ఉప్పు, గార్లిక్ పౌడర్, అరచెంచా కారం, మిక్స్ హెర్బ్ పౌడర్ వేసి కొద్దిగా నీళ్లతో కలిపిపెట్టుకోవాలి. మరొక గిన్నెలో బ్రెడ్ క్రంబ్స్ పొడి వేసుకోవాలి. చికెన్ ముక్కలని ముందుగా గిలక్కొట్టిన గుడ్డు సొనలో ముంచి తర్వాత మైదాలో ఆ తర్వాత బ్రెడ్‌పొడి దొర్లించాలి. వీటిని నూనెలో వేయించుకోవాలి. కరకరలాడే చికెన్ నగ్గెట్స్‌ని పిల్లలు ఇష్టంగా తింటారు.

## స్ప్రింగ్‌రోల్స్



**కావాల్సినవి :** చిన్నముక్కలుగా తరిగిన చికెన్-అరకప్పు, స్ప్రింగ్‌రోల్ ర్యాపర్లు-ఆరు, నూనె-తగినంత, సన్నగా తరిగిన అల్లం-చెంచా, వెల్లుల్లి పలుకులు-చెంచా, సన్నగా తరిగిన క్యాబేజీ- పావుకప్పు, క్యారెట్ తురుము-పావుకప్పు, సోయాసాస్-చెంచా, ఉప్పు-రుచికి తగినంత, మిరియాపొడి-చెంచా, ఉల్లికాడలు-రెండు, వెనిగర్ చెంచా, చిల్లీఫ్లేక్స్-చెంచా, రోల్స్‌ని అతికించడానికి కొద్ది కార్న్‌ఫ్లోర్ నీళ్లు కలిపినది.

**తయారీ :** నాన్‌స్టిక్ పాన్ తీసుకుని అందులో కొద్ది నూనెపోసి.. క్యారెట్, క్యాబేజీ తరుగు వేసి వేయించుకోవాలి. తర్వాత చికెన్ ముక్కలు, సోయా సాస్, ఉప్పు, మిరియాలపొడి, చిల్లీఫ్లేక్స్ కూడా వేసి బాగా వేయించుకోవాలి. చివరిగా ఉల్లిపొరక కూడా వేసి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు స్ప్రింగ్‌రోల్ షీట్లు తీసుకుని వాటిల్లో వేయించిన మిక్చర్‌ని ఉంచి రోల్ మాదిరిగా చుట్టి కార్న్‌ఫ్లోర్ పేస్ట్‌తో అన్ని వైపులా గట్టిగా అతికించు కోవాలి. ఇప్పుడు వాటిని నూనెలో వేయించుకుంటే స్ప్రింగ్‌రోల్స్ సిద్ధం.

## చికెన్ పకోడి



**కావాల్సినవి :** బోన్‌లెస్ చికెన్-అరకిలో, అల్లం తరుగు-చెంచా, పచ్చిమిర్చి-రెండు, జీలకర్రపొడి-చెంచా, ధనియాలపొడి-చెంచా, కొత్తిమీర తరుగు-చెంచా, కారం-చెంచా, నూనె-వేయించడానికి సరిపడ, ఉప్పు- తగినంత, శనగపిండి-100గ్రా, మొక్కజొన్నపిండి-చెంచా, నూనె-వేయించడానికి సరిపడ, ఉప్పుతగినంత, శనగపిండి-100 గ్రా, మొక్కజొన్నపిండి-చెంచా, మంట సోడా-పావుచెంచా, నీళ్లు-సరిపడ.

**తయారీ :** ఒకపాత్రలో తగిన పరిమాణంలో తరిగిన చికెన్ ముక్కలు, అల్లం తరుగు, పచ్చిమర్చి, ముక్కలు, ఉప్పు, జీలకర్రపొడి, ధనియాలపొడి, కారం వేసి బాగా కలిపి అరగంట ఫ్రిజ్‌లో ఉంచాలి. ఆ తర్వాత దీనిపై తగినంత ఉప్పు, శనగపిండి, మొక జొన్నపిండి, వంటసోడా వేసి తగినన్ని నీళ్లు వేసికలుపుకోవాలి. ఒక కడాయిలో తగినంత నూనె తీసుకుని పకోడీలా మాదిరిగా వేయించుకోవడమే.

**చెలి చిట్కా**

పకోడీలు మెత్తగా వస్తు న్నాయా? సెనగ పిండిలో చెంచా వేడి నూనె, చిటికెడు వంటసోడా కలిపితే కరకర లాడ తాయి.

## చికెన్ కబాబ్స్



**కావాల్సినవి :** బోన్‌లెస్ చికెన్-పావుకిలో, పెరుగు-మూడు చెంచాలు, నూనె-రెండు చెంచాలు, ఉప్పు-తగినంత, నిమ్మరసం-చెంచాన్నర, అల్లంవెల్లుల్లి పేస్ట్- ఒకటిన్నర చెంచా, గరంమసాలా-చెంచా, కారం-చెంచా, ఉల్లిపాయ ఒకటి, క్యాప్సికం ఒకటి.

**తయారీ :** ఉల్లిపాయ, క్యాప్సికమ్‌ని పెద్ద ముక్కలుగా తరిగిపెట్టుకోవాలి. వీటితోపాటు ఒక పాత్రలో పైన చెప్పిన అన్నింటిని కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఫ్రిజ్‌లో కనీసం నాలుగు గంటలపాటైన ఉంచాలి. తర్వాత కబాబ్స్ స్క్యూయర్స్(మార్కెట్లో దొరుకుతాయి)కి చికెన్, ఉల్లిపాయముక్కలు, క్యాప్సికం ముక్కల్ని ఒకదాని తర్వాత ఒకటి గుచ్చి గ్రిల్‌పై అన్నివైపులా కాల్చుకోవాలి. ఇష్టమున్నవారు పైన బటర్ రాసుకుంటే బాగుంటుంది. సన్నసెగమీద పావుగంటపాటు కాలిస్తే ముక్క ఉడికి రుచిగా ఉంటుంది.

## మోమో..



**కావాల్సినవి :** మైదా-400 గ్రా, నూనె-చెంచా, ఉల్లిపాయ-ఒకటి, అల్లం చిన్నముక్క, నీళ్లు-తగినన్ని, అల్లంవెల్లుల్లి పేస్ట్-చెంచా, ఉడికించిన బోన్‌లెస్ చికెన్-300గ్రా, పచ్చిమిర్చి-ఆరు, ఉప్పు తగినంత, సోయాసాస్-రెండు చెంచాలు, మిరియాలపొడి -అర చెంచా, కారం - చెంచా.

**తయారీ :** బోన్‌లెస్ చికెన్‌ని కొద్దిగా ఉప్పు, మిరియాలపొడి, అల్లంవెల్లుల్లి పేస్ట్ వేసుకుని ఉడికించి చిన్న ముక్కలుగా చేసుకోవాలి. అలాగే మైదాలో నూనె, ఉప్పు వేసుకుని చపాతీపిండిలా కలుపుకోవాలి. ఈ పిండిని మోమోల సైజ్‌ని బట్టి చిన్నచిన్న చపాతీల్లా చేసి పెట్టుకోవాలి. ఒక పాత్రలో ఉడికించిన చికెన్ తీసుకుని దీనిలో ఉల్లిపాయముక్కలు, అల్లం తరుగు, పచ్చిమిర్చి తరుగు, కారం, తగినంత ఉప్పు, సోయాసాస్, మిగిలిన మిరియాలపొడి, అల్లంవెల్లుల్లిపేస్ట్ కూడా వేసి బాగా కలుపుకోవాలి. ఇప్పుడీ మిశ్రమాన్ని.. చపాతీల్లా ఒత్తుకున్న వాటిల్లో కొద్దిగా ఉంచి అంచులని మూసేయాలి. వీటిని ఇడ్లీ పాత్రలో పెట్టి 20 నిమిషాలు ఉడికిస్తే వేడివేడి మోమోలు సిద్ధమవుతాయి. ❑

# దేవుడి వాక్యం మనల్ని బతికిస్తుంది

**అంతర్వాణి**

'నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచుకొని యున్నాను' (కీర్తన 119:11), 'నీ వాక్యము నన్ను బ్రదికించి యున్నది. నా బాధలో ఇదే నాకు నెమ్మది కలిగించుచున్నది' (కీర్తన 119:50), 'నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునై యున్నది' (కీర్తన 119:105). ఒక్కమాటలో చెప్పాలంటే దేవుడి వాక్యం మనల్ని బ్రతికిస్తుంది. దేవుడు మనతో చాలాసందర్భాల్లో తన వాక్యం ద్వారానే మాట్లాడతాడు. సమస్యల సుడిగుండంలో పడి కొట్టుమిట్టాడుతున్నప్పుడు దేవుడు తన వాక్యం ద్వారా ఆ సమస్యల నుండి బయటికి తీసుకొస్తాడు. తక్షణసాయం మనకు తన వాక్యం ద్వారానే మాట్లాడతాడు. తన వాక్యం ద్వారా వాగ్ధానంతో కూడిన హామి ఇస్తాడు. మనల్ని వాక్యం ద్వారానే ఓదారుస్తాడు. వాక్యం ద్వారానే స్వస్థపరుస్తాడు. మన పాపాలను ఒప్పుకుంటే, ఆయన తన వాక్యం ద్వారానే మన పాపాల నుండి విడుదల చేస్తాడు. మరోమాటలో చెప్పాలంటే దేవుడి వాక్యం మనల్ని నడిపిస్తుంది, జీవింపచేస్తుంది, మరణం వరకు మనల్ని అంటిపెట్టుకునేది దేవుడి వాక్యమే.



ఇంత అమూల్యమైన వాక్యాన్ని మనం క్రమం తప్పకుండా చదవాలి. దేవుడి వాక్యాన్ని ధ్యానించాలి. సాధ్యమైతే ముఖ్యమైన వాక్యాలను నేర్చుకోవాలి. వాటిని మన హృదయంలో భద్రపరచుకోవాలి. దేవుడు మనకు ఇచ్చిన వాగ్దానాలను ప్రార్థన ద్వారా ఆయనకు జ్ఞాపకం చేస్తూ ఉండాలి. అలాగని దేవుడు మర్చిపోయేవాడు కాదు. ఆ వాక్యం పట్ల, దేవుడిపట్ల మనకున్న విశ్వాసాన్ని వ్యక్తం చేసేందుకు వాగ్దానాలను గుర్తు చేస్తూ ప్రభు సన్నిధిలో వేడుకుంటున్నాం. కాబట్టి దేవుడి వాక్యాన్ని మనం ఏమాత్రం అశ్రద్ధ చేయకూడదు. దాన్ని శ్రద్ధగా చదవాలి. ఆ వాక్యం తేనెకంటే మధురమైనది. దాని రుచి చూస్తే ఇక బైబిల్‌ను చదవకుండా వుండలేం. మనం ఏవిధంగా జీవించాలి, ఎలా ఉండకూడదో ప్రతిదీ ఆయన వాక్యం మనల్ని సరిచేస్తూనే ఉంటుంది. కాబట్టి సాధ్యమైనంత వరకు దేవుడి వాక్యాన్ని ఎక్కువగా చదివేందుకు ప్రయత్నిద్దాం.

-పి.వాణిపుష్ప

# గుండెపోటు నివారణకు తేనె

తేనెతో గుండె పోటు నివారణ సాధ్యమా రకరకాల తీపిపదార్థాల్లో తీపిని అందించే పదార్జాలను గ్లూకోజ్, మాల్టోజ్, సుక్రోజ్, ఫ్రక్టోజ్ అని పలుస్తారన్న విషయం మనకు తెలిసిందే. అలాగే తేనెలో తీపిని ఇచ్చే పదార్థాన్ని 'ట్రెహలోజ్' అంటారు. కొన్ని ఎలుకల శరీరాల్లోకి ట్రెహలోజ్‌ను ఇంజెక్ట్ చేస్తూ నిర్వించిన పరిశోధనలు గండెపోటు నివారణను సుసాధ్యం చేస్తాయే మోననే అభిప్రాయాన్ని కలగజేస్తు న్నాయట. తేనెలోని టెహ్రాలోజ్ ఇంజెక్ట్ చేసిన ఎలుకల్లోని రక్తనాళాల్లో 'ప్లాక్' చేరలేదట. పైగా గతంలో చేరిన ప్లాక్‌లో దాదాపు 30 శాతం వరకు తగ్గుదల కనిపిం చింది. అయితే ఈ ట్రెహలోజ్‌ను నేరుగా నోటిద్వారా పంపిన ఎలుకల్లోనూ లేదా ఇతర రకాల చక్కెరలను ఇంజెక్ట్ చేసిన మూషికాలలో ఈ విధమైన తగ్గుదల కనిపించలేదు. గుండెపోటు ముప్పును నివారించగల ట్రెహలోజ్ సహాయంతో రక్తనాజలాల్లోని పాచిని తొలగించి, తద్వారా గుండెపోటు ముప్పును నివారించే అవకాశాలపై శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారు. ఇలా చక్కెరకు బదులు తేనె, వాడటం ద్వారా గుండెపోటు ముప్పును నివారించవచ్చా అనే అంశంప వాషింగ్టన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన శాస్త్రవేత్తలు పరిశోధనలు నిర్వహిస్తున్నారు. ❑




# రోహిత్, కోహ్లీ లేకుండానే రెండో వన్డే బరిలోకి భారత్

**న్యూఢిల్లీ:** తొలి వన్డే నెగ్గి మాంచి ఊపుమీదున్న టీమిండియా నేడు వెస్టిండీస్‌తో రెండో వన్డేలో తలపడుతోంది. తొలి మ్యాచ్‌కు ఆతిథ్యమిచ్చిన బ్రిడ్జ్‌టౌన్‌లోని కెన్సింగ్ టన్ ఓవల్ మైదానమే నేటి మ్యాచ్‌కు కూడా వేదికగా నిలుస్తోంది. ఈ పోరులో టాస్ గెలిచిన వెస్టిండీస్ భారత్‌కు బ్యాటింగ్ అప్పగించింది. తొలి వన్డేలో మొదట బ్యాటింగ్ చేసి ఓటమిపాలైన నేపథ్యంలో ఆతిథ్య విండీస్ ఛేజింగ్‌కు మొగ్గు చూపినట్లు అర్థమవుతోంది. కాగా ఈ మ్యాచ్ కోసం భారత జట్టులో పలు మార్పులు జరిగాయి. ఈ మ్యాచ్‌లో టీమిండియాకు హార్దిక్ పాండ్యా నాయకత్వం వహిస్తున్నాడు. రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలకు విశ్రాంతి కల్పించారు. వారి స్థానంలో సంజు శాంసన్, అక్షర్ పటేల్ జట్టులోకి వచ్చారు. ఇక విండీస్ జట్టులో పావెల్, డ్రేక్స్‌కు ఉద్వాసన పలికారు. అల్జారీ జోసెఫ్, కీసీ కార్టీలకు జట్టులో చోటు కల్పించారు.



అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో బ్రాంజ్ మెడల్ సాధించిన హిమతేజను సన్మానిస్తున్న పోలీసులు

## అండర్ 20 ఆసియా అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో
# కాంస్య పతకం సాధించిన కానిస్టేబుల్ కుమారుడు

**తిరుపతి క్రైం, జులై 29, ప్రభాతవార్త:** జూన్ 4 నుండి 7వ తేదీ వరకు సౌత్ కొరియాలో జరిగిన ఆసియా అండర్ 20 అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలలో భారత దేశం తరఫున పాల్గొని 4/100 రిలే ఈవెంట్లో మూడో స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్ సాధించిన చిల్లకూరు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ శ్రీ వెంకటేశ్వర్లు కుమారుడు హిమ తేజను తిరుపతి జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి, తన కార్యాలయం నందు దుశాలువతో తన తండ్రి సమక్షంలో సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చిల్లకూరు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తన కొడుకు హిమతేజ యొక్క ఇష్టాన్ని నిశితంగా గమనించి, ఎంతో కఠిన శిక్షణ ఇప్పించి, ఆటువైపుగా ప్రోత్సహించారు. ఫలితంగా భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ జూన్ నెలలో సౌత్ కొరియాలో జరిగిన ఏసియా అండర్ 20 అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ 400(4/100) రిలే ఈవెంట్‌లో మూడో స్థానంలో నిలిచిన జట్టు సభ్యులలో ఒకరుగా ఉండి భారతదేశానికి బ్రాంజ్ మెడల్‌ను అందించారన్నారు. ఒక వైపు తనకిష్టమైన అథ్లెటిక్స్‌లో శిక్షణ పొందుతూనే మరో వైపు ఇంటర్ రెండవ సంవత్సరం చదువుకుంటూ అథ్లెట్ హిమతేజ మన దేశ పతాకాన్ని సగర్వంగా ఎగరవేసారు. భవిష్యత్తులో ఇతను ఇంకా ఎన్నో పతకాలు సాధించి భారతదేశ గౌరవాన్ని శిఖరాగ్రాన నిలపాలని కోరారు. భవిష్యత్తులో అథ్లెట్ హిమ తేజ పోలీస్ శాఖ తరపున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి ప్రోత్సహిస్తామని జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకటరావు పరిపాలన,విమల కుమారి నేరవిభాగం, మునిరామయ్య, రాజేంద్ర సెబ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బ్రా ధరించిన బాబర్ ఆజామ్..
## నెట్టింట పేలుతున్న మీమ్స్!

**కొలంబో:** పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజామ్ వరుస షాక్‌లు ఇస్తున్నాడు. ఇటీవలే బోడి గుండుతో దర్శనమిచ్చి అందర్నీ ఆశ్చర్యపరిచిన బాబర్ ఆజామ్ తాజాగా బ్రాతో కనిపించాడు. బ్రాలో బాబర్ ఆజామ్‌ను చూసి షాకయిన అభిమానులు సోషల్ మీడియా వేదికగా జోకులు పేల్చుతున్నారు. సాధారణం



గ పురుషులు బనియన్స్ ధరిస్తుంటారు. కానీ బాబర్ ఆజామ్ బ్రా వేసుకోవడంఅందరికి నవ్వులు తెప్పించింది. ప్రస్తుతం శ్రీలంక పర్యటనలో ఉన్న పాకిస్థాన్ జట్టు 2,0తో టెస్ట్ సిరీస్ క్లీన్ స్వీప్ చేసింది. రెండో టెస్ట్ విజయానంతరం ఓ చిన్నారి బాబర్ ఆజామ్ జెర్సీ కావాలని కోరాడు. దాంతో తాను ధరించిన జెర్సీని అక్కడే విప్పి ఇచ్చిన బాబర్ ఆజామ్ బ్రాలో ఉన్న తనను చూసుకుని డ్రెస్సింగ్ రూమ్‌లోకి పరుగెత్తాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. అయితే బాబర్ ఆజామ్ ధరించిన స్పోర్ట్స్ బ్రా చాలా మంది వాడుతారని క్రీడావర్గాలు పేర్కొన్నాయి.అది అమ్మాయిలు వేసుకునే బ్రాలానే ఉన్నా ఇది విభిన్నమైనదని చెబుతున్నారు. దీన్ని కంప్రెషన్ వెస్ట్ అని పిలుస్తారని భుజాల మధ్య వెనుక భాగాన్ని ఫిట్‌గా ఉంచేందుకు ఉపయోగపడుతుందని నిపుణులు వివరించారు. ఇదిచాలా తేలికగా ఉంటుందని, వేసుకున్నట్లు కూడా అనిపించదని, ఇందులో ప్రత్యేకంగా అమర్చిన జిపిఎస్ ట్రాకర్ ఉంటుందని చెబుతున్నారు. ఇది ఇచ్చే డేటాబేస్‌ను అనలిస్ట్‌లు పరిశీలించి ప్లేయర్ ఫిట్‌నుస్‌ను అంచనా వేస్తారంట. భారత ఆటగాళ్లు కూడా ఈ తరహాలో బ్రాలను వాడరని, 2018లో అప్పటి కండిషనింగ్ కోచ్ శంకర్ బసు టీమిండియా ఆటగాళ్లకు ఇచ్చాడని జాతీయ మీడియా పేర్కొంది.

## కావ్య పాపను అలా చూడలేకపోతున్నా..
# సన్‌రైజర్స్‌ను బలోపేతం చేయండి
### -తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్

**చెన్నై:** సన్‌రైజర్స్ హైదరాబాద్ పేలవ ప్రదర్శనపై తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ స్పందించారు. పేలవ ప్రదర్శన నేపథ్యంలో టీమ్ ఓనర్ కావ్య మారన్ పడే బాధను తాను చూడలేకపోతున్నానని తెలిపారు. అప్‌కమింగ్ సీజన్‌లోనైనా జట్టును బలోపేతం చేయాలని కావ్య మారన్ తండ్రి కళానిధి మారన్‌కు సూచించారు. గత నాలుగు సీజన్లుగా సన్‌రైజర్స్ హైదరాబాద్ దారుణంగా విఫలమవుతోంది. ఐపిఎల్ 2023 సీజన్‌లో అయితే ఎన్నడూ లేని విధంగా పేలవ ప్రదర్శనతో పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. కెప్టెన్ మార్చినా కోట్లు కుమ్మరించి స్టార్ ఆటగాళ్లను కొనుగోలు చేసినా సన్‌రైజర్స్ హైదరాబాద్ రాత మారలేదు. సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌లకు హాజరయ్యే కావ్యమారన్ టీమ్ ఓటమిని తట్టుకోలేక ఇచ్చే ఎక్స్‌ప్రెషన్స్ నెట్టింట వైరల్ అయ్యేవి. చాలా మంది ఫ్యాన్స్ ఆమె బాధను చూసి తల్లిడిల్లిపోయేవారు. ఈ క్రమంలోనే జట్టు కంటే ఆమె చాలా ఫేమస్ అయ్యారు. రజనీకాంత్ అప్‌కమింగ్ మూవీ జైలర్‌ను కావ్య మారన్ తండ్రి కళానిధి మారన్ నిర్మించారు. ఈ మూవీ ఆడియో లాంచ్ కార్యక్రమంలో తలైవా సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ వైఫల్యాన్ని ప్రస్తావించారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ ఓడినప్పుడు స్టేడియంలో కావ్య మారన్ నిరాశగా ఉండటం చూడలేకపోతున్నా. ఆమె బాధ పడటం చూసి తట్టుకోలేక చాలా సందర్భాల్లో టివి ఛానెల్ మార్చేసాను. కళానిధి మారన్‌ను నేను కోరేది ఒక్కటే. జట్టులోకి మంచి ఆటగాళ్లను తీసుకుని బలోపేతం చేయండి. వేలంలో మెరుగైన ఆటగాళ్లపై డబ్బులు ఖర్చు చేయండి. అప్‌కమింగ్ సీజన్‌లోనైనా కావ్య మారన్ ఎగిరి గంతేయడం మేం చూడాలి అని రజనీకాంత్ కళానిధి మారన్‌ను కోరారు.



ప్రస్తుతం రజనీకాంత్ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులు కూడా రజనీ కామెంట్స్‌తో ఏకీభవిస్తున్నారు. తాము కూడా కావ్య పాప బాధపడటం తట్టుకోలేకపోతున్నామని కామెంట్ చేస్తున్నారు. రూ.13.25 కోట్లు, రూ.8.75 లక్షలు పెట్టి కొనుగోలు చేసిన హ్యారీ బ్రూక్, మయాంక్ అగర్వాల్ దారుణంగా విఫలమయ్యారు. హెడ్ కోచ్ బ్రియాన్ లారా కూడా అట్టర్ ఫ్లాప్ అయ్యాడు. అతని అనాలోచిత నిర్ణయాలు టీమ్ ఓటమిని శాసించాయి. ఈ క్రమంలోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ భారీ ప్రక్షాళనకు దిగినట్లు తెలుస్తోంది. అప్‌కమింగ్ సీజన్‌లో కోచ్‌తో పాటు కీలక ఆటగాళ్లను మార్చనున్నట్లు తెలుస్తోంది.

# వారిలా బ్యాటింగ్ ఉండదు, అయినా కోహ్లి ప్రత్యేకత అదే: ఆంబ్రోస్

**న్యూఢిల్లీ:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లికి ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. ప్రత్యర్థులు సైతం అతడి బ్యాటింగ్‌ను ప్రశంసిస్తారు. ప్రస్తుతం విండీస్ పర్యటనలో ఉన్న విరాట్ కోహ్లి రెండో వన్డే కోసం సిద్ధమవుతున్నాడు. ఈ క్రమంలో విరాట్ కోహ్లిపై విండీస్ మాజీ దిగ్గజం ఆంబ్రోస్ ప్రశంసల జల్లు కురిపించాడు. కోహ్లి ఆటను అలాగే చూస్తూనే ఉండాలనిపిస్తుందని, మరే ఇతర బ్యాటర్ కూడా ఇలా ఆడలేడని పేర్కొన్నాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లికి మధ్య చాలా వ్యత్యాసముందని వ్యాఖ్యానించాడు. విరాట్ కోహ్లి ఆటను చూస్తుంటే హాయిగా ఉంటుంది. పరుగులువేగంగా చేస్తుంటాడు. కానీ మిగతావారిలా దూకుడుగా లేకుండానే స్కోర్‌బోర్డు పరిగెడుతుంది. ప్రతి బంతిని సిక్స్‌గా తరలించాలని భావించే బ్యాటర్ కాదు. అలా ఎట్టిపరిస్థితుల్లోనై కోహ్లి



అలా ఆడడు. మీరంతా సిక్స్ హిట్టర్స్‌గా పిలిచే బ్యాటర్ల కంటే వేగంగా పరుగులు రాబడతాడు. అందుకే విరాట్ గొప్ప బ్యాటర్‌గా ఎదిగాడు అని ఆంబ్రోస్ తెలిపాడు. విరాట్ కోహ్లి అరుదైన ఘనతకు చేరువగా ఉన్నాడు. వన్డేల్లో 13వేల మార్క్‌ను తాకిన అయిదో ఆటగాడిగా రికార్డు సృష్టించే అవకాశం విరాట్ ముందుంది. ప్రస్తుతం 275 మ్యాచుల్లో 12,898 పరుగులతో ఉన్నాడు. మరో 102 పరుగులు చేస్తే 13 వేల మైలురాయిని అందుకుంటాడు. భారత్ తరుపున రెండో ఆటగాడిగా అవతరిస్తాడు. అంతర్జాతీయంగా సచిన్ అగ్రస్థానంలో ఉండగా సంగక్కర, రికిపాంటింగ్, సనత్‌జయసూర్య ఆ తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. విండీస్‌తో తొలి వన్డేలో బ్యాటింగ్‌కు దిగని విరాట్ కోహ్లి రెండో మ్యాచ్‌లోనైనా క్రీజ్‌లోకి వస్తే సెంచరీ సాధించాలని అభిమానులు ఆశిస్తున్నారు.

# వరల్డ్‌కప్: భారత్‌లో వన్డే వరల్డ్ కప్ టికెట్ల విక్రయాలకు ముహూర్తం ఖరారు!



**న్యూఢిల్లీ:** నాలుగేళ్లకోసారి జరిగే వన్డే వరల్డ్‌కప్‌కు ఈసారి భారత్ ఆతిథ్యమిస్తున్న సంగతి తెలిసిందే. అక్టోబర్ 5న ప్రారంభం కానున్న వరల్డ్ కప్ నవంబరు 19న ముగియనుంది. అయితే ఈ మెగా ఈవెంట్‌కు టికెట్ల అమ్మకాలపై బిసిసిఐ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆగస్టు 10 నుంచి వరల్డ్ కప్ మ్యాచ్‌ల టికెట్ల విక్రయాలు జరపాలని బోర్డు భావిస్తోంది. బిసిసిఐ కార్యదర్శి జై షా వరల్డ్ కప్ మ్యాచ్‌లు జరిగే రాష్ట్రాల క్రికెట్ సంఘాలతో సమావేశం జరిపారు. ఈసారి ఆన్‌లైన్‌లో టికెట్ల అమ్మకాలు జరపరాదని ఈ సమావేశంలో నిర్ణయించారు. అభిమానులు తప్పనిసరిగా టికెట్ కౌంటర్లకు వచ్చి టికెట్లు కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. అందుకోసం ఏడెనిమిది టికెట్ విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. త్వరలోనే టికెట్ల ధరలపై ప్రకటన ఉంటుందని షా వెల్లడించారు.

# వాణిజ్యం

# పశుగ్రాసంపై భారత్ నిషేధం


**న్యూఢిల్లీ, జులై 29:** భారతదేశం ప్రతి సంవత్సరం 10 లక్షల టన్నులకు పైగా పశుగ్రాసాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం యావత్ ప్రపంచంపై ప్రభావం చూపనుంది. నూనె తీసిన బియ్యం ఊకను సాధారణంగా పశుగ్రాసంగా ఉపయోగిస్తారు. ఇది కాకుండా, మద్యం తయారీకి, కొలెస్ట్రాల్, గుండె, ఊబకాయం, అధిక రక్తపోటు మొదలైన అనేక వ్యాధుల చికిత్సకు ఉపయోగిస్తారు. గత కొన్ని నెలలుగా, భారతదేశంలో పాల ధరలలో విపరీతంగా పెరిగింది. జంతువుల గడ్డి ధరలు విపరీతంగా పెరగడమే దీనికి ప్రధాన కారణం. దీంతో పశుగ్రాసం ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం నూనె తీసిన వరి ఊక ఎగుమతిపై నిషేధం విధించింది. ఆవులు, గేదెలకు మేత కాకుండా, కోళ్లు, చేపల పంపకం పరిశ్రమలలో వరి ఊకను కూడా ఉపయోగిస్తారు. ఇది జంతువుల ఆహారంలో 25 శాతం వరకు ఉంటుంది. అటువంటి పరిస్థితిలో దాని ప్రభావం పాల ధరలపై కూడా కనిపించేలా దాని ఎగుమతిని నిషేధించడం ద్వారా ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. జులై 20న బాస్మతీయేతర బియ్యం విషయంలో ప్రభుత్వం



పెద్ద నిర్ణయం తీసుకుని వాటి ఎగుమతిని నిషేధించింది. దేశంలోఆహార భద్రత కోసం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ మార్గాల ద్వారా బియ్యం ఎగుమతి చేయడాన్ని ప్రభుత్వం నిషేధించకపోవడం విశేషం. భారతదేశం నుంచి ఎగుమతి అవుతున్న బియ్యంలో 25శాతం తెలుపు బాస్మతీయేతర బియ్యం ఉన్నాయి. భారత దేశం ప్రతి సంవత్సరం 10 లక్షల టన్నులకుపైగా పశుగ్రాసాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం యావత్ ప్రపంచంపై ప్రభావం చూపనుంది. నూనె తీసిన బియ్యం ఊకను సాధారణంగా పశుగ్రాసంగా ఉపయోగిస్తారు. ఇది కాకుండా, మద్యం తయారీకి, కొలెస్ట్రాల్, గుండె, ఊబకాయం, అధిక రక్తపోటు మొదలైన అనేక వ్యాధుల చికిత్సకు ఉపయోగిస్తారు.

# 25 లక్షల మైలురాయికి రెనాల్ట్ నిస్సాన్

**చెన్నై, జులై 29:** ప్రముఖ కార్ల తయారీ సంస్థ రెనాల్ట్ నిస్సాన్ దేశీయ మార్కెట్లో కీలక మైలురాయిని చేరుకుంది. చెన్నైలోని తయారీ ప్లాంట్‌లో తన 25 లక్షల యూనిట్ల ఉత్పత్తి మార్కును దాటినట్లు సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. గడచిన 13 సంవత్సరాల్లో ఈ ప్లాంటు నుంచి సుమారు 20 రెనాల్ట్, నిస్సాన్ కంపెనీల మోడళ్లు విడుదలయ్యాయి. దేశీయ డిమాండ్‌కు తగిన ఉత్పత్తితో పాటు మధ్యప్రాచ్య దేశాలు, యూరప్, లాటిన్ అమెరికా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, సౌత్-ఈస్ట్ ఏషియా సహా మొత్తం 108 కంటే ఎక్కువ ప్రాంతాలకు కంపెనీలు యేటా 10 లక్షల యూనిట్లను ఎగుమతి చేసినట్లు వెల్లడించింది. 2010 నుంచి నిస్సాన్, రెనాల్ట్ కంపెనీలు సంయుక్తంగా చెన్నైలోని ప్లాంటులో కార్లను తయారు చేస్తున్న విషయం విదితమే. భవిష్యత్తులోనూ ఇరు కంపెనీలు కలిసి మరో ఆరు కొత్త మోడల్ కార్లను విడుదలచేసేందుకు సిద్ధమవుతున్నాయి. భారత్‌లో తయారయ్యే ఈ కార్లు వినియోగదారుల అంచనాలకు తగినట్లుగా ఉన్నాయని రెనాల్ట్ నిస్సాన్ ఇండియా ఎండి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.




# భారీగా పెరిగిన పసుపు ధరలు

**ముంబై, జులై 29:** టమాట, పచ్చిమిర్చి, అల్లం తర్వాత ఇప్పుడు పసుపు ధరలు కూడా భారీగా పెరుగుతున్నాయి. గత మూడు నెలల్లో ప్రధాన భారతీయ మసాలా ధర రెట్టింపు అయ్యింది. ఏప్రిల్-మే హార్వెస్టింగ్ నెలల్లో అన్‌సోనల్ వర్షాలు, ఇవి అవుట్ నుంచి ప్రతికూలంగా ప్రభావితం చేశాయి. రుతుపవనాలు ఆలస్యంగా రావడం వల్ల విత్తనాలు ఆలస్యం అవుతున్నాయి. ధరలు గణనీయంగా పెరిగాయి. మండి ధరలు ప్రస్తుతం మహారాష్ట్ర, తెలంగాణ, తమిళనాడుల్లో పసుపు క్వింటాల్ రూ.14వేలు పలుకుతోంది. ఇది ఏప్రిల్‌లో రూ.7 వేలుగా ఉంది. కమోడిటీ బోర్స్ ఎన్‌సిడిఎక్స్‌లో పసుపు స్పాట్ ధరలు క్వింటాల్‌కు రూ.12,904 వద్ద ఉంది. ఏప్రిల్-మేలో వర్షాలు పంటలో తేమకు దారితీశాయని, ఆరబెట్టటానికి సమయం లేకుండా పోయింది. మహారాష్ట్రలో దాదాపు 7-8లక్షల సంచులు లేదా 35వేల నుంచి 40వేల టన్నుల పసుపు తేమతో దెబ్బతిన్నది. పసుపు రైతులు ఇతర పంటలు సాగు చేయడంతో పంట తక్కువగా వస్తుందని ఒక వ్యాపారి చెప్పారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం వ్యాపారులు ఈ సంవత్సరం 10-15శాతం తక్కువ ఉత్పత్తిని అంచనా వేస్తున్నారు. స్పైస్ బోర్డు ఆఫ్ ఇండియా 2022-23 పంట సంవత్సరంలో 1.16 మిలియన్ టన్నుల పసుపు ఉత్పత్తిని అంచనావేసింది. ఇది 2021-22తో పోలిస్తే 5శాతం క్షీణతను నమోదు చేసింది. ప్రస్తుత సంవత్సరంలో మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో పసుపు విత్తనాల విస్తీర్ణంలో 10-20 శాతం క్షీణతను బోర్డు అంచనా వేసింది. అధిక ఎగుమతులు, పెరుగుతున్న దేశీయ వినియోగం కూడా దేశీయ సామాగ్రిని ప్రభావితం చేశాయని అధికారులు తెలిపారు. 2023లో పసుపు ఎగుమతి పరిమాణం. పసుపు ఉత్పత్తి చేసే ప్రధాన రాష్ట్రాలలో తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి. ప్రపంచంలో పసుపు ఉత్పత్తిదారులో భారత్ అతిపెద్ద ఉత్పత్తిదారుగా ఉంది. పసుపు ఉత్పత్తిలో భారతదేశం సుమారు 80శాతం వాటాను కలిగి ఉంది. తర్వాత చైనా 8శాతం, మయన్మార్ 4శాతం, నైజీరియా 3శాతం, బంగ్లాదేశ్ 3శాతంగా ఉంది.



# సీనియర్ మేనేజ్‌మెంట్‌లో టిసిఎస్ మార్పులు

**బెంగళూరు, జులై 29:** దేశీయ అతి పెద్ద ఐటి సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) కీలక నిర్ణయం తీసుకుంది. కంపెనీ సీనియర్ మేనేజ్‌మెంట్ స్థాయిలో (ఎస్ఎంపి) పలు మార్పులను చేసింది. కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ అనంత్ కృష్ణన్ అక్టోబర్‌లో పదవీ విరమణ నేపథ్యంలో జులై 31 తర్వాత ఆయన సీనియర్ మేనేజ్‌మెంట్ సిబ్బందిలో ఒకరిగా కొనసాగరని కంపెనీ శనివారం తెలిపింది. కంపెనీ స్టాక్ ఎక్ఛేంజీలో ఫైలింగ్ చేసిన వివరాల ప్రకారం, టాటా గ్రూప్ కంపెనీ చీఫ్ సర్వీసెస్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ హారిక్ విన్ ఆగస్టు 1, 2023 నుంచి కొత్తగా ఎస్ఎంపిగా బాధ్యతలు స్వీకరిస్తారని పేర్కొంది. ఈయన ఇంతకుముందు టిసిఎస్ డిజిటేట్‌కు నాయకత్వం వహించాడు. ఈయనతో పాటు కొత్త సభ్యులుగా శంకర్ నారాయణన్, వి రాజన్న, అశోక్ పాయ్, రఘురామన్ అయ్యస్వామి, శివ గణేశన్‌లు జులై 31 నుంచి కొత్తగా సీనియర్ మేనేజ్‌మెంట్ స్థాయి సభ్యులుగా నియామకం కానున్నారని కంపెనీ పేర్కొంది.




# మరోసారి అమెజాన్‌లో లేఆఫ్స్..

**వాషింగ్టన్, జులై 29:** ఆర్థిక అనిశ్చితి, జాబ్ మార్కెట్ మంద గమనం, ఏఐ వినియోగం వెరసి ఉద్యోగాలకు గ్యారంటీలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే భారీగా లేఆఫ్స్ ఇచ్చిన అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు ఇంకొంత మంది సిబ్బందిని తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. దీనిని బట్టి రిక్రూట్‌మెంట్ ఇండస్ట్రీ ప్రస్తుత స్థితిని అర్థం చేసుకోవచ్చు. అమెజాన్ తాజాగా మరోరౌండ్ లేఆఫ్స్ ప్రకటించినట్లు ఒక నివేదిక తెలిపింది. కంపెనీ పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా అమెజాన్ ఫ్రెష్ స్టోర్లలో కొంత మంది సిబ్బందికి ఉద్వాసన పలకనున్నట్లు తెలిపింది. యుఎస్‌లోని ఈ దుకాణాల్లో ఆయా డిపార్ట్‌మెంట్స్ పనితీరును పర్యవేక్షించే, కొత్త ఉద్యోగుల శిక్షణకు బాధ్యత వహించే దిగువ స్థాయి 'జోన్ లీడ్' పొజిషన్‌ను పూర్తిగా తొలగించింది. 'ఇతర స్టోర్ల మాదిరిగానే మా అవస రాలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తాము. సిబ్బంది సామర్థ్యాన్ని సవరించుకుంటూ, కస్టమర్స్‌కు మెరుగైన సేవలు అందించేందుకు తగిన సమయంలో నిర్ణయాలు తీసుకుంటాము. ఇప్పుడు మా ఇన్-స్టోర్ సిబ్బంది రోజువారీ కార్యకలాపాల్లో మార్పులు చేయాలని భావిస్తున్నాము' అని అమెజాన్ ప్రతినిధి జెస్సికా మార్టిన్ తెలిపారు. ది వాషింగ్టన్ పోస్ట్ నివేదిక ప్రకారం, యుఎస్‌లోని 8 రాష్ట్రాల ఫ్రెష్ స్టోర్‌లలో మొత్తం 44 ఉద్యోగాల కోత విధించింది. బాధిత ఉద్యోగులు కంపెనీలోని ఇతర పొజిషన్స్‌కు అప్లై చేసుకోవచ్చు. సంస్థ నుంచి ఎపార్టింగ్ పేమెంట్ వారికి లభిస్తుంది. ఖర్చులు తగ్గించుకోవడం కోసం ఈ యేడాది ప్రారంభంలో కొన్ని ఫ్రెష్, గో స్టోర్లను కూడా మూసివేస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. అయితే ఈ లేఆఫ్స్ ఇండియా వరకు వచ్చే అవకాశం లేకపోలేదు. గత యేడాదిగా 27 వేల ఉద్యోగుల కోతతో అమెజాన్ చరిత్ర సృష్టించింది. 2023 ప్రారంభంలో 18వేలు, తర్వాత 9వేల మంది సిబ్బందిని తొలగించింది. మేలో ఇండియాలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 500 మందికి ఉద్వాసన పలికింది.





# ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లదే హవా!

**ముంబై, జులై 29:** భారత్‌లో ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌ల మార్కెట్ వాటా క్రమంగా పెరుగుతుందని కౌంటర్ పాయింట్ రీసెర్చ్ తెలిపింది. జూన్ 2023 వరకు రూ.45వేల కంటే ఎక్కువ ధర కలిగిన ఫోల్డబుల్స్ అల్ట్రా-ప్రీమియం ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్ షిప్‌మెంట్‌లు 8శాతంగా ఉండగా, ఈ సంఖ్య 2025 చివరికి 35 శాతానికి పెరుగుతుందని కౌంటర్ పాయింట్ రీసెర్చ్ ఒక నివేదికలో పేర్కొంది. భారత్‌లో మొత్తం మొబైల్ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ వాటా కేవలం ఒక శాతం మాత్రమే ఉంది. అయితే ప్రస్తుతం కొత్త కొత్త ఫోల్డబుల్ ఫోన్లు సరికొత్త ఫీచర్స్‌తో అడుగుపెడుతుండంతో ఈ విభాగంలో కొనుగోళ్లు భారీగా పెరుగుతున్నాయి. శాంసంగ్ కంపెనీ తాజాగా జెడ్ ఫోల్డ్ 5, ఫ్లిప్ 5 వంటి ఫోల్డబుల్ ఫోన్లను భారత విపణిలోకి ప్రవేశపెట్టడంతో మార్కెట్‌ను మరింత ఉత్తేజపరుస్తుందని మార్కెట్ పరిశోధన సంస్థ అంచనా వేసింది. ముఖ్యంగా చాలా వరకు కంపెనీలు భారత వినియోగదారులకు అనుగుణంగా స్థానికంగానే స్మార్ట్‌ఫోన్లను తయార చేస్తున్నాయని నివేదిక తెలిపింది.



# చిక్కుల్లో మస్క్ 'ఎక్స్'

**శాన్‌ఫ్రాన్సిస్కో, జులై 29:** ట్విట్టర్ త్వరలో ఓ సూపర్ యాప్‌గా రూపాంతరం చెందబోతోందని చెబుతూ, ఎలాన్ మస్క్ దాని పేరును 'ఎక్స్‌కామ్'గా మార్చారు. ఈ మార్పు చర్చనీయాంశంగా మారిన విషయం విదితమే. అయితే ఈ విషయంలో ఆయనకు చట్టపరమైన చిక్కులు ఎదురయ్యాయి. ట్విట్టర్ కేంద్ర కార్యాలయంపై ఏర్పాటుచేసిన లోగో గురించి శాన్‌ఫ్రాన్సిస్కో యంత్రాంగం విచారణకు ఆదేశించింది. భవనాల తనిఖీల విభాగం అధికారి ఒకరు వెల్లడించిన వివరాల ప్రకారం, ఒక సంస్థ లోగో, గుర్తును మార్చాలనుకున్నప్పుడు ముందుగా అనుమతి తీసుకోవాలి. డిజైన్, భద్రతా కారణాల దృష్ట్యా ఈ అనుమతులు అవసరమని చెప్పారు. అపర కుబేరుడైన ఎలాన్ మస్క్ గత యేడాది ట్విట్టర్‌ను కొనుగోలు చేశారు. అప్పటి నుంచి దానిలో అనూహ్య మార్పులు చేస్తూనే ఉన్నారు. ఇటీవల పిట్ట స్థానంలో ఎక్స్ వచ్చి చేరిన విషయం విదితమే. ఆ గుర్తుపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇదిలా ఉండగా, ఈ సోషల్ మీడియా సంస్థ నెలవారీ యాక్టివ్ యూజర్లు భారీగా పెరిగినట్లు మస్క్ వెల్లడించారు. ఆ సంఖ్య 540 మిలియన్లకు చేరిందని చెప్పారు. దానికి సంబంధించిన గ్రాఫ్‌ను షేర్ చేశారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.